అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సోమవారం 9-10-2023
సమగ్ర తెలుగు దినపత్రిక



ప్రపంచకప్‌లో భారత్ బోణీ
- ఆసీస్‌పై భారత్ ఘన విజయం

వివరాలు 14లో..

సంపుటి : 9 | సంచిక : 278 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50


(ఫైల్)

కుదరని ఏకాభిప్రాయం

వారం తర్వాతే కాంగ్రెస్ మొదటి జాబితా

- కమిటీలోని రాష్ట్ర నేతలతో చైర్మెన్ వన్ టూ వన్
- దాదాపు ఎనిమిదన్నర గంటల పాటు స్క్రీనింగ్ కమిటీ భేటీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక పంచాయితీ ఇప్పట్లో తేలేలా కన్పించడం లేదు. నాలుగు సార్లు సుదీర్ఘ భేటీలు నిర్వహించినా... అభ్యర్థుల ఎంపికపై స్పష్టత రావడం లేదు. ముఖ్యంగా పలు అసెంబ్లీ స్థానాల్లో క్యాండిడేట్ల ఎంపిక విషయంలో స్క్రీనింగ్ కమిటీ సభ్యుల మధ్య భిన్న అభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలిసింది. దీంతో పార్టీ అభ్యర్థుల ఎంపిక మరింత ఆలస్యం కానుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆదివారం జీఆర్జీ రోడ్ లోని కాంగ్రెస్ వార్ రూంలో నాలుగో సారి స్క్రీనింగ్ కమిటీ భేటి అయింది. స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్ మురళీధరన్ నేతత్వంలో జరిగిన ఈ భేటిలో కమిటీ సభ్యులు బాబా సిద్ధిఖీ, జిగ్నేష్ మేవాని, కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్ రావు ఠాక్రే, పీసీసీ చీఫ్ రేవంత్, సీఎల్పీ నేత భట్టి, ఎంపీలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రచార కమిటీ చైర్మెన్ మధు యాస్కీ, ఏఐసీసీ సెక్రటరీలు పీసీ విష్ణునాథ్, మన్సూర్ అలీఖాన్, రోహిత్ చౌదరి, కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు లు పాల్గొన్నారు. ఉదయం 12:00 గంటకు ప్రారంభమైన భేటి... రాత్రి 8 గంటల వరకు సాగింది. తొలుత ఎలాంటి వివాదాలు లేని, గత మూడు మీటింగ్ ల్లో స్పష్టత వచ్చిన దాదాపు 70 స్థానాలపై చర్చించారు. తొలి రెండు గంటల్లోనే ఈ సీట్లకు పోటీ చేసే క్యాండిడేట్ల పై స్పష్టతకు వచ్చారు. ఈ సందర్భంలో పలువురు లీడర్ల మధ్య పొరపచ్చ తప్ప... మీటింగ్ సజావుగానే సాగింది. అయితే... మిగిలిన సీట్లకు క్యాండిడేట్లను ఫైనల్ చేయడంలో... ఏకాభిప్రాయం కుదరకపోవడం సుదీర్ఘంగా మీటింగ్ కొనసాగింది. కానీ సుమారు ఎనిమిదన్నర గంటల పాటు సాగిన భేటి తర్వాత కూడా... ఏ ఇద్దరు నేతలు ఏకాభిప్రాయం చూపనట్లు తెలిసింది. అలాగే కమిటీలోని సభ్యులు ఎవరికి వారే తాము ప్రతిపాదించిన క్యాండిడేట్ కే విజయ అవకాశాలు ఉన్నాయంటూ వాదనలు వినిపించారు. దీంతో స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ తీవ్ర అసంతృప్తి కనబరించినట్లు విశ్వసనీయ సమాచారం. అందువల్ల మిగిలిన సుమారు 32 స్థానాల్లో తుది నిర్ణయానికి రాలేకపోయినట్టు తెలిసింది. ఇక పలు జాయినింగ్ లు, ఇతర క్రిటికల్ పొజిషన్ లో ఉన్న దాదాపు 10 స్థానాలపై అసలు చర్చనే జరగనట్టు కమిటీ సభ్యుల ద్వారా తెలిసింది. దీంతో ఏకాభిప్రాయం కుదిర్చే దిశలో... స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్ రాష్ట్ర నేతలతో వన్ టూ వన్ నిర్వహించారు. ఇందులో భాగంగా వివాదస్పదంగా, భిన్న అభిప్రాయాలు ఉన్న స్థానాలపై అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ అభిప్రాయాలను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లి... త్వరలో మరోసారి మరోసారి స్క్రీనింగ్ కమిటీ భేటీ కావాలని నిర్ణయించారు.

యుద్ధ మేఘాలు..

హమాస్, ఇజ్రాయిల్ ఘర్షణలో వెయ్యి మందికిపైగా మృతి

- గాజాను శిథిలం చేస్తా: నెతన్యాహు
- ఇజ్రాయిల్‌పై మోర్టార్లతో హిజ్బుల్లాల దాడి
- ఈజిప్టులో ఇద్దరు ఇజ్రాయిలీ టూరిస్టుల కాల్చివేత



గాజా సిటీ: పాలస్తీనా సాయుధ గ్రూపు హమాస్, ఇజ్రాయిల్ బలగాల మధ్య దాడులు, ప్రతిదాడులు ఆదివారం మరింత తీవ్రరూపం దాల్చాయి. ఈ ఘర్షణల్లో మృతుల సంఖ్య వెయ్యిమందికి పైనే దాటింది. హమాస్‌పై ఇజ్రాయిల్ అధికారికంగా యుద్ధం ప్రకటించిందని నెతన్యాహు కార్యాలయం ఆదివారం వెల్లడించింది. హమాస్‌కు పట్టు ఉన్న గాజాప్రాంతాన్ని శిథిలంగా మారుస్తానని పచ్చి మితవాది, బెంజిమిన్ నెతన్యాహు ప్రకటించారు. ఆయన యుద్ధ ప్రతిపాదనకు భద్రతావ్యవహారాల క్యాబినెట్ కమిటీ శనివారం రాత్రి ఆమోదం తెలిపింది. గాజాపై ఇప్పటికే ఇజ్రాయిల్ ...13లో

> ఒక బానిస యజమాని తన కపటంతో, హింసతో ఒక బానిసను సంకెళ్ళతో బంధిస్తాడు. ఒక బానిస తన కపటంతో లేక హింసతో తన సంకెళ్ళను తెగ్గొట్టుకుంటాడు. నైతికత అనే న్యాయస్థానం ముందు వీళ్ళిద్దరూ సమానమేనని పనికిమాలిన నపుంసకులను చెప్పనియ్యకండి!
> - లియోన్ ట్రాట్‌స్కీ(1938)



గాజా రక్త గాథ..

గాజా భూభాగాన్ని దిగ్బంధించటం, హమస్ పార్టీ కార్యకర్తలను హత్యలు చేయటం, అల్ అక్సా మసీదు ప్రాంతంలో ముస్లింలను రెచ్చగొట్టటం ఇజ్రాయిల్ కు నిత్యకృత్యం. గాజాలో భరించలేనంత అణచివేతకు ఇజ్రాయిల్ పాల్పడటంవల్లనే ప్రతిఘటన అనివార్యం అయింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, యూరోపియన్ యూనియన్ నాయకులు ఇజ్రాయిల్ ఎటువంటి అకృత్యాలకు పాల్పడినా ఎటువంటి విమర్శ చేయకుండా మద్దతునిస్తూ పాలస్తీనా ప్రతిఘటనను మాత్రం "టెర్రరిజం"గా ప్రకటించటం ఘోరమైన విషయం. సామ్రాజ్యవాద దేశాలు అణచివేతకు గురైన వాళ్ళను కాకుండా అందుకు పాల్పడే వాళ్ళకే మద్దతునివ్వటం చారిత్రిక సత్యం. అణచివేతకు గురైనవాళ్ళు ప్రతిఘటించటం ...13లో

దాడులు, ప్రతిదాడులు ఆపండి

- ఇజ్రాయిల్, హమాస్ ఘర్షణలపై సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో

న్యూఢిల్లీ : హమాస్, ఇజ్రాయిలీ బలగాల మధ్య పాలస్తీనాలోని గాజాలో జరుగుతున్న దాడులు, ప్రతిదాడులను సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. 'ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితి తీవ్రత చూస్తుంటే మరింతమంది ప్రాణాలు బలిగొనేలా, కష్టాలు కడగండ్లకు గురిచేసేలా ఉంది. కాబట్టి ఈ ఘర్షణలకు వెంటనే స్వస్తి పలకాలి.

ఇజ్రాయిల్‌లోని పచ్చి మితవాద నెతన్యాహు ప్రభుత్వం పాలస్తీనాలోని భూములను విచక్షణారహితంగా ఆక్రమించి, అక్రమంగా యూదుల నివాసాలను ఏర్పాటు చేసింది. ఈ ఏడాది ఇప్పటివరకు అంటే ఈ ఘర్షణలకు ముందు రోజువరకు 40 మంది పిల్లలతో సహా 248 మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారు.

మాతృభూమికి సంబంధించి పాలస్తీనా ప్రజల చట్టబద్ధమైన హక్కులను పరిరక్షించేలా ఐక్యరాజ్య సమితి చొరవ చూపాలి. పాలస్తీనా భూ భాగంలో ఇజ్రాయిల్ అక్రమంగా ఏర్పాటు చేసిన నివాసాలు, ఆక్రమణలను ఉపసంహరించుకోవాలి. రెండు దేశాల ఏర్పాటుకు సంబంధించి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ) తీర్మానాన్ని అమలు చేయాలి. ఐరాస చేసిన ...2లో

న్యూస్ క్లిక్‌కు ఎస్‌కేఎం మద్దతు

- రైతు ఉద్యమంపై మోడీ సర్కార్ మళ్లీ దాడి
- అందులో భాగంగానే న్యూస్‌క్లిక్ జర్నలిస్టులపై ఎఫ్ఐఆర్
- ఖండిస్తూ దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపు


(ఫైల్)

వివరాలు 13లో..

బీహార్‌లో 22 మంది జలసమాధి

- 24 గంటల్లో ఐదు పడవ ప్రమాదాలు



పాట్నా : బీహార్‌లో 24 గంటల వ్యవధిలో వేర్వేరు చోట్ల జరిగిన ఐదు పడవ ప్రమాదాల్లో 22 మంది జలసమాధి అయ్యారు. బీహార్ ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం ...13లో

లోక్‌సభ బరిలో ఉంటా

- మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి



నవతెలంగాణ-హాలియా

వచ్చే ఎన్నికల్లో లోక్‌సభ బరిలో ఉంటానని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60 ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ 75 వేల కోట్ల ...13లో

ఎన్నికల షెడ్యూల్‌లోపు బదిలీలు చేయాలి

- సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ మండల, జిల్లా పరిషత్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలోపని చేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను ఎన్నికల షెడ్యూలు విడుదలయ్యేలోపు పూర్తి చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ...13లో

సరైన బువ్వ పెట్టడం లేదు...

- రోడ్డుపై చిట్యాలలో వసతి గృహ బాలికల బైటాయింపు



నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ ఎస్సీ హాస్టల్‌లో తమకు సరైన భోజనం, అల్పాహారం పెట్టడం లేదని జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థినులు నిరసన తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద రోడ్డుపై బైటాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రెండు రోజుల నుంచి తమకు సరైన టైంలో అల్పాహారం పెట్టడం లేదని, భోజనం సరిగా పెట్టడం లేదని ఆరోపించారు. హాస్టల్ వార్డెన్ పట్టించుకోవడం లేదని తెలిపారు. సంబంధిత కాంట్రాక్టు వర్కర్లను అడిగితే తమకు జీతాలు ఇవ్వడం లేదని, తాము ఎక్కడ నుండి తెచ్చిపెట్టాలని అంటున్నారని అన్నారు. సంబంధిత బాధ్యులపై చర్య తీసుకుని తమకు సమయానికి భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. విద్యార్థులు బైటాయించిన ప్రాంతానికి పోలీసులు చేరుకొని వారికి నచ్చజెప్పి హాస్టల్‌కు పంపించారు.

ప్రశ్న ప్రశ్నార్థకం..

సహించలేకపోతున్న పాలకులు

- న్యూస్‌క్లిక్‌పై దాడి దానిలో భాగమే
- చైనా ముద్ర కుట్రపూరితం
- ప్రమాదంలో ప్రజాస్వామ్యం : ఎస్వీకే వెబినార్‌లో వక్తలు


ప్రొఫెసర్ కే నాగేశ్వర్


ఘంటా చక్రపాణి


ఎస్. వినయ్


కే శ్రీనివాస్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రశ్న ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, పాత్రికేయ విలువల్ని కాలరాస్తున్నదనీ, దానిలో భాగంగానే న్యూస్‌క్లిక్‌పై అక్రమ కేసులు, అరెస్టులు జరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'భావస్వేచ్ఛపై దాడులు గర్హనీయం' అంశంపై ఆదివారం వెబినార్ జరిగింది. ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే శ్రీనివాస్, ఓయూ జర్నలిజం రిటైర్డ్ అధ్యాపకులు ప్రొఫెసర్ కే నాగేశ్వర్, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అధ్యాపకులు ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి వక్తలుగా మాట్లాడారు.కార్యక్రమానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మీడియాను పూర్తిగా తనకు అనుకూలంగా మార్చుకుంటున్నదనీ, అలా కుదరనప్పుడు ఆ సంస్థల్నే పూర్తిగా కొనుగోలు చేస్తున్నారనీ, అదీ సాధ్యం కాకుంటే 'ఉపా' చట్టం ప్రయోగించి ప్రశ్నించే మీడియా సంస్థల నోరునొక్కే ప్రయత్నం చేస్తున్నారని వారు విశ్లేషించారు. న్యూస్‌క్లిక్ యాజమాన్యం ప్రజాసమస్యలకు బాసటగా నిలిచిందనీ, దానిలో భాగంగానే అభ్యుదయ భావాలున్న ప్రబీర్ పుర్కాయస్థ.. ఢిల్లీ రైతాంగ పోరాటం, ఢిల్లీలో పౌరహక్కులు, కశ్మీర్‌లో మానవహక్కుల ఉల్లంఘనలు, మణిపూర్ హింసలో ప్రభుత్వాల ఉదాశీనత వంటి అంశాలను ఆయన జనబాహుళ్యంలోకి తెస్తూ బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారని తెలిపారు. దాన్ని సహించలేకే కేంద్ర ప్రభుత్వం ఆ సంస్థపై తప్పుడు కేసులు పెట్టి, వేధింపులకు గురిచేస్తున్నదని ...6లో

రోమ్‌లో ప్రజా ప్రదర్శన

మెలొనీ విధానాలకు వ్యతిరేకంగా నిరసన జ్వాల



రోమ్: ఇటాలియన్ జనరల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ లేబర్(సీజీఐఎల్) పిలుపుమేరకు వేలాదిమంది నిరసనకారులతో రోమ్ లోని పియాజ్జా శాన్ జియోవన్నీ సెంటర్ నిండిపోయింది. మితవ్యయ విధానాలకు పాల్పడటం, రాజ్యాంగ హక్కులను నిర్లక్ష్యం చేయటంవంటి జార్జియా మెలొనీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో కార్మిక సంఘాలే కాకుండా రాజకీయ పార్టీలు, శాంతి సంఘాలు, యువజన సంఘాలవంటి 100 గ్రూపులు పాల్గొన్నాయి. ఈ నిరసన ప్రదర్శనలో ప్రజలు ఇంత పెద్ద ఎత్తున్న పాల్గొనటానికి కారణం అనేక విభాగాలకు చెందిన ప్రజల డిమాండ్లను బహిరంగంగా పొందుపరచటమేనని సీజీఐఎల్ నాయకుడు మరిజియో లాండినీ అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించాలనే డిమాండ్ అందరికీ సంబంధించినది కావటంతో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నిరసనకారులు చేసిన డిమాండ్లలో ఆరోగ్య సంరక్షణ, విద్య, ఉద్యోగ భద్రత, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ వంటివి ఉన్నాయి. శాంతి సంఘాల కార్యకర్తలు కూడా ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇటాలియన్ రాజ్యాంగం యుద్ధాన్ని బహిరంగంగా నిరసిస్తుంది. వివిధ దేశాల మధ్య శాంతి, న్యాయమైన సంబంధాలు కలిగిన ప్రపంచ క్రమాన్ని నెలకొల్పటానికి ఈ సంఘాలు పనిచేస్తున్నాయి. అయితే ప్రధాని మెలొనీ ప్రభుత్వ విధానాలు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. శాంతిని ప్రోత్సహించటానికి, ఇటలీలో ప్రజా సేవలను బలోపేతం చేయటానికి బదులుగా మెలొనీ ప్రభుత్వం ఆయుధాల మీద, యుద్ధం మీద వ్యయం చేస్తోంది. ఆరోగ్యాన్ని, విద్యను సరళీకరిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తోంది. దీనితో ప్రజలకు ఆహారం, ఇతర అవసర సేవలకోసం జీవన పోరాటం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ డిమాండ్ల సాధనకు అనేక వామపక్ష సంస్థలు సాధారణ సమ్మెకు పిలుపునివ్వాలని కోరాయి. పారిశ్రామిక సమ్మెతోసహా తాను ఏ చర్యను మినహాయించటంలేదనీ, ఇతర కార్మిక సంఘాలతో చర్చించి అంతిమ నిర్ణయం ప్రకటిస్తామని లాండినీ స్పష్టం చేశారు.

హస్తం జాబితాపై సర్వేత్రా ఆసక్తి

కాంగ్రెస్ టికెట్లపై కొనసాగుతున్న ఉత్కంఠ

- పొత్తులు..ఎత్తులపై చర్చోపచర్చలు
- కీలకంగా మారనున్న కమ్యూనిస్టులు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపుపై 'సర్వేత్ర ఆసక్తి నెలకొంది.. కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొంది. పార్టీ అధిష్టానం ఉద్దేశపూర్వకంగానే టికెట్ల కేటాయింపులో జాప్యం చేస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు, షర్మిల పార్టీ విలీనం... ఈ రెండింటి పై స్పష్టత వస్తే ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపే కాంగ్రెస్ టికెట్ల కేటాయింపు పూర్తవుతుందని ఆ పార్టీ రాష్ట్రస్థాయి కీలక నేతలు కొందరు చెబుతున్నారు.

ఆశావహుల్లో టెన్షన్..

అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ సమీపిస్తున్నా కొద్దీ వెయ్యికి పైగా ఉన్న కాంగ్రెస్ ఆశావహుల్లో టెన్షన్ పెరిగిపోతోంది.ఈ నెల మొదటి వారంలో తొలి జాబితా విడుదల అవుతుందని వార్తలు వచ్చాయి. ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే అభ్యర్థుల ప్రకటన ఉంటుందని అంచనా వేసినా అది సాధ్యమయ్యే అవకాశాలు మాత్రం కనిపించడం లేదు. ఎన్నికల షెడ్యూల్ ఖరారైతే అదే రోజు లేదా మరుసటి రోజు మొదటి జాబితా ప్రకటన ఉంటుందని ...13లో



ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా వ్యూహాలు..

వివిధ పథకాల లబ్దిదారుల ఎంపికలో అధికార పార్టీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది. మొదటినుంచి ఇదే పరిస్థితి ఉండడంతో ప్రభుత్వ వ్యతిరేకత భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రధానంగా కాంగ్రెస్ పైనే ఉంది. కాబట్టి ప్రభావితం చేయగల ...13లో

ఉద్యోగులు, పెన్షనర్లకు సీఎం తీపి కబురు

- ఎంప్లాయి హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు
- ఉత్తర్వులు జారీ

వివరాలు 13లో..

ఏడాదికి రెండుసార్లు పరీక్షలు తప్పనిసరి కాదు

- 10, 12వ తరగతి బోర్డు పరీక్షలపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్



న్యూఢిల్లీ : ఏడాదికి రెండుసార్లు 10, 12వ తరగతి బోర్డు పరీక్షలకు విద్యార్థులు హాజరుకావడం తప్పనిసరి కాదని, విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకునేందుకే ఈ ఆప్షన్‌ను ప్రవేశపెడుతున్నామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ 'ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష జెఇఇ మాదిరిగానే.. 10, 12వ తరగతుల బోర్డు పరీక్షలకు కూడా సంవత్సరానికి రెండుసార్లు హాజరయ్యే అవకాశం ఉంటుంది. ఈ రెండింటిలో ఉత్తమ స్కోర్‌ను ఎంచుకోవచ్చు. ఇది పూర్తిగా ఐచ్ఛికం, తప్పనిసరికాదు' అని తెలిపారు. సంవత్సరంలో ఒకే అవకాశంతో విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని, ఒత్తిడిని తగ్గించడానికే ఈ ఆప్షన్‌ను ప్రవేశపెట్టామని చెప్పారు.

చంద్రబోస్‌కు గురజాడ విశిష్ట పురస్కారం

- వచ్చే నెల 30న ప్రదానం



విజయనగరం : ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్‌కు గురజాడ విశిష్ట పురస్కారం లభించింది. ఆదివారం విజయనగరంలోని గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఆయనకు ఈ అవార్డును ప్రకటించింది. 2000 సంవత్సరం నుంచి గురజాడ విశిష్ట పురస్కారాన్ని సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో ప్రముఖులకు ఏటా అందజేస్తున్నారు. నవంబరు 30న గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా చంద్రబోస్‌కు ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఈ ఏడాది తెలుగు పాటకు అంతర్జాతీయ, జాతీయ పురస్కారాలను తెచ్చిన చంద్రబోస్‌ను గురజాడ విశిష్ట పురస్కారంతో సత్కరించనున్నామని గురజాడ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు పి.వి.నరసింహారావు, ప్రధాన కార్యదర్శి కాపుగంటి ప్రకాశ్ వెల్లడించారు. నవంబర్ 30న జరిగే ఉత్సవాల్లో తెలుగు సాహిత్య రంగంలో పదిమంది వర్ధమాన కవులను గురజాడ ఉత్తమ సాహితీ పురస్కారంతో సత్కరిస్తామని చెప్పారు. గురజాడ రచనలపై విశేషంగా అధ్యయనం చేసి డాక్టరేట్ పొందిన సాహితీవేత్తలను ఆహ్వానించి, సత్కరిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో గురజాడ వారసులు గురజాడ వెంకట ప్రసాద్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

వైద్యం సంగతేమో గానీ కొత్త రోగాలు ఖాయం



- మల్లేపల్లిలో ఆస్పత్రి నిర్వహణ అధ్వాన్నం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అది అసలు వైద్యమో...నకిలీ వైద్యమో తెలియదు. ప్రజలు మాత్రం తండోపతండాలుగా తరలివస్తూనే ఉంటారు. కామెర్లకు అక్కడ మందులు ఇస్తే బాగవుతుందని వారి నమ్మకం. ఒక ప్రచారం. అయితే వచ్చే వారికి తగిన రీతిలో సౌకర్యాల కల్పన విషయంలో మాత్రం అక్కడి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. మెహిదీపట్నం సమీపంలోని మల్లేపల్లి - సీతారామ్‌బాగ్ దారిలో నెలకొని ఉన్న ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు లేవని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వద్దులు, చిన్నపిల్లల తల్లులు, ఇతరులు కూడా గంటల తరబడి క్యూలైన్లలో నిలబడలేకపోతున్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వైద్యాధికారులు జోక్యం చేసుకుని కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. ఇక్కడికి హైదరాబాద్‌తో పాటు ఐదారు జిల్లాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తుండటం గమనార్హం.

ఎన్నికల వ్యూహ రచనకు ఢిల్లీకి ఆప్ నేతలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వ్యూహ రచనపై చర్చించేందుకు ఆప్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ నేతత్వంలో ఆప్ ప్రతినిధి బృందం ఢిల్లీ బయలుదేరి వెళ్ళింది. ఆదివారం హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరే ముందు సుధాకర్ మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీ, పంజాబ్ ఆప్ మ్యానిఫెస్టో మాదిరిగా ఉచిత విద్యుత్, నాణ్యమైన విద్య, వైద్యం, నియామకాల్లో 80 శాతం స్థానికులకు ప్రాధాన్యత, 33 శాతం మహిళా ఉపాధితో సహా పలు వాగ్దానాలతో కూడిన మేనిఫెస్టోను రూపొందించినట్టు తెలిపారు. దీనిపై ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆప్ దక్షణాది రాష్ట్ర ఇంచార్జి, ఎమ్మెల్యే సోమనాథ్ భారతితో కలసి చర్చించిన తరువాత విడుదల చేస్తామని ప్రకటించారు. 119 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారనీ, ఆప్ కేంద్ర కమిటీ తుది జాబితాను ఖరారు చేస్తుందని తెలిపారు. ఢిల్లీకి బయలుదేరి వెళ్లిన ప్రతినిధి బృందంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్ తదితరులున్నారు.



చర్మవ్యాధులకు వెంటనే చికిత్స చేయించుకోవాలి

- డాక్టర్ మంజుల అనగని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చర్మవ్యాధుల బారిన పడిన వారు వెంటనే చికిత్స చేయించుకోవాలని ప్రముఖ డెర్మటాలజిస్ట్ డాక్టర్ మంజుల అనగని సూచించారు. ఆదివారం హైదరాబాద్ ఖాజాగూడలో మూడో డోర్మిక్ క్లినిక్ నటుడు ఓంకార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ ప్రపంచస్థాయి స్కిన్, హెయిర్ క్లినిక్ సేవలను అందించడం సంతోషాన్ని కలిగిస్తున్నదని తెలిపారు. 25 ఏండ్లకు పైగా అనుభవం కలిగిన వైద్యులున్నారని తెలిపారు. చర్మం, జుట్టు సమస్యలు రోజువారీ పనులు చేసుకోకుండా అసౌకర్యానికి గురి చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డెర్మటాలజిస్టులు డాక్టర్ దివ్యశ్రీ, డాక్టర్ లక్ష్మి దివ్య, డాక్టర్ దీపికా నర్రా తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ అవర్‌నెస్ వాక్‌థాన్



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని ఇండియన్ బ్యాంక్ అవినీతి నిర్మూలన లక్ష్యంగా విజిలెన్స్ అవర్‌నెస్ వీక్‌లో భాగంగా వాక్‌థాన్ నిర్వహించింది. శనివారం లిబర్టీ ప్లాజా నుంచి హిమయత్‌నగర్ క్రాస్ రోడ్ వరకు ఈ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ జనరల్ మేనేజర్ ఎ గణేసరామన్, డిజిఎం కెజిఎం ఫైజానీ, జోనల్ మేనేజర్ ఐ చంద్ర ప్రకాశ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవినీతికి వ్యతిరేకంగా బ్యానర్‌తో ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.

ప్రజా చైతన్యంతో రాజ్యాంగం పరిరక్షణ

- ఏపీహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మధరావు



గుంటూరు : భారత రాజ్యాంగం దాని అనుబంధ వ్యవస్థల గురించి ప్రజల్లో చైతన్యం పెరిగితే ప్రజాస్వామ్య పరిరక్షణ మరింత పటిష్టంగా ఉంటుందని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె మన్మధరావు అన్నారు. గుంటూరులోని ఓ హోటల్‌లో ఆదివారం 'రాజ్యాంగ చర్చా వేదిక' ఆవిర్భావ సభ నిర్వహించారు. సభకు హాజరైన జస్టిస్ మన్మధరావు మాట్లాడుతూ ఆధునిక స్వతంత్ర భారత నిర్మాణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సారథ్యంలో రూపొందించిన భారత రాజ్యాంగంలో పౌరులకు సంబంధించి ప్రాథమిక హక్కులు, న్యాయం, అభివృద్ధి, పరిపాలన గురించి విశేషంగా చర్చించబడిందని తెలిపారు. భారత రాజ్యాంగం అనేక అభివద్ధి చెందిన దేశాల రాజ్యాంగాల పరిశీలన ద్వారా ముఖ్యంగా అన్ని కోణాలలో మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ రాయబడిందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచినా సామాన్య ప్రజల్లో రాజ్యాంగం పట్ల నేటికీ పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం, ఒపిడిఆర్ వంటి సంస్థలు ప్రజాస్వామ్య హక్కుల కోసం కొంతవరకు కృషి చేయడానికి ప్రయత్నించాయన్నారు. అన్ని సమస్యలకు కోర్టులే పరిష్కారం అన్న అపోహలను విడనాడాలని చెప్పారు. 'రాజ్యాంగ చర్చా వేదిక' సంస్థ రాజకీయాలకతీతంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల నిరక్షరాశ్యులను, విద్యావంతులను రాజ్యాంగ మౌలిక సూత్రాలపై చైతన్య పరచాలని కోరారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షులు డాక్టర్ ఎ రాజేంద్రప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ తాతా సేవ కుమార్, రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్, వేదిక ఉపాధ్యక్షులు మేడా శ్రీనివాస్, కార్యదర్శి అవధానుల హరి, కోశాధికారి పిఎస్ మూర్తి, గౌరవ సలహాదారులు నడింపల్లి కమలకాంత్, ఎంవి రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

దాడులు అంతం కావాలి : పోప్

వాటికన్ సిటీ: ఇజ్రాయెల్ పాలస్తీనాలో శాంతి కోసం పోప్ ఫ్రాన్సిస్ పిలుపునిచ్చారు. ఉగ్రవాదం, యుద్ధం పరిష్కారానికి దారితీయవు" అని వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్ నుంచి ఇచ్చిన సందేశంలో పోప్ పేర్కొన్నారు. . దాడులు వెంటనే ఆపాలి. ఇజ్రాయెల్, పాలస్తీనాలో శాంతి కోసం ప్రార్థిద్దాం. దాడులు , ఆయుధాలను నిర్మూలించమని మిమ్మల్ని వేడుకుంటున్నాను. అని పోప్ తన సందేశంలో పేర్కొన్నారు.

ఇజ్రాయెల్‌లో 18వేల మంది భారతీయులు

హమాస్ ఉగ్రవాదుల దాడులతో ఇజ్రాయెల్‌లోని పరిస్థితులు భీతావహంగా మారాయి. మరోవైపు ఇజ్రాయెల్‌లో ఉన్న దాదాపు 18 వేల మందికి పైగా భారతీయులు ఇజ్రాయెల్‌లోని వివిధ పట్టణాల్లో చిక్కుకున్నట్టు తెలుస్తోంది. కొందరు సురక్షిత ప్రాంతాలకు వెళ్లే క్రమంలో హైవేలపైనే చిక్కుకుపోయినట్లు సమాచారం. వీళ్లలో కొందరు బతుకు తెరువుకోసం వెళ్లిన వాళ్లుకాగా, మరికొందరు ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు ఉన్నారు. ఇజ్రాయెల్‌లో చిక్కుకున్నవారిలో భారత్ రాజ్యసభ ఎంపీ వాన్‌వేయ్‌రాయ్ ఖార్లుఖీ ఇజ్రాయెల్‌లో చిక్కుకున్నారు.

వీఓఏల సమస్యలను పరిష్కరించాలి

- లేకుంటే కేసీఆర్‌కు గుణపాఠం చెప్తాం :ఎస్వీ రమ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ, లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెబుతామని తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్వీ రమ హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.రాజ్‌కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. అనంతరం రమ మీడియాతో మాట్లాడారు. 44 రోజుల సమ్మె అనంతరం ఆగస్టు 29న మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు అనేక హామీలిచ్చారన్నారు. వీఓఏల వేతనాల పెంపు, డ్రెస్ కోడ్ ఇవ్వడం, పెండింగ్ వేతనాల చెల్లింపు, మూడు నెలలకోసారి ఉన్న రెన్యూవల్‌ను ఏడాదికోసారి చేస్తామన్న హామీల్లో ఒక్కటి కూడా నెరవేరలేదని చెప్పారు. వీఓఏలను కూరలో కరివేపాకులాగా రాష్ట్ర సర్కారు వాడుకుంటున్నదనీ, ఇదే వైఖరి కొనసాగితే రాబోయే రోజుల్లో వారు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.నగేశ్, కార్యనిర్వాహక అధ్యక్షులు సుధాకర్, కోశాధికారి సుమలత, వెంకటయ్య, అంజికుమార్, జ్యోతి, అరుణ, శ్రీను, రమేశ్, బీమేశ్, తదితరులు పాల్గొన్నారు.

దాడులు, ప్రతిదాడులు ఆపండి

(మొదటిపేజీ తరువాయి)

తీర్మానానికి అనుగుణంగా తూర్పు జెరూసలెం రాజధానిగా పాలస్తీనా ఏర్పడాలి. ఈ సంఘర్షణను తక్షణమే నిలిపివేసేలా చూసేందుకు ఐరాస, భారత ప్రభుత్వంతో సహా అంతర్జాతీయ సమాజం కృషి చేయాలి. అలాగే ఐక్యరాజ్య సమితి తీర్మానం అమలుకు అవి తగు చొరవ చూపాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో పిలుపునిచ్చింది.

ఆశాల సేవల్ని గుర్తించని సర్కార్

18 ఏండ్లుగా పారితోషికం తప్ప వేతనమివ్వని వైనం

- కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి సేవలు
- రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనమివ్వాలని డిమాండ్
- అనేక రకాల వైద్య సేవలందిస్తున్న ఆశా వర్కర్లు
- హెల్త్ గ్లోబల్ లీడర్స్‌గా డబ్ల్యూహెచ్‌ఓ గుర్తింపు
- 13 రోజులుగా సమ్మె.. స్పందించని అధికారులు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తృత పర్చాలనే ఉద్దేశంతో ఆశా వర్కర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారు. మొదట్లో చేసిన పనిని బట్టి పారితోషికం ఇచ్చారు. రానురాను అనేక రకాల పనుల్ని చేయాల్సి రావడంతో ఆశాలు సైతం చేస్తూ వస్తున్నారు. 18 ఏండ్లుగా వైద్యారోగ్య శాఖలో ఎంతో కష్టపడి వైద్య సేవలందిస్తున్న ఆశాలకు కనీస వేతనం ఇవ్వడంలేదు. కరోనా లాంటి కష్టకాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు చేశారు. చాలా మంది కరోనా భారిన పడి ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో ఆశాలకు రావాల్సిన బిల్లుల్ని సైతం ప్రభుత్వం ఇప్పటికీ చెల్లించలేదు. ఫిక్స్‌డ్ వేతనంతో పాటు ఇతర సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13 రోజులుగా సమ్మె చేస్తున్న ఆశాల గురించి ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. వైద్యారోగ్య శాఖ మంత్రి, అధికారులు చర్చలకు పిలిచి డిమాండ్లను పరిష్కరించాలని ఆశాలు కోరుతున్నారు.

వైద్యారోగ్య శాఖ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రతి గ్రామంలో జనాభాను బట్టి ఆశా వర్కర్లను నియమించారు. వారికి వైద్యారోగ్య శాఖ అనేక రకాలైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించింది. వాటిల్లో శిక్షణ పొంది విధులు నిర్వహిస్తున్నారు. మొదట్లో గర్భిణులను గుర్తించడం, సాధారణ ప్రసవాలు జరిగేట్టు చూడటం ఆశాల పనిగా ఉండేది. కాన్పులను బట్టి పారితోషికం ఇచ్చేది. అంతేకాక, రోజువారి డ్యూటీకి సంబంధించిన రిజిస్టర్ మెయింటేన్ చేస్తూ సర్వీస్ చేస్తున్నారు. వీరందరి వివరాల్ని ఆన్‌లైన్ చేయబడ్డాయి.

జీతం లేదు.. పని భారమెక్కువ..

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు నెలసరి జీతం ఇవ్వని ప్రభుత్వం వారితో అనేక పనులు చేయిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలు దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్, థైరాయిడ్, బీపీ తదితర వ్యాధులతో బాధపడుతున్నారనేది సర్వే ద్వారా ఆశా వర్కర్లు గుర్తించారు. వారందరికీ నిరంతరం మందులు అందేలా చూడటంతో పాటు పల్స్ పోలియో, వాక్సినేషన్, కంటి వెలుగు, లెప్రసీ సర్వే, టీబీ పేషెంట్లకు మందులివ్వడం, కరోనా చికిత్స వంటి కార్యక్రమాల్లో ఆశాలు కీలక పాత్ర పోషిస్తున్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు, ఇతర ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారు. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడాలేకుండా గర్భిణులను ప్రసూతి సేవల కోసం ఆస్పత్రులకు తీసుకెళ్తూ తల్లీబిడ్డా క్షేమంగా ఉండేలా చూడటంలో వారి పాత్ర కీలకం. కరోనా సమయంలో ఆశాలు ఇంటింటికీ తిరిగి సర్వే చేశారు. కరోనా కిట్లు పంపిణీ చేశారు. కరోనా పరీక్షలు చేయించడం, పాజిటివ్ వచ్చిన వారికి క్వారంటైన్‌లో ఉంచి వారూ మందులు వాడేలా చూడటంలో సహాసోపేతమైన పాత్రనే పోషించారని ప్రభుత్వమే ప్రకటించింది.

కరోనా కాలంలో ఆశా వర్కర్లు అందించిన సేవల్ని గుర్తించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌ఓ) హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డు ప్రకటించింది. ఇంతటి కఠోరమైన సమయంలో కూడా సేవలందించిన ఆశా వర్కర్లకు ప్రభుత్వం నామమాత్రంగా రూ.9750 పారితోషికం మాత్రమే ఇస్తుంది.

ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సబ్ సెంటర్లు, బస్తీ దావఖానాల్లో పనిచేస్తున్నారు. పని భారం పెరిగినా కష్టపడి పనిచేస్తున్నారు.

శ్రమకు తగిన వేతనం ఇవ్వకపోవడంతో నిత్యం పెరుగుతున్న ధరల ప్రభావంతో ఆశా వర్కర్లకు కుటుంబాలు గడవడమే కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లెప్రసీ సర్వేలో పాల్గొంటున్న ఆశాలు శాంపిల్స్ సేకరిస్తున్నారు. టీబీ పేషెంట్ల తెమడ, మూత్రం సేకరించే పనులు చేయించడంతో ఆశాలు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా అనారోగ్యం పాలవుతున్నారు కూడా.

ప్రగతి భవన్ ముట్టడిస్తాం

న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ప్రగత్ భవన్‌ను ముట్టడిస్తాం. 13 రోజులుగా సమ్మె చేస్తున్నాం. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కనీసం ఆశాల గురించి పట్టించుకోవడంలేదు. ఆరోగ్య తెలంగాణ కావాలని, అందుకు ఆశాలు కష్టపడి పనిచేస్తున్నారని చెప్పే మంత్రి.. మా న్యాయమైన సమస్యల్ని ఎందుకు పరిష్కరించడంలేదో చెప్పాలి. సమ్మె పట్ల నిర్లక్ష్యంగా ఉంటే చలో హైదరాబాద్‌కు తరలి ప్రగతి భవన్‌ను ముట్టడిస్తాం.

- వరలక్ష్మీ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు.

రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనమివ్వాలని.. 13 రోజులుగా సమ్మె

రోజుకు పది గంటలకు పైగా పనిచేయిస్తున్న తమకు ప్రభుత్వం నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ జీతం ఇవ్వాలని ఆశాలు డిమాండ్ చేస్తున్నారు. ఆశాలకు జాబ్‌ఛార్ట్ విడుదల చేయాలని, 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పీఆర్సీ ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ. వెయ్యి రూపాయల్ని రాష్ట్రం చెల్లించలేదు. 16 నెలలకు సంబంధించిన బకాయి డబ్బులు విడుదల చేయలేదు. ప్రభుత్వమే 32 రకాల రిజిస్టర్లను ప్రింట్ చేసి సరఫరా చేయాల్సి ఉన్నా పట్టించుకోవడంలేదు. ఐదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న యూనిఫామ్‌లను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఆశాలకు ప్రసూతి సెలవులు వర్తింపచేస్తూ సర్క్యులర్ జారీ చేయాలని కోరుతున్నారు. ఇతర డిమాండ్లతో ఆశావర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా 13 రోజుల పాటు సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె పోరాటాన్ని కొనసాగిస్తామని ఆశాలు హెచ్చరిస్తున్నారు.



వైద్య రంగంలో దేశానికే ఆదర్శం

- నగర బస్తీ దవాఖానాల్లో మెరుగైన సేవలు : హోంశాఖ మంత్రి మహమ్మూద్ అలీ
- గాంధీ ఆస్పత్రిలో ఐవీఎఫ్ ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

వైద్య రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శం అని హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ అన్నారు. సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ప్రభుత్వ ఐవీఎఫ్ కేంద్రాన్ని హోంమంత్రి ప్రారంభించారు. మొదటి ప్రభుత్వ ఐవీఎఫ్ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని హోంమంత్రి అన్నారు. గాంధీ హాస్పిటల్‌తోపాటు వరంగల్ ఎంజీఎం, పేట్లబుర్జు హాస్పిటల్‌లోనూ ఐవీఎఫ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్‌లో బస్తీ దవాఖానాలు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాయన్నారు. ఈ ఐవీఎఫ్ కేంద్రం కార్పొరేట్ ఆస్పత్రులకు మించి సేవలు అందిస్తూ.. దేశానికే ఆదర్శంగా నిలుస్తుందనే నమ్మకం తనకు ఉందన్నారు.

ఇలాంటి గొప్ప వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి మాట్లాడుతూ ఐవీఎఫ్ అంటే ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్, సంతానలేమితో ఇబ్బంది పడుతున్న వారికి సంతాన సాఫల్యం కలిగేందుకు ఉపయోగించే ఖరీదైన చికిత్స అని, పేదవారికి ఉచితంగా అందించాలనే గొప్ప లక్ష్యంతో గాంధీ హాస్పిటల్‌లో రూ.5కోట్లతో ఈ ఐవీఎఫ్ సెంటర్‌ని అందుబాటులోకి తీసుకు రావడం గొప్ప విషయం అన్నారు. గాంధీ హాస్పిటల్‌లో 2018 నుంచి ఐదేండ్లుగా ఐవీఎఫ్ (ఇంట్రా యూటేరైన్ ఇన్సిమినేషన్) సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. ఈ క్రమంలో మరింత మెరుగైన సంతాన సాఫల్యం చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందులో భాగంగా నగరంలోని గాంధీ, పేట్ల బుర్జు మెటర్నిటీ హాస్పిటల్, వరంగల్‌లోని ఎంజీఎం హాస్పిటల్‌లో ఐవీఎఫ్ కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, గాంధీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజారాం, ఇన్‌చార్జి డీఎంఈ రమేశ్‌రెడ్డి, సీఎం ఓఎస్‌డీ గంగాధర్‌తోపాటు డాక్టర్లు, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం నాయకుడు మోతె శోబాన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ కోశాధికారిగా బండారి శాంతికుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర కోశాధికారిగా అడ్వకేట్ అయిన బండారి శాంతికుమార్‌ను నియమిస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఈ మేరకు బీజేపీ కార్యాలయ కార్యదర్శి బి.ఉమాశంకర్ ఒక ప్రకటన విడుదల చేశారు. సంయుక్త కోశాధికారులుగా డాక్టర్ ఓ.శ్రీనివాస్‌రెడ్డి, విజయసురాన జైన్‌ను నియమించారు.

అంతుచిక్కకుండా ప్రజా తీర్పు : మురళీధర్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో రాజకీయ విశ్లేషకులు, సెఫాలజిస్టులకు అంతుచిక్కని విధంగా ప్రజా తీర్పు ఉండబోతున్నదనీ, బీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం తమ పార్టీనే అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధర్‌రావు అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం క్రీడాకారులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించి ప్రోత్సహించడం వల్లనే ఆసియా గేమ్స్‌లో 107 పతకాలతో దేశం రికార్డు సృష్టించిందన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనలో జరుగుతున్న అవినీతినీ, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి కోసం చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్టేట్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఎంఐఎం, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కుటుంబ పార్టీలనీ, వాటిని ప్రజలు అస్సలు నమ్మరని చెప్పారు. కృష్ణా జలాలపై ట్రిబ్యునల్ ఏర్పాటు ఆలస్యానికి సీఎం కేసీఆర్ తీరే కారణమని విమర్శించారు. ప్రజలు ప్రత్యామ్నాయం కోసం చూస్తుంటే ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చాలని కాంగ్రెస్ చూస్తున్నదని ఆరోపించారు. తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అన్నారు.

10న ఆదిలాబాద్‌లో బీజేపీ జనగర్జన సభ

- ముఖ్య అతిథిగా రానున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా : ప్రేమేందర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆదిలాబాద్‌లో ఈ నెల పదో తేదీన జనగర్జన సభ నిర్వహిస్తున్నామనీ, దానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా హాజరవుతారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తొమ్మిదేండ్ల కాలంలో మోడీ ప్రభుత్వం 9 లక్షల కోట్లతో తెలంగాణలో చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ దిక్కుతోచని స్థితిలో పడిపోయిందన్నారు. మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని తప్పుబట్టారు. బీఆర్‌ఎస్ ఇచ్చే డబ్బులతో బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పనిచేస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థుల విషయంలో ప్రగతి భవన్‌లో నిర్ణయాలు జరుగుతున్నది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్-బీఆర్‌ఎస్ మధ్య రహస్య ఒప్పందం కొనసాగుతున్నదన్నారు.

కోరుట్ల ఆర్టీసీ డిపోలో అగ్ని ప్రమాదం

- రాజధాని బస్సు దగ్ధం



నవతెలంగాణ - కోరుట్ల

జగిత్యాల జిల్లా కోరుట్ల ఆర్టీసీ డిపోలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ రాజధాని బస్సు పూర్తిగా దగ్ధం అయింది. స్థానికుల వివరాల ప్రకారం.. కోరుట్ల ఆర్టీసీ డిపోకు చెందిన రాజధాని బస్సులో పెట్రోల్ పోస్తున్న సమయంలో బస్సు బ్యాటరీల నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందుకుని వచ్చి మంటలను ఆర్పేశారు. ఈ ప్రమాదంపై ఆర్టీసీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. బ్యాటరీలలో షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదంతో ఆర్టీసీకి లక్షలాది రూపాయల నష్టం వాటిల్లింది.



దుబ్బాక ఆస్పత్రిలో నవజాత శిశువు మృతి

- గర్భిణీ పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం
- చర్యలు తీసుకోవాలంటున్న బాధిత కుటుంబీకులు

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యసిబ్బంది నిర్లక్ష్యం ఆడ శిశువు మరణానికి కారణమైంది. ఈ సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన నవనీతకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు శనివారం దుబ్బాక ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఆ సమయంలో నర్సులు తప్ప వైద్యులు ఎవరూ లేరు. చివరికి రాత్రి 11 గంటల సమయంలో నార్మల్ డెలివరీ చేయగా... డెలివరీ అయిన కాసేపటికి నవజాత శిశువు మరణించింది. జరిగింది. కుటుంబ సభ్యులు నిలదీయడంతో వైద్య సిబ్బంది ఏమీ చెప్పలేకపోయారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం మూలంగానే శిశువు మృతి చెందిందని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. స్టాఫ్ నర్సులపై తగిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబీకులు డిమాండ్ చేస్తున్నారు. ఆస్పత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు దీనిపై దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నవజాత శిశువు మరణానికి ఆస్పత్రి సిబ్బందే కారణమని నవనీత భర్త స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై గంగరాజు తెలిపారు.

రుణమాఫీ కోసం .. నేడు ధర్నాలు

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రైతులందరికీ లక్ష వరకు రుణమాఫీ జాప్యం లేకుండా చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాగం హేమంతరావు, పశ్యపద్మ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణ మాఫీ సాధనకోసం సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. 2018 డిసెంబర్ 11 నాటికి బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. నాలుగు విడతల్లో అమలు చేస్తామని ప్రకటించిందనీ, అయినా అమలు చేయలేదని పేర్కొన్నారు. దీంతో వడ్డీ భారం తడిసి మోపడవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రూ. 25 వేల వరకు పంట రుణాలు పొందిన వారికి మాత్రమే 2020లో మాఫీ చేసిందనీ, రూ. 50వేల వరకు రుణమాఫీ చేస్తామంటూ ఉప ఎన్నికల సందర్భంగా సీఎం ప్రకటించి, కేవలం ఐదు శాతం మంది రైతులకు మాత్రమే మాఫీ చేశారని తెలిపారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రుణమాఫీ 45 రోజుల్లో చేస్తామని ప్రకటించారని పేర్కొన్నారు. సగం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదని తెలిపారు.

ఎన్నికల్లో పోటీపై బండ్ల గణేశ్ ట్వీట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేసే అంశంపై సినీ నిర్మాత బండ్ల గణేశ్ క్లారిటీ ఇచ్చారు. ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయడం లేదని తెలిపారు. కూకట్‌పల్లి స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగనున్నారనే ప్రచారం నేపథ్యంలో బండ్ల గణేశ్ స్పందించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. "ఈసారి జరిగే ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా పోటీ చేయడం లేదు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాకు అవకాశం ఇస్తామని చెప్పారు. కానీ నాకు ఈసారి టికెట్ వద్దు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ముఖ్యం.. దానికోసం పనిచేస్తాను. రేవంతన్న మీ ప్రేమకు కృతజ్ఞుణ్ణి. నేను టికెట్ కోసం కూడా దరఖాస్తు చేయలేదు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటమే నా ధ్యేయం.. తప్పకుండా అధికారంలోకి వస్తుంది. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తాం" అని బండ్ల గణేశ్ పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్‌కు ప్రచారం చేసిన సంగతి తెలిసిందే.

రేపు కాంగ్రెస్ పీఏసీ భేటీ

- బస్సుయాత్రపై చర్చ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించేందుకు కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ మంగళవారం సమావేశం కానుంది. అందులో అభ్యర్థుల ప్రకటన ఎప్పుడనేదానిపై కూడా చర్చించనుంది. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్సుయాత్ర చేపట్టాలని భావిస్తోంది. అందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించనుంది.

సనాతన ధర్మం అశాస్త్రీయం

నల్లగొండ కేవీపీఎస్ సభలో స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సనాతన ధర్మం అశాస్త్రీయమైనదని, రాజ్యాంగ ధర్మమే సర్వోన్నతమైనదని కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు అన్నారు. కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం 'సనాతన ధర్మమా.. రాజ్యాంగ ధర్మమా' అనే అంశంపై సభ జరిగింది కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేవీపీఎస్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 2 నుండి 9 వరకు కేవీపీఎస్ ఆవిర్భావ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. హిందు మతంలోనే కాదు, ముస్లిం, క్రిస్టియన్ మతంలో కూడా అంతరాలను పెంచి పోషిస్తున్న సనాతన భావాలు ఉన్నాయన్నారు. పాతకాలంలో సనాతన ధర్మం అంటే భర్త చనిపోతే భార్యను కూడా తీసుకొచ్చి చితిలో వేసేవారని, బతికున్న భార్యను కూడా భర్త శవం పక్కన పెట్టి కాలబెట్టడం సనాతన ధర్మమా అని ప్రశ్నించారు. ఈ ధర్మాన్ని ఈ ఆధునిక యుగంలో కొనసాగిద్దాం అంటే అంగీకరిస్తారా.! అని ప్రశ్నించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని, అన్ని కులాల్లో బతుకుతున్న వారికి రాజ్యాంగం హక్కులను ప్రసాదించిందని ఇది రాజ్యాంగ ధర్మం గొప్పతనం తప్ప సనాతన ధర్మం గొప్పతనం ఏ మాత్రం కాదన్నారు. పాలడుగు నాగార్జున మాట్లాడుతూ కేవీపీఎస్ చేసిన పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ గాదె లింగస్వామి, పందుల సైదులు, గంజి మురళీధర్, ఎడ్ల సైదులు, బండ శ్రీశైలం, సయ్యద్ హాష్మీ, మానుపాటి భిక్షమయ్య, రాయల సీతారాములు, సిహెచ్.లక్ష్మీనారాయణ, మంజుల, సలీం, నరేష్, కొండేటి మురళి, కేవీపీఎస్ జిల్లా నాయకులు రెమిడాల పరుశరాములు, జిట్టా నగేష్ గాదే నరసింహ, బొల్లు రవీందర్, కోడి రెక్క మల్లన్న, దైద శీను, ఒంటెపాక కృష్ణ, కొండ వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ హన్మకొండలో

ఆశా వర్కర్ల నిరసన

పలు చోట్ల వివిధ రూపాల్లో ఆందోళనలు



నవతెలంగాణ విలేకరులు- హన్మకొండ, గార్ల

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లు ఆదివారం హనుమకొండ జిల్లా ఏకశిలా పార్కు వద్ద బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టి సారించి ఆశలతో వెట్టిచాకిరి ఆపాలని కనీస వేతనాలు ఇవ్వాలని, పనికి గుర్తింపు ఇవ్వాలని ఉయ్యాల రూపకంగా పాటలు పాడుతూ మూడు గంటల పాటు నిరసన తెలిపారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) గౌరవాధ్యక్షులు రాగుల రమేష్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆశలకు వేతనాలు ఇస్తున్నామని మంత్రులు చెప్పడం సరికాదన్నారు. హర్యానా రాష్ట్రంలో ఆశా వర్కర్లకు రూ.14,000 ఫిక్స్ వేతనం ఇస్తున్నారని, పాండిచ్చేరి రాష్ట్రంలో రూ.10వేలు వేతనం ఇస్తున్నారని వివరించారు. ప్రభుత్వం ఆశాల యూనియన్ తో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు యాకూబీ, సీహెచ్ శ్రీవాణి, కరుణలత, సుభాషిని, జె.శ్వేత, సింగారపు రమ, పద్మ పుష్ప ,రూప, శారద పాల్గొన్నారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మర్రిగూడ, భువనగిరిలో ఆశా వర్కర్లు వటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. తిప్పర్తి మండలంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. పెన్‌పహాడ్‌లో భిక్షాటన చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసర తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు వంటా వార్పు చేసి నిరసన తెలిపారు.

ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి : పాలడుగు భాస్కర్

ఆశా వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి, రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనాన్ని చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు.
మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని నెహ్రూ సెంటర్‌లో జరుగుతున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. నిరంతరం ప్రతి ఇంటికి తిరిగి వెళ్ళి ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న ఆశాలు చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వెలిబుచ్చారు.

ఆశాల సమస్యల పరిష్కారానికి చేస్తున్న సమ్మెకు తమ మద్దతు ఉంటుందన్నారు. సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ సంఘీబావం తెలుపగా ఆశాల యూనియన్ నాయకులు పి రమాదేవి, ఉమాదేవి, పుష్ప, ఎం రమణ, నమ్మి, ఆశా కుమారి, విజయలక్ష్మిసుజాత, కౌసల్య, శాంత, నాగమణి, భద్రమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

నిమ్స్‌లో అన్నిరకాల సంక్షిప్త శస్త్ర చికిత్సలు విజయవంతం


డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎలాంటి సంక్లిష్ట శస్త్ర చికిత్సలైనా నిమ్స్ వైద్యులు విజయవంతంగా పూర్తి చేస్తారని నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప అన్నారు. నిమ్స్ ఆస్పత్రి ఆడిటోరియంలో ఆదివారం ఆర్థో అంకాలజి సిపిడి-2023 కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆర్థోపెడిక్ విభాగం వైద్యులు ఇక్కడికి వచ్చిన రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్టు చెప్పారు. జాయింట్ రీప్లేస్‌మెంట్, కిడ్నీ రీప్లేస్‌మెంట్ లాంటి చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రయివేటు ఆస్పత్రుల్లో రూ.లక్షల్లో ఖర్చు అవుతుందని, ఇక్కడ ఉచితంగా సేవలను అందిస్తున్నట్టు చెప్పారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం వైద్యులతో అన్ని విభాగాల వైద్యులు ప్రత్యేక చొరవతో మెరుగైన వైద్యం అందిస్తున్నారని చెప్పారు.

సాహిర్ లుధియాన్వి సాహిత్యంలో ధృవతార



ప్రసిద్ధ ఉర్దూ షాయర్, సినీ గేయ రచయిత సాహిర్ మార్చి 8, 1921న లూధియానాలోని భూస్వామ్య పంజాబీ ముస్లిం కుటుంబంలో జన్మించాడు. అబ్దుల్ హై అతని అసలు పేరు. అతని తండ్రి పేరు చౌదరి ఫజల్ మొహమ్మద్. తల్లి సర్దార్ బేగం. సాహిర్ సర్దార్ బేగంకు మొదటి సంతానం. కోటీశ్వరుడి సంతానం అయినా బాల్యం చాలా క్లిష్ట పరిస్థితుల్లో గడిచింది. తల్లి తన భర్తతో నానా హింసలకు బలైంది. చివరికి అతనితో విడాకులని తీసుకొని సాహిర్‌ను తీసుకొని చాలా దూరం వెళ్లి పోయింది. అబ్దుల్ హై కస్టడీ కోసం ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. కోర్టు తల్లి పక్షం వైపు తీర్పు ఇచ్చింది.

సాహిర్ మెట్రిక్యులేషన్ మాల్వా ఖాల్సా హైస్కూల్ లూధియానలో చదువు పూర్తిచేశాడు. ఆ తర్వాత 1939 లో ఎంట్రెన్స్ పరీక్షలో నెగ్గాక లూధియాన ప్రభుత్వ కళాశాలలో చేరాడు. ఆ సమయంలో, లూధియానా ఉర్దూ భాషకు శక్తివంతమైన, చురుకైన కేంద్రంగా ఉండేది.

సాహిత్యం:

చిన్నప్పటి నుంచి కవిత్వం చదవడం, రాయడం పట్ల ఆసక్తి పెంచుకున్నాడు. మౌలానా ఫైజ్ హర్యానీ మార్గదర్శకత్వంలో అతను ఉర్దూ, పర్షియన్ భాషలను అభ్యసించి, ఆ భాషలలో ప్రావీణ్యం సంపాదించాడు. ఇక్బాల్ ఒక ద్విపదలో, సాహిర్ అనే పదాన్ని చూశాడు. దీని అర్థం మంత్రముగ్ధులు లేదా మాంత్రికుడు. దానిని తన కలం పేరుగా తీసుకున్నాడు. సాహిర్ తన కలం పేరును సార్థకం చేసుకున్నాడు.

తన నగరం లుధియాన కాబట్టి లూథియాన్విగా తన పేరు చివరన తగిలించుకొన్నాడు. తన భావోద్వేగాలకు, మనోభావాలకు కవితారూపం ఇచ్చిన తీరు ఆయన సమకాలీన కవులెవరూ ఇవ్వలేదు. శృంగారాన్ని, నిరసనను కలగలిపి సాహిర్ తన వ్యక్తిత్వంతో అభ్యుదయ ఉద్యమ కవిత్వానికి కొత్త దిశానిర్దేశం చేశాడు. అతని కవితల్లో రాజకీయ, నిరసన, వెచ్చదనం ఉంటాయి. అతని పదాల ఎంపిక, ఉపమానాలు, రూపకాలను ఉపయోగించే విధానం ఇతర కవులకు అందనంత సంపూర్ణంగా, సమగ్రంగా ఉంటాయి. సాహిర్ సమకాలీన కవులు ఫైజ్ అహ్మద్ ఫైజ్, మజ్రూహ్ సుల్తాన్ పూరి, జాన్ నిసార్ అఖ్తర్, రాజేందర్ సింగ్ బేది మొదలైన పేరు ప్రఖ్యాతులు గాంచిన వారి మధ్య సన్నిత స్నేహం కలిగి ఉన్నాడు.

పాట, సంగీతం, సాహిత్యం పదాల కూర్పు అతని గజల్స్, గేయాలు సినీ పాటలు మరింత ప్రభావవంతం చేశాయి. బాగా ప్రజాదరణ పొందాయి. అతని మొదటి సంకలనం 'తలియాన్' 1944లో ప్రచురించబడి, హాట్ కేక్ లా అమ్ముడుబోయింది.

లూథియానాలో ఉన్న రోజుల్లోనే సాహిర్‌లో రాజకీయ స్పృహ ప్రారంభమైంది. కమ్యూనిస్ట్ ఉద్యమం వైపు ఆకర్షితుడయ్యాడు. బి.ఎ. చివరి సంవత్సరంలో (ఫైనల్ లో) ఉండగా అతని క్లాస్‌మేట్ అషెర్‌కౌర్‌తో ప్రేమలో పడ్డాడు. కాలేజీ నుంచి బహిష్కరించబడి, బి.ఏ చేయలేకపోయాడు. కళాశాలను విడిచిపెట్టి లాహోర్‌కు వెళ్లి దయాల్ సింగ్ కాలేజీలో చేరాడు. రాజకీయ కార్యకలాపాల కారణంగా అతను అక్కడ నుండి కూడా బహిష్కరించబడ్డాడు. కానీ పరిస్థితులు అతన్ని రొమాంటిక్ కవిగా మార్చాయి.

తాజ్ మహల్ కవిత తన 19 సంవత్సరాల ప్రాయంలోనే రాశాడు. సాహిర్‌కు ఇది మంచిపేరు తెచ్చిపెట్టింది. ఎందరో దీన్ని కొనియాడారు.

మేరే మెహబూబ్ కహీ ఔర్ మిలా కర్ ముఝ్సే,
బజ్మ్-ఎ-షాహి మే గరీబో కా గుజార్ క్యా మానే.
సబత్ జిన్ రహెూ పర్ హై సత్వత్-ఎ-షాహికే నిషాన్
ఉస్పే ఉల్ఫత్ భరీ రహెూం కా గుజార్ క్యా మానే

సాహిర్ లుధియాన్వి తన ప్రేమికురాలిని తాజ్ మహల్‌లో కాకుండా మరెక్కడైనా కలవమని కోరుతాడు. అక్కడున్న సమాధి చాలా సంవత్సరాలుగా విలాసవంతమైన రాచరికానికి చిహ్నం. తాజ్‌మహల్‌లో మరో చోట అంటాడు, 'ఏక్ శహేన్ షా నే దౌలత్ కా సహారా లేకర్/ హం గరీబో కి మొహబత్ కా ఉడాయ హై మజాక్ / మేరి మహబూబ్! కహీ ఔర్ మిలాకర్ ముజ్ సే'

(ఒక చక్రవర్తి తన ధన-సంపదల సహాయంతో మా బీదవాళ్ల ప్రేమను చేశాడు అపహాస్యం. ఓ ప్రియసీ! మరో చోట కలుసుకో నాతో)

సాహిర్ షాయరీ 1940-1960 లో యువతను ఓ ఊపు వూపి, ఊర్రూతలూగించింది. ఆ కాలపు ప్రామాణిక సాహిత్య పత్రిక అయిన 'అదాబ్-ఎ-లతీఫ్'కి అతను సంపాదకుడయ్యాడు. తరువాత, 'సవేరా' కు, అతని సాహిత్య పత్రిక 'షహకర్'కు కూడా సంపాదకత్వం వహించాడు.

సాహిర్ సాహిత్య సేవలకు గుర్తింపుగా 1971లో పద్మశ్రీ పురస్కారం లభించింది. 1972లో మహారాష్ట్ర ప్రభుత్వం 'జస్టిస్ ఆఫ్ పీస్' అవార్డును ప్రదానం చేసింది. 1973లో 'ఆవో కోయి ఖ్వాబ్ బునె' రచనకు గాను ఆయనకు 'సోవియట్ నెహ్రూ అవార్డు' లభించింది. మహారాష్ట్ర 'రాష్ట్ర సాహిత్య పురస్కారం' అందుకున్నారు. 1974లో మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనను 'స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్'గా నామినేట్ చేసింది. లూధియాన కాలేజీ లో ఉన్న ఆడిటోరియం కు 'సాహిర్ ఆడిటోరియం' గా నామకరణం చేశారు. ఆయన కవితలు ప్రపంచంలోని వివిధ భాషల్లోకి అనువదించబడ్డాయి.



అమ్జద్,
00966507662638

అతని కవితా సంకలనాలు: తలియా, పర్చాయియా, ఆవో కే కోయీ ఖాబ్ బునే, సాత్ గాత జాయే, బంజార.

సినీ జగత్తులో: అదే సమయంలో అతని కళాశాల స్నేహితుడు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరాడు. అతను 'ఆజాదీ కి రాహ్ పర్' సినిమా తీస్తున్నాడు. సాహిర్‌ను పాట రాయమని ఆహ్వానించాడు. సాహిర్ బొంబాయికి వెళ్లాడు. ఆ సినిమా విజయం సాధించకపోవడంతో సాహిర్ గీత రచయితగా సినీప్రపంచంలో తన స్థానాన్ని పదిలపరచుకోవడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. కేవలం పాపులర్ అప్పీల్, సారాంశం లేకుండా పాటలు రాయడానికి అతను సిద్ధంగా లేకపోవడమే ఇందుకు ఒక కారణం. యాదృచ్ఛికంగా, అతను ఎస్.డి బర్మన్‌ను కలిశాడు. బర్మన్ సాహిర్ కు ఒక ట్యూన్ ఇచ్చాడు. ఇప్పటికీ ప్రసిద్ధి చెందిన 'తండి హవాయెన్' (నవ్ జవాన్ 1951) అనే పాటను రాశాడు సాహిర్. బర్మన్, సాహిర్ సాహిత్యాన్ని ఇష్టపడ్డాడు. వీరిద్దరి జోడి ప్రజల హృదయాల్లో నాటుకు పోయే, గుర్తుండిపోయే పాటలను అందించారు. సాహిర్ సంగీతకారులు రవి, రోషన్, ఖయ్యాం, దత్తా నాయక్, లక్ష్మీకాంత్-ప్యారేలాల్, బల్‌దేవ్ రాజ్ చోప్రా తో కూడ పని చేశాడు.

సాహిర్ కవితా విస్తీర్ణం, మూలాంశాల పరిధి కూడా సాటిలేనిది. అతను రాజకీయ, శృంగార, మానసిక, ప్రకృతి



కవిత్వం, విప్లవ కవిత్వం రాశాడు. ఇందులో రైతుల, కార్మికుల తిరుగుబాటు మన దృష్టిని ఆకర్షిస్తుంది. అతని గేయాలలో తన వ్యక్తిగత అనుభవాలు పరిశీలనల ప్రత్యేక దృశ్యాలు ఉన్నాయి.

అప్పుల బాధతో నలిగిన రైతు, వేరొకరి యుద్ధానికి వెళ్లిన సైనికుడు, తన శరీరాన్ని బలవంతంగా అమ్ముకోవలసి వచ్చిన స్త్రీ, నిరుద్యోగంతో నిరాశ చెందిన యువత, వీధిలో నివసిస్తున్న కుటుంబం సాహిర్ హృదయానికి దగ్గరగా ఉన్నాయి.

భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ప్యాసా సినిమా (1957) లోని సాహిర్ గేయం, "యే దునియ అగర్ మిల్ భి జాయె' / 'యె కుచె, యె నీలం ఘర్ దిల్ కశికె, యె లుటతె హువే కార్వ జిందగి కె, కహ హై, కహ హై ముహఫిజ్ ఖుదా కె, జిన్ నాజ్ హై హింద్ పర్ వో కహ హై" కదిలించిందని చెప్పారు.

సాహిర్ తన సమకాలీనుల కన్నా భిన్నమైన రచనలు చేశాడు. అతని కవితలు, సినీ గేయాలు ప్రత్యకంగా ఉండేవి. అతడు సాధారణంగా ఉర్దూ షాయర్లు సజించే ఖుదా (దేవుడు), హుస్న్ (సౌందర్యం, జామ్ (వైన్) ను స్తుతించలేదు. అతను సమాజంలో క్షీణిస్తున్న విలువల గురించి చేదు-నిజాలతో సున్నితమైన సాహిత్యాన్ని రాశాడు. యుద్ధం, రాజకీయాల తెలివిలేనితనం, ప్రేమపై వినియోగదారుల ఆధిపత్యం వంటివాటితో అతని ప్రేమ పాటలు, దు:ఖంతో నిండి ఉన్నాయి. ప్రేమ కంటే ముఖ్యమైన, చురుకైన భావనలు కూడా ఉన్నాయని అతని రచనలు వ్యక్తం చేస్తున్నాయి.

సాహిర్ లెక్కలేనన్ని హిట్ పాటలు రాశాడు. "సాథీ హాత్ బడాన (నయా దౌర్ 1957), ఔరత్ నే జనం దియా మర్దో కో' (సాధన 1958), తు హిందు బనేగ న ముసల్మాన్ బనేగా (ధూల్ కా ఫూల్ 1959), ఖవ్వాలి సాంగ్ ' యే ఇష్క్ ఇష్క్ హై' బరసాత్ కీ రాత్ 1960),'తుం అగర్ సాథ్ దేనె క వాదా కరో' (హమ్రాజ్ 1967),మై పల్ దో పల్ కా షాయర్ హూ" (కభీ కభీ 1976).. వంటివి వాటిలో కొన్ని.

ఫిల్మ్ ఫేర్ అవార్డ్ గెలుచుకున్న పాటలు- "జో వాదా కీయా వో నిభాన పడేగా" (తాజ్ మహల్ 1960), కభీ కభీ మేరే దిల్ మే' (కభి కభి 1977).

జీవితం లో చిన్న మలుపు:

1949లో సాహిర్ లుధియాన్వీ లాహోర్‌లో వున్నప్పుడు జరిగిన ఒక సమావేశంలో "అవాజ్-ఎ-ఆడమ్" (ది వాయిస్ ఆఫ్ మ్యాన్) కవితను చదివాడు. అందులో 'హమ్ భీ దేఖేంగే' అనేది చిరస్మరణీయమైన పదబంధంగా జనాల నోట్లో నానసాగింది. కమ్యూనిజం ఎర్రజెండా ఎత్తుగా ఎగురుతుందని, రెచ్చగొట్టే విధంగా ఉందని పాకిస్థాన్ ప్రభుత్వం భావించింది. సోవియట్ కమ్యూనిజాన్ని అరికట్టడానికి పాశ్చాత్య ప్రయత్నాలలో పాకిస్తాన్ ముందు వరుసలో ఉండాలని నిర్ణయించుకుంది. కమ్యూనిజం వ్యతిరేక విధానంలో అమెరికాకు బలమైన మిత్రపక్షంగా ఉండగలదని ఒప్పించేందుకు పాకిస్థాన్ తీవ్రంగా ప్రయత్నించింది.. దక్షిణాసియాలోనే కాకుండా మధ్యప్రాచ్యంలో కూడా పశ్చిమ దేశాలకు తమను తాము విశ్వసనీయ మిత్రదేశంగా అభివర్ణించుకోవాలని పాకిస్థాన్ కోరుకుంది.

కవిత చదివిన తర్వాత, సాహిర్‌ను నిఘా సంస్థలు బెదిరించ సాగాయి. అప్పుడే అతను భారతదేశానికి వలస వెళ్ళాడు. తత్ఫలితంగా, 'హమ్ భీ దేఖేంగే' అనే పదబంధం సాహిర్ పాకిస్తాన్‌కు వీడ్కోలు పలికింది.

ఈ కవిత నుంచి కొన్ని పాదాలు, వాటికి ఇంగ్లీష్ అనువాదం.

దబేగి కబ్ తలక్ ఆవాజ్-ఎ-ఆదమ్ హమ్ భి దెఖెంగే/రుకేంగే కబ్ తలక్ జజ్బాత్-ఎ-బర్హమ్ హమ్ భి దేఖేంగే/...../కరోగె కబ్ తలక్ నావక్ ఫరాహమ్ హమ్ భి దేఖేంగే/కహాన్ తక్ హై తుమ్హారే జుల్మ్ మే దమ్ హమ్ భి దెఖెంగే/ యే హంగామ్ -ఎ-విదా-ఎ-షబ్ హై ఏ జుల్మత్ కె ఫర్జందో/

సహర్ కె దోష్ పర్ గుల్ నార్ పర్చమ్ హమ్ భి దేఖేంగే/ తుమే భి దేఖ్నా హెూగ యే ఆలమ్ హమ్ భి దేఖెంగే.

(Till when can the voice of Adam be suppressed? We too shall see /Till when can angry emotions be controlled? We too shall see....../ sons of darkness this is the for departure/

We too shall see the morning wear the flag of red colour/You too will have see this clamour, and we too shall see. (English translation by Raza Naeem President of the Progressive Writers Association, Lahore-Pakistan.

లూథియానాలో ఉన్న రోజుల్లోనే సాహిర్‌లో రాజకీయ స్పృహ మేల్కొలపడం ప్రారంభమైంది. అతను కమ్యూనిస్ట్ ఉద్యమం వైపు ఆకర్షితుడయ్యాడు. బి.ఎ. చివరి సంవత్సరంలో (ఫైనల్ లో) ఉండగా అతని క్లాస్‌మేట్ అషెర్‌కౌర్‌తో ప్రేమలో పడ్డాడు. కాలేజీ నుంచి బహిష్కరించబడి, బి.ఏ చేయలేకపోయాడు. కళాశాలను విడిచిపెట్టిన తర్వాత సాహిర్ లాహోర్‌కు వెళ్లి దయాల్ సింగ్ కాలేజీలో చేరాడు. సాహిర్ రాజకీయ కార్యకలాపాల కారణంగా అతను అక్కడ నుండి కూడా బహిష్కరించబడ్డాడు. కానీ పరిస్థితులు అతన్ని రొమాంటిక్ కవిగా మార్చాయి.

ఫైజ్ అహ్మద్ ఫైజ్ సాహిర్ నుండి 'హమ్ భీ దేఖేంగే' అనే పదబంధం అరువు తీసుకున్నాడు. అతడు మరో విధంగా రాశాడు. 'హమ్ దేఖెంగే' 1979 లో పాకిస్థాన్ అధ్యక్షుడు జియా ఉర్ రహమాన్ నియంతత్వానికి వ్యతిరేకంగా రాశాడు. ఇండియాలో బాగా పేరు తెచ్చింది ఫైజ్ కవిత. JNU విద్యార్థుల నిరసన సభలలో తారస్థాయికి చేరింది.

ప్రేమ బంధం:

సాహిర్ లూధియాన్వి, అమ్రితా ప్రీతం మధ్య బ్రిటిష్ ఇండియాలో ఉన్నప్పుడే ప్రేమ బంధం ఏర్పడింది. స్వతంత్ర భారత దేశంలో కొచ్చాక కూడా వీరిద్దరు కలుసుకొంటూండేవారు. కాని అది ఫలించని మూగ ప్రేమ. గంటల తరబడి అమ్రితా ఇంట్లో ఓ గదిలో కూర్చొని సాహిర్ సిగరేట్లు కాలుస్తూండే వాడు. అమ్రితా అతనికెదురుగా కుర్చీలో కూర్చొని ఉండేది. చైన్ స్మోకర్. కాని సిగరేట్లు పూర్తిగా కాల్చకుండా సగానికి పైగా సిగరేట్లు ఆష్ ట్రేలో వదిలేసేవాడు. అతడు వెళ్లిపోయాక వాటిని అమ్రితా తిరిగి కాలుస్తూ అతని చేతి వేళ్ల స్పర్శ అనుభవిస్తూండేది. అలా అమ్రితకు సిగరేట్లు కాల్చే అలవాటైంది! సినీ రంగంలో నేపథ్య గాయిక, నటిమణి అయిన సుధ మల్‌హోత్రతో కూడా ప్రేమ వ్యవహారం నడిపాడు. కాని అది కూడ భగ్న ప్రేమగా చరిత్ర పుటలలోకెళ్లిపోయింది.

సాహిర్ తల్లిచాటు బిడ్డ. ప్రతి విషయం తన తల్లితో చెప్పుకొంటూండేవాడు. చివరికి వయోజన దశలోకి వచ్చిన అదే వరుస. కవి సమ్మేళనాలకు వెళ్లినా తల్లి తనతో ఉండాల్సిందే! సాహిర్ తన జీవితంలో జీవితాంతం ప్రేమించిన మహిళ, తన తల్లియే.

బొంబాయిలో సాహిర్ అక్టోబర్ 25, 1980లో తీవ్ర గుండెపోటుతో చివరి శ్వాస వదిలాడు. సాహిర్ లూధియాన్వి ఉర్దూ సాహిత్యంలో ధృవ తారగా వెలుగుతూనే ఉన్నాడు.

విత్తన పితామహుడు

అందరూ ఆకాశం పైకి నడిచారు
అతడు నేల కిందికి నడిచాడు
నేలలో మొలకెత్తే సుగుణానికి నలుగులద్దాడు

ఎన్ని కలలు గెలిచినా
ఆకలి కలను గెలవడం అద్భుత విజయం
ఎన్ని వెలుగుల్ని నిలబెట్టినా
బతుకు వెలుగు పూయడం సంతోషం
ఎన్ని కాలాలు నడిచినా
సేద్యపు కాలాన్ని నడిపియ్యటం ఈ శతాబ్దపు వికాసము

అతను వెళ్ళిపోయాడు
అనేక వంగడాలుగా నిలిచిపోయాడు
దేశం కన్నీళ్లు తుడ్వడానికి అనేక పరిశోధనలై
ప్రవహించాడు కరువుకు మరణ శాసనం రాసిన హరిత
విప్లవ పితామహుడు

కొత్త కొత్త దారుల్లో కొత్త కొత్త విత్తనాలు
అనేక నీడల సమూహం
పొలాలలో పరిశోధనలకై పరితపించాడు
సేద్యపు పరిమళాలతో పూదోట
వ్యవసాయ విప్లవానికి ఆది

గుప్పెడు గింజలకు చేతులను చాచనీయలే
అనేక దిగుబడులకు నారుపోసాడు
రణం చేశాడు యుద్ధం చేశాడు
మొక్క కోసం జీవ పరిణామం కోసం

పర్యావరణ హితం కోసం సమరం చేశాడు
అతను పొలం బడిలో చదువుకున్నాడు
ఉద్యోగాల ఉజ్వల భవిష్యత్ తలుపుతట్టినా



వ్యవసాయ ఉద్యోగమే చాలనుకున్నాడు
పురుగులా
మొక్కను తిని బతుకాలనుకోలే
మొక్కై నేలమీద చిగురించాలనుకున్నడు
కనీస మద్దతు ధరకై కలకన్నాడు

రాత్రి అయిందని నిద్రించలేదు
పగలు అయిందని సేద తీరలేదు
నిరంతరం తపన తపన తపన
ఆకలికి చరమగీతం పాడాలనేదే అతని తపన ...
రైతు పంటకు తండ్రి
స్వామినాథన్ విత్తనానికీ పితామహుడు

పంటకంకుల కన్నందుకు
పొలము తల్లి సంతోష పడ్డది
స్వామినాథన్ ను కన్నందుకు
భారత దేశం గర్విస్తున్నది
ఎం.ఎస్ .స్వామినాథన్ స్మృతిలో

- వనపట్ల సుబ్బయ్య, 9492765358

సమ్మోహం!



సుందరమైన నీ మేధో సంధ్యలో
సంపూర్ణ వికాసానికై సంగమిస్తున్న
రెండు రంగుల చంద్రకాంతనౌతాను
వెల్లువైన నీ జ్ఞాన వెన్నెలలో
శశాంక కలయికకై కాంక్షిస్తున్న
కొలనులో కనబడని కలువనౌతాను

పుప్పొడై ప్రకాశిస్తున్న నీ పసిడి ప్రతిభలో
పర పరాగ సంపర్కానికై పరితపిస్తున్న
బిడియం లేని బీర పువ్వునౌతాను

ఆర్ద్రతే ఆరుణమైన నీ కరుణాకాశంలో
వర్ణాల వంపుకై నీరెండతో రమిస్తున్న
నిలకడ లేని నీటి బిందువునౌతాను
పొగమంచై ముంచెత్తిన నీ ముగ్ధ మోహంలో
మొదటి ముద్దుకై మధన పడుతున్న
తడి ఆరని తరుల పెదవినౌతాను
ఔను నిన్ను మోహిస్తున్నాను

- మాలతి పల్లా

సాహితీ వార్తలు

రొట్టమాకురేవు కవిత్వ అవార్డుసభ -2023

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అక్టోబర్ 15 ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు, రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్, హైదరాబాద్‌లో జరుగుతుంది. ఈ సభలో షేక్ మహమ్మద్ మియా స్మారక అవార్డు (ప్రసేన్/ ఎవరికి వర్తిస్తే వారికి...), పురిటిపాటి రామిరెడ్డి స్మారక అవార్డు (పెనుగొండ సరసిజ/ ఇక మారాల్సింది నువ్వే), కె.ఎల్ నర్సింహారావు స్మారక అవార్డు (తెలుగు వెంకటేష్/ తూనీగతో సాయంకాలం, సుంకర గోపాలయ్య/ మా నాయిన పాట) అందుకోనున్నారు. సభలో అతిథులుగా కె. శివారెడ్డి, గోరటి వెంకన్న, జూలూరు గౌరీశంకర్, మామిడి హరికృష్ణ, జి. లక్ష్మీనరసయ్య పాల్గొంటారు.

- కవియాకూబ్, శిలాలోలిత

'పిడికెడు మట్టి' నవల ఆవిష్కరణ

సృజన సాహితీ నల్లగొండ ఆధ్వర్యంలో బండారు శంకర్ రచించిన పిడికెడు మట్టి నవల ఆవిష్కరణ అక్టోబర్ 15వ తేదీన నల్లగొండలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని సజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ తెలిపారు. డాక్టర్ బెల్లి యాదయ్య అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో గింజల నర్సింహారెడ్డి, అంపశయ్య నవీన్, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, మునాసు వెంకట్, కదిరే కృష్ణ, కార్టూనిస్ట్ శంకర్, వేనేపల్లి పాండురంగారావు, బండారు దానయ్య కవి తదితరులు పాల్గొంటారు.

కోపూరి శ్రీనివాస్ స్మారక పోస్ట్ కార్డు కథలపోటీ

రమ్యభారతి పత్రిక ఆధ్వర్యంలో కోపూరి శ్రీనివాస్ స్మారక పోస్ట్ కార్డు కథల పోటీలు నిర్వహిస్తున్నది. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా 1000/-, 800/-, 500/- లతో పాటు ప్రోత్సహక బహుమతులుగా 2 కథలకి ఒకొక్కటి 200/- చొప్పున ఇవ్వబడతాయి. సామాజిక స్పృహ కలిగిన ఏ అంశంమీదైనా కథలు పోస్ట్ కార్డు పై మాత్రమే రాసి పంపాలి. ఏ ప్రాంతంలోఉన్న తెలుగు రచయితలైనా ఒక రచయిత మూడు కథలు వరకు పంపవచ్చు. రచయితలు తమ కథలను అక్టోబర్ 31వ తేదిలోగా 'రమ్యభారతి' పోస్ట్ పోస్ట్ బాక్స్ నెంబర్.5, విజయవాడ-520001 చిరునామాకు పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలి.

- చలపాక ప్రకాష్, సంపాదకుడు

గద్దర్ స్ఫూర్తి సంచిక ఆవిష్కరణ

అంబేడ్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 10 వ తేది మంగళవారం సాయంత్రం 5గం. లకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 'బహుజన కెరటాలు గద్దర్ స్ఫూర్తి సంచిక' ఆవిష్కరణ సభ జరుగుతుంది . అంబేడ్కర్ ఆడిటోరియంలో జరిగే ఈ సభలో గోరటి వెంకన్న, లెల్లే సురేశ్, కోయి కోటేశ్వరరావు, జిలకర శ్రీనివాస్, పసునూరి రవీందర్, ఆచార్య లక్ష్మీనారాయణ, ఆచార్య భంగ్య భూక్య, ఆచార్య శ్రీపతి రాముడు, డా కె. వై. రత్నం, పల్నాటి శ్రీరాములు, ఆచార్య సునీత రాణి తదితరులు పాల్గొంటారు.

'మనుషులమై బ్రతకాలి' ఆవిష్కరణ

డా॥ కె. దివాకరాచారి కవితా సంపుటి 'మనుషులమై బ్రతకాలి' ఆవిష్కరణ సభ అక్టోబర్ 15వ తేదీ ఉదయం 10 గంటలకు బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని షోయబ్ హాల్‌లో జరుగుతుంది. సభకు కె. ఆనందాచారి అధ్యక్షత వహిస్తారు. కె.శివారెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. సబలో డా॥ పి.జ్యోతి, తంగిరాల చక్రవర్తి, అనంతోజు మోహనకష్ణ, గుడిపాటి ప్రసంగిస్తారు.

- పాలపిట్ట బుక్స్

'రాళ్లూ చిగురిస్తాయి' ఆవిష్కరణ సభ

పొత్తూరి సుబ్బారావు రచించిన 'రాళ్లూ చిగురిస్తాయి' కవితాసంపుటి ఆవిష్కరణ సభ ఈ నెల 20 తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ త్యాగరాయ గానసభ కళాసుబ్బారావు కళావేదికలో జరుగుతుంది. ఇందులో డా॥కె.వి.రమణాచారి, బైస దేవదాసు, వి.ఎస్.జనార్ధన మూర్తి, డా॥వై.రామకృష్ణారావు, కొసరాజు సామ్రాజ్యం, పెద్దూరి వెంకటదాసు పాల్గొంటారు. ఈ సభలోనే 'దసరా సరదాలు' కవి సమ్మేళనం జరుగుతుంది.

'స్వయం సిద్ధ' సమాలోచన సదస్సు - 2023

ఈ నెల 16వ తేదీ రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు 'స్వయం సిద్ధ' సమాలోచన సదస్సు రెండు సెషన్లుగా జరుగుతుంది. ఈ సదస్సులో మామిడి హరికృష్ణ, విజయ భండారు, ఓల్గా, కొండెపూడి నిర్మల, కవిత పులి, సుల్తాన షాహీన్, పి.జ్యోతి, డా॥భారతి, డా॥గోగు శ్యామల, మానస ఎండ్లూరి పాల్గొంటారు.

రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కారం- 2023

రంగినేని ట్రస్టు అధ్యక్షులు రంగినేని మోహన్‌రావు 'రంగినేని ఎల్లమ్మ సాహితీ పురస్కారం ఎంపిక కోసం 2021, 2022, 2023 సంవత్సరాలలో ప్రచురించబడిన తెలుగు కవితా సంపుటాలు 5 ప్రతులను ఈ సంవత్సరం నవంబర్ 15వ తేదీ లోపు అందేట్లు పంపవలసిందిగా కోరుతున్నారు. విజేతలకు అవార్డు కింద 25000/- నగదు, జ్ఞాపిక, పురస్కార పత్రం అందజేస్తారు. రంగినేని ట్రస్టు, సిరిసిల్లలోనిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో పురస్కారాన్ని అందజేస్తారు. కవితా సంపుటాలను పంపవలసిన చిరునామా : అధ్యక్షులు, రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కారం - 2023, రంగినేని సుజాతా మోహనరావు ఎడ్యుకేషన్, చారిటబుల్ ట్రస్టు, బాలాజీ నగర్, సిరిసిల్ల - 505301, రాజన్న సిరిసిల్ల జిల్లా.

- రంగినేని మోహనరావు

నిప్పు

గొంగళి పురుగు
దుర్భేద్య పర్యవేక్షణ తో వుంటుంది
దానికేం భయం
అవి పాకినంత మేర
దురదనో, అసహ్యాన్నో
కలిగిస్తుంటాయి
తన రక్షణకు
ఆయుధ కవాతుల తో
ముళ్ళ కంచెలు నిర్మించుకుంటారు
భయస్తులు
కాపలా వున్నంత కాలం
తమ రాజ్యాన్ని స్థాపించుకుంటారు

బాదితుల కవాతులోని
ఏ కొందరి చేతనైనా నిజాయితీ
అనే నిప్పును
దురలవాటైనా సిగరేటు
తాగించడం, ముట్టించడం
అలవాటుగా, హాబీగా మార్చాలి
కాపలావున్న గడ్డి వాముకు, ఆ
అలవాటు నుండే
ఉద్దేశం తో కాకపోయినా
నిద్ర పోతూనో
జోగుతూనో నిప్పును
జారవిడుస్తాడు

నిప్పు ప్రవహిస్తుంది
ఎగ బాగుతుంది
ప్రజాస్వామ్య వ్యవస్థలోని గొంగళి
పురుగు నియంతలు
సమూలం గా నిర్మూలి0చ
బడతారు

నిప్పును
ఎవరు కలిగి వున్నారనేదే
ముఖ్యం.

-హనీఫ్, 9247580946

పేదరికం తగ్గిందట!

మధ్యప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఓ ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ బీజేపీ హయాంలో గత ఐదు సంవత్సరాల కాలంలో దేశంలోని 13.5 కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని చెప్పుకొచ్చారు. ఇందులో వాస్తవం ఏ మాత్రం లేకపోయినా ఎన్నికలు సమీపిస్తున్న వేళ...పేదరిక నిర్మూలనలో తామే ఛాంపియన్లమని ప్రకటించుకునేందుకు బీజేపీ నేతలు తహతహలాడుతున్నారు. కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కూడా పేదరిక నిర్మూలనపై ఇలాంటి ప్రకటనలే చేసింది. యూపీఏ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో దేశంలోని 14 కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి విముక్తి పొందారని ఆ పార్టీ నేతలు గొప్పలు పోయారు. అయితే బీజేపీ, కాంగ్రెస్ నేతలు చేసిన ప్రకటనలు నేతి బీరకాయలో నెయ్యి చందమేనని వేరే చెప్పాల్సిన అవసరం లేదు.

కాకి లెక్కలు చెబుతున్న మోడీ ప్రభుత్వం

- దారిద్ర్య రేఖ అంచనాలే లోపభూయిష్టం ఎవరి గణాంకాలు వారివే



న్యూఢిల్లీ : స్వాతంత్ర్యానంతరం పేదరికాన్ని అధికారికంగా అంచనా వేసిన సందర్భాలు చాలా తక్కువ. 2021 తర్వాత పేదరికంపై మన దేశంలో ఎలాంటి అంచనాలు వేయలేదు. పేదరికం నిర్వచనంలో, దాని కొలమానంలో కాలానుగుణంగా అనేక మార్పులు చేశారు. దీంతో గత ప్రభుత్వాలతో పోల్చి పేదరికాన్ని అంచనా వేయడం కష్టమవుతోంది.

కేలరీల ఆధారంగా...

1962లో ప్రభుత్వ కార్యాచరణ బృందం దారిద్ర్య రేఖను నిర్ణయించేందుకు తొలి ప్రయత్నం చేసింది. అందుకోసం సమతుల ఆహారంపై భారత వ్యవసాయ పరిశోధనా మండలి చేసిన సిఫార్సులను పరిగణనలోకి తీసుకుంది. తొలి దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాలలో నెలకు రూ.20గా, పట్టణ ప్రాంతాలలో రూ.25గా నిర్ణయించింది. దీనిని ప్రభుత్వం అధికారికంగా కాకపోయినా విస్తృతంగానే ఉపయోగించుకుంది. 1971లో ఆర్థికవేత్తలు వీఎస్ దండేకర్, ఎన్.రథ్ స్వతంత్రంగా దారిద్ర్య రేఖపై అధ్యయనం జరిపారు. రోజుకు కనీసం 2,250 కేలరీల శక్తి పొందేందుకు అయ్యే కనీస వ్యయాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. ఆ తర్వాత భవిష్యత్తులో వేసిన దారిద్ర్య రేఖ అంచనాలకు అదే ప్రాతిపదిక అయింది. ఆ ఇరువురు ఆర్థికవేత్తలు దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాలలో రూ.15గా, పట్టణ ప్రాంతాలలో రూ.22.5గా నిర్ణయించారు. 1979లో వైకే అలఘ్ నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ దారిద్ర్య రేఖను నిర్ణయించిన తర్వాత మన దేశంలో అధికారికంగా పేదరికంతో జీవిస్తున్న వారి సంఖ్యను లెక్కించడం ప్రారంభమైంది. వయసు, లింగం, వృత్తి ఆధారంగా సగటు కేలరీల అలవెన్సులను ఉపయోగించి రోజుకు కనీస కేలరీల అవసరాన్ని గ్రామీణ ప్రాంతాలలో 2,400గా, పట్టణ ప్రాంతాలలో 2,100గా నిర్ణయించారు.

ఆహార, ఆహారేతర వ్యయాల ఆధారంగా... 2014లో రంగరాజన్ కమిటీ టెండుల్కర్ నిర్ణయించిన దారిద్ర్య రేఖను సవరించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వినియోగ వ్యయాన్ని వేరు చేసింది. సిఫార్సు చేసిన కేలరీలు, ప్రొటీన్, ఫ్యాట్‌ను అందించే ఆహార పదార్థాలతో పాటు బట్టలు, విద్య, ఆరోగ్యం, నివాస గృహం, రవాణా వంటి ఆహారేతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంది. 2011-12 ధరలను బట్టి దినసరి తలసరి వ్యయాన్ని గ్రామీణ ప్రాంతాలలో రూ.32, పట్టణ ప్రాంతాలలో రూ.47గా నిర్ధారించారు.

పరిమితం...పరస్పర విరుద్ధం

2010లో ఐరాస అభివృద్ధి కార్యక్రమం, ఆక్స్‌ఫర్డ్ సంస్థ కలిసి వివిధ కోణాలతో కూడిన దారిద్ర్య రేఖను (ఎంపీఐ) నిర్ణయించాయి. దీనిని 2021లో కొన్ని సవరణలతో మన దేశం అమలు చేయడం మొదలు పెట్టింది. ప్రస్తుతం బహుళ కోణాలతో కూడిన దారిద్ర్య రేఖను ప్రతి ఐదు సంవత్స రాలకు ఒకసారి సేకరించే జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఆధా రంగా నిటి ఆయోగ్ అంచనా వేస్తోంది. పేదరికాన్ని అంచనా వేసేందుకు వేర్వేరు పద్ధతులు అనుసరిస్తున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న సమాచారం పరిమితంగా ఉండడమే కాకుండా పరస్పర విరుద్ధంగా కూడా ఉంటోంది. ఉదాహరణకు నిటి ఆయోగ్ ఎంపీఐ ప్రకారం 2004-05లో దేశ జనాభాలో 53.7శాతం పేదలే. అయితే అంతర్జాతీయ ఎంపీఐ మాత్రం ఈ సంఖ్యను 55.1%గా చూపింది. 2004-05 నుండి 2019-21 మధ్యకాలంలో దేశంలో 42 కోట్ల మంది పేదలు ఉన్నారని జాతీయ ఎంపీఐ చెబుతుంటే 41.5 కోట్ల మంది ఉన్నారని అంతర్జాతీయ ఎంపీఐ అంటోంది. టెండుల్కర్ నిపుణుల బృందం అంచనా ప్రకారం 2004-05 నుండి 2011-12 వరకూ దేశంలో 13.8 కోట్ల మందిని పేదరికం నుండి బయటపడేశారు.

2019-21 సమాచారం ప్రకారం దేశంలోని పేదలలో అత్యధికులు బీహార్ వాసులే. అక్కడి జనాభాలో 34శాతం మంది పేదరికంలో జీవిస్తున్నారు. అయితే ఇప్పుడు 23 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని జనాభాలో పేదల సంఖ్య 10శాతం కంటే తక్కువేనని ప్రభుత్వం చెబుతోంది. 2015-16 నుండి 2019-21 మధ్య కాలంలో బీహార్‌లో పేదరికం 18 శాతం పాయింట్లు తగ్గిందట. దేశంలో వెనుకబడిన రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిసాలో కూడా పేదరికం గణనీయంగా తగ్గిందని ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతోంది. అయితే నిటి ఆయోగ్ ఎంపీఐ, అంతర్జాతీయ ఎంపీఐ మధ్య పేదరిక రేట్లలో తేడాలు ఉన్నాయి. ఎందుకంటే వాటిలో దారిద్ర్య రేఖను లెక్కించే పద్ధతులు వేర్వేరుగా ఉంటాయి. అనేక రాష్ట్రాలలో జాతీయ ఎంపీఐ కంటే అంతర్జాతీయ ఎంపీఐ సుమారు రెండు శాతం పాయింట్లు ఎక్కువగా ఉంది. ఒడిసాలో అయితే ఈ వ్యత్యాసం ఐదు శాతం, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్‌లో మూడు శాతం పాయింట్లుగా నమోదైంది.

ధరల ప్రాతిపదికన...

ల1973-74 ధరల ఆధారంగా దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాలలో రూ.49.09గా, పట్టణ ప్రాంతాలలో రూ.56.64గా నిర్ణయించడం జరిగింది. 1993లో ఏర్పడిన డీటీ లక్డావాలా నిపుణుల బృందం దారిద్ర్య రేఖను పునర్నిర్వచించలేదు. అయితే ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రేఖను ఏర్పాటు చేసింది. కనీస కేలరీల నిబంధనను తొలగించాలని 2009లో టెండుల్కర్ నిపుణుల బృందం సిఫార్సు చేసింది. పౌష్టికాహార ప్రయోజనాలు, ఆరోగ్యం-విద్యపై ప్రైవేటు వ్యయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంది. సమాచార సేకరణలో కచ్చితమైన పద్ధతులను పాటించింది. రోజుకు కనీస వ్యయంగా ఒక్కో వ్యక్తికి గ్రామీణ ప్రాంతాలలో రూ.26, పట్టణ ప్రాంతాలలో రూ.32గా దారిద్ర్య రేఖను నిర్ణయించింది.

దారిద్ర్య రేఖను నిర్ణయిస్తున్న విధానాలపై అనేక విమర్శలు వచ్చాయి. కేలరీల వినియోగాన్ని ప్రాతిపదికగా తీసుకొని కనీస జీవన ప్రమాణాన్ని అంచనా వేయడం సరికాదన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఖర్చుకు సంబంధించి అనేక కుటుంబాలు దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నప్పటికీ

లోపభూయిష్ట విధానాలు

కనీస కేలరీల అవసరాలు నెరవేర్చలేకపోతున్నాయి. కాబట్టి కేలరీల ఆధారిత దారిద్ర్య రేఖ ప్రాంతీయ వైరుధ్యాలను పరిగణనలోకి తీసుకోవడంలో విఫలమవడమే కాకుండా పేదరికం, దాని ప్రభావాలకు సంబంధించిన వివిధ కోణాలను స్పృశించలేకపోయిందని పలువురు అభిప్రాయపడ్డారు.





గుజరాత్‌లో పెరుగుతున్న గరీబీ

బీపీఎల్ కార్డులు వాడుతున్న కుటుంబాల సంఖ్య పైపైకి

- జాబితాలో 31 లక్షల కుటుంబాలు
- సామాజిక, ఆర్థికవేత్తల ఆందోళన
- ప్రధాని మోడీ స్వంత రాష్ట్రంలో ఇదీ పరిస్థితి

గాంధీనగర్ : ప్రధాని మోడీ స్వంత రాష్ట్రం గుజరాత్‌లో పేదరికం పెరిగిపోతున్నది. అక్కడ బీపీఎల్ కార్డులు వాడుతున్న కుటుంబాల సంఖ్య అధికమవుతున్నది.

గుజరాత్ రాష్ట్ర జనాభాలో దాదాపు మూడో వంతు మంది అంటే 31 లక్షల కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువ(బీపీఎల్)న ఉన్నాయి. దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ. 816గా లేదా రోజుకు రూ.32గా, పట్టణ ప్రాంతాల్లో నెలకు రూ. 1000గా లేదా రోజుకు రూ.26గా అంచనా వేసి లెక్కగట్టారు. రాష్ట్రంలో పేదరికం పరిస్థితులపై సాక్షాత్తూ గుజరాత్ సర్కారు ఆ రాష్ట్ర అసెంబ్లీలో వెల్లడించింది.రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే తుషార్ చౌదరీ గతనెల 14న అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బచుభాయ్ మగన్‌భాయ్ ఖాబడ్ సమాధానాన్ని వెల్లడించారు.

రాష్ట్ర మంత్రి తెలిపిన సమాధానం ప్రకారం.. గుజరాత్‌లో మొత్తం 31,61,310 బీపీఎల్ కుటుంబాలను గుర్తించారు. ఇందులో 16,28,744 కుటుంబాలు తీవ్ర పేదరికంలో ఉండగా, 15,32,566 కుటుంబాలు పేదరికంలో ఉన్నాయి. 2020-21లో 1047 కుటుంబాలు బీపీఎల్‌లోకి వెళ్లిపోయాయి. 2021-22లో కొత్త బీపీఎల్ కుటుంబాల సంఖ్య 1751గా, 2022-23లో 303గా ఉన్నాయి. అంటే ఒక్క మూడేండ్లలోనే పేద కుటుంబాల సంఖ్య 3101కి పెరిగింది. అహ్మదాబాద్ కేంద్రంగా పని చేసే ఆర్థికవేత్త హేమంత్ కుమార్ షా మాట్లాడుతూ.. "31.64 లక్షల పేద కుటుంబాల్లో ఒక కుటుంబంలో సగటున ఆరుగురు సభ్యులనుకుంటే, బీపీఎల్ జనాభా 1.89 కోట్లుగా ఉంటుంది. అంటే మూడో వంతు జనాభా పేదరికంలో ఉన్నారు" అని అన్నారు.

ఈ సంఖ్య రాష్ట్ర జనాభాలో మూడో వంతు
తీవ్ర పేదరికంలో 16.28 లక్షల కుటుంబాలు

బనాస్కాంతా జిల్లాలో అత్యధికం

బనాస్కాంతా జిల్లాలో అత్యధికంగా 2,37,078 కుటుంబాలు పేదరికంలో ఉన్నాయి. రెండో స్థానంలో దహోద్ జిల్లా 2,25,520 బీపీఎల్ కుటుంబాలను కలిగి ఉన్నది. పోర్‌బందర్‌లో అత్యల్పంగా 21,065 కుటుంబాలు బీపీఎల్ జాబితాలో ఉన్నాయి. 'పని చేయని డబుల్ ఇంజిన్ సర్కారు'గుజరాత్ మోడల్ అని చెప్పుకొని బీజేపీ ప్రధాని అభ్యర్థిగా మోడీ నిలిచి

2014 ఎన్నికల్లో గెలిచారనీ, అయితే రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉన్నాయని సామాజిక కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు అంటున్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో.. రెండు చోట్లా బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయనీ, పైగా ఇది ప్రధాని మోడీ స్వంత రాష్ట్రమే అయినా బీజేపీ చెప్పుకునే 'డబుల్ ఇంజిన్' సర్కారు ఇక్కడ పని చేయటం లేదనటానికి పేదరికంపై రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన గణాంకాలే నిదర్శనమని చెప్తున్నారు. దాదాపు 25 ఏండ్లకు పైగా గుజరాత్‌ను బీజేపీ పాలిస్తున్నదని వారు గుర్తు చేస్తున్నారు.



కర్నాటకలో బాణసంచా పేలి 13 మంది మృతి..

బెంగళూరు: కర్నా టకలో బాణసంచా పేలి ఏకంగా 13 మంది దుర్మ రణం చెందారు. బెంగ ళూరు నగర శివారు ప్రాం తంలో తమిళనాడు సరిహ ద్దుకు సమీపంలో ఉన్న ఆనేకల్ తాలూకా అత్తిబెలెలో శనివారం ఈ దారుణం జరిగింది. అక్కడి నవీన్ గోడౌన్‌కు తమిళనాడు శివకాశి నుంచి నవిన్ గోడౌన్‌కు బాణసంచా లోడు వచ్చింది. లోడు వాహనాల నుంచి దించుతుండగా అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో నాలుగు దుకాణాలు, ఒక మినీ కంటైనర్, రెండు పికప్ వాహనాలు కాలిపోయాయి. క్షణాల్లో వ్యాపించిన మంటల్లో చిక్కుకుని షాపు యజమానితో సహా మొత్తం 13మంది చనిపోయారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ప్రభుత్వఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే కర్నాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ ఆస్పత్రికి వెళ్లి..గాయపడ్డ బాధితులను పరామర్శించారు. వారి కి ప్రాణనష్టం జరగకుండా మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు.

ఆదిత్య ఎల్ 1 కోసం కీలక ఆపరేషన్ : ఇస్రో

బెంగళూరు : ఆదిత్య ఎల్1ను సరైన మార్గంలో ఉంచేందుకు కీలక ఆపరేషన్ నిర్వహించినట్టు ఇస్రో ఆదివారం ప్రకటించింది. స్పేస్ క్రాఫ్ట్‌లోని ఇంజన్లను 16 సెకన్ల పాటు మండించి ట్రాజెక్టరీ కరెక్షన్ మ్యాన్‌యూవర్ (టిసిఎం) ని నిర్వహించినటు తెలిపింది. సెప్టెంబర్ 19న ప్రదర్శించిన ట్రాన్స్-లాగ్రాంజియన్ పాయింట్ 1 ఇన్సర్షన్ (టిఎల్ 1) ట్రాక్ చేసిన తర్వాత దాని మార్గాన్ని సరిచేసేందుకు మాన్యువర్ అవసరమని భావించినట్టు ఇస్రో ఎక్స్ (ట్విటర్)లో పేర్కొంది.

ఎల్ 1 చుట్టూ ఉన్న హాలో కక్ష్యలో నౌకను ప్రవేశపెట్టేందుకు ఉద్దేశించిన మార్గంలో నౌకను ఉంచేందుకు టిసిఎం చేపట్టినట్లు తెలిపింది. ఆదిత్య ఎల్ 1 ముందుకు సాగుతోందని, మరికొన్ని రోజుల్లో మాగ్నెటో మీటర్ మళ్లీ ఆన్ చేయబడుతుందని ఇస్రో పోస్ట్ చేసింది. అంతరిక్ష నౌక ఆరోగ్యంగా ఉందని.. కీలక గమ్యస్థానానికి చేరుకుంటోందని పేర్కొంది.

సెప్టెంబర్ 2న ప్రయోగించిన ఆదిత్య ఎల్1 సూర్యుడికి, భూమికి మధ్య 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉండే ఎల్ 1 పాయింట్ వద్దకు వెళ్తోంది. ఇప్పటికే 9 లక్షల కిలోమీటర్ల వరకు ఉండే భూమి గురుత్వాకర్షణ శక్తిని నౌక తప్పించుకుని ముందుకెళ్లింది.

ఆదిత్య ఎల్ 1 సైంటిఫిక్ డేటాను సేకరించడం కూడా ప్రారంభించింది. ఎస్‌టిఇపిఎస్ (సుప్రా థర్మల్ , ఎనర్జిటిక్ పార్టికల్ స్పెక్ట్రోమీటర్) పరికరం యొక్క సెన్సార్‌లు భూమి నుంచి 50,000 కి.మీ కంటే ఎక్కువ దూరంలో ఉన్న సుప్రా-థర్మల్ మరియు ఎనర్జిటిక్ అయాన్‌లు మరియు ఎలక్ట్రాన్‌లను కొలవడం ప్రారంభించాయి. ఈ డేటా భూమిచుట్టూ ఉన్న కణాల ప్రవర్తనను విశ్లేషించడంలో సహాయ పడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

అంతర్జాతీయ సదస్సుకు మంత్రులు కేటీఆర్, నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అంతర్జాతీయ ఆహార భద్రత సదస్సుకు మంత్రులు కేటీఆర్, నిరంజన్‌రెడ్డికు ఆహ్వానం అందింది. ఈ నెల 24 నుంచి 26 వరకు అమెరికాలోని అయోవా రాష్ట్రం డెమోయిన్ నగరంలో జరగనున్న సదస్సుకు వెళ్లనున్నారు. ప్రపంచ దేశాల నుంచి 1200 మంది హాజరుకానున్నారు. ఆన్‌లైన్ మాధ్యమంలో భాగస్వాములు కానున్నారు. ఈనెల 22 నుంచి 29 వరకు మంత్రులు పర్యటించనున్నారు. ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, తెలంగాణ సీడ్స్ ఎండీ డాక్టర్ కేశవులు తదితరులు మంత్రులతోపాటు వెళ్లనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. పదేండ్ల తెలంగాణ వ్యవసాయరంగ ప్రగతి ప్రస్థానంపై మంత్రి కేటీఆర్ ప్రసంగించనున్నారు. 'వరల్డ్ ఫుడ్ ప్రైజ్ ఫౌండేషన్' అధ్యక్షుడు టెర్రీ బ్రాన్ స్టాడ్ వారిని ఆహ్వానించారు. ప్రపంచ హరితవిప్లవ పితామహుడు నార్మన్ బోర్లాగ్ పేరు మీద ప్రతి ఏటా సదస్సులు జరగనున్నాయి.

విశ్వనగరంగా హైదరాబాద్ : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వందేళ్ల ముందు చూపుతో ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల వల్ల హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అవతరించిందని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ట్విటర్ (ఎక్స్)లో వెల్లడించారు. హైదరాబాద్ రహదారి వ్యవస్థలో మార్పులు, మెట్రో రైలు, మౌలిక వసతుల కల్పన, ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం, హరితహారం.. ఇలా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాల వల్ల రాష్ట్రానికి గుండెకాయ లాంటి హైదరాబాద్ నగరం మునుపెన్నడూ చూడని అభివృద్ధి సాధించిందని సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.



15న చలో ఇందిరా పార్క్

ఆటో, క్యాబ్ మీటర్ చార్జీలను పెంచాలి

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఆటో, క్యాబ్ మీటర్ చార్జీలను ప్రభుత్వం పెంచకపోతే బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడిస్తామని తెలంగాణ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు బైరగోని రాజు గౌడ్ హెచ్చరించారు. హైదరాబాద్ దేశోద్ధారక భవన్‌లో ఆదివారం తెలంగాణ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ యూనియన్, తెలంగాణ సెక్యూర్ డ్రైవర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 15న చేపట్టనున్న చలో ఇందిరాపార్క్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగినా ఇప్పటివరకు ఆటో, క్యాబ్ మీటర్ చార్జీలు పెరగలేదని అన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వారి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని, లేకుంటే ఓటమి తప్పదని తెలిపారు. గ్రీన్ టాక్స్, క్యాటర్లి టాక్స్ పేరిట వసూలు చేయడం తక్షణమే ఆపాలని, 30 శాతం కమీషన్ నొక్కి డ్రైవర్లను లూటీ చేస్తున్న కార్పొరేట్ ఓలా, రాపిడో, ఉబర్ సంస్థలను తక్షణమే నిషేధించి, ప్రభుత్వమే ట్రావెలింగ్ యాప్‌ను ప్రవేశపెట్టాలని కోరారు. మినిమం కమీషన్‌తో డ్రైవర్లకు బుకింగ్ సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రధాన కార్యదర్శి బొంగు రవి గౌడ్ మాట్లాడుతూ పెరిగిన ఇంధన ధరలకు అనుగుణంగా వెంటనే ఐటీ సెక్టార్ క్యాబ్ చార్జీలు పెంచాలన్నారు. అర్హత కలిగిన ప్రతీ డ్రైవర్‌కు సబ్సిడీ వాహనాలు అందించి ఇల్లులేని పేద డ్రైవర్లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకొను సురేందర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మహేష్ ముదిరాజ్, వ్యవస్థాపక అధ్యక్షులు దుసారి రాజు గౌడ్, కోశాధికారి సిలివేరు నరసింహ, ప్రచార కమిటీ చైర్మెన్ పొడుగు శ్రీకాంత్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పెరుగు బిక్షం, కార్యవర్గ సభ్యులు కె.రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, కుమార్ యాదవ్, భారత్ ముదిరాజ్, అడ్వైసర్ డి.ఆర్. రాము తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి : ఓయూలో పా. సూరజ్ మండల్

నవతెలంగాణ-ఓయూ

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రొఫెసర్ సూరజ్ మండల్ (బీపీ మండల్ మనుమడు) డిమాండ్ చేశారు. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల న్యూ సెమినార్ హాల్లో 'చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓయూ తెలుగు



విభాగం హెడ్ ప్రొ.సి. కాశీం అధ్యక్షత వహించగా ప్రొ. సూరజ్ మండల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జనాభాలో 60 శాతం గల బీసీలకు చట్టసభల్లో వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ల ద్వారానే సామాజిక న్యాయం జరిగి అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ. ప్రభంజన్ యాదవ్, బీఎస్పీ రాష్ట్ర నాయకుడు కంచర్ల బద్రీ, రాములుగౌడ్, నరేందర్ గౌడ్, నాగేష్ ముదిరాజ్,డా.మేడి. రమణ, స్వరూప,అధ్యాపకులు,విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మణిపూర్ మంత్రి ఇంటి ఎదుట పేలుడు..

- సీఆర్పీఎఫ్ జవాన్, మహిళకు గాయాలు



ఇంఫాల్: బీజేపీ పాలిత మణిపూర్ లో హింసాత్మక సంఘటనలు ఇంకా కొనసాగుతున్నాయి. తాజాగా ఆ రాష్ట్ర మంత్రి ఇంటి బయట బాంబు పేలింది. ఈ సంఘటనలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) జవాన్, ఒక మహిళ గాయపడ్డారు. రాజధాని ఇంఫాల్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి పది గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై వచ్చాడు. బీజేపీ ఎమ్మెల్యే, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి యుమ్నం ఖేమ్‌చంద్ నివాసం వెలుపల గేటు వద్ద గ్రెనేడ్ వంటి బాంబు విసిరాడు. అది పేలడంతో అక్కడ సెక్యూరిటీగా ఉన్న సీఆర్పీఎఫ్ జవాన్, స్థానిక మహిళ గాయపడ్డారు కాగా, ఈ పేలుడు గురించి తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితిని సమీక్షించారు. మంత్రి ఇంటి బయట పేలుడు నేపథ్యంలో భద్రతను మరింత పెంచారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేసి నిందితుడ్ని పట్టుకుంటామని పోలీస్ అధికారి తెలిపారు.

విద్యార్థినుల వాష్‌రూంలో సీక్రెట్ కెమెరాలు

- ఐఐటీ-ఢిల్లీ ఫెస్ట్‌లో షాకింగ్ ఘటన

ఢిల్లీ: ఐఐటీ-ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఫెస్ట్‌లో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. విద్యార్థినుల వాష్ రూంలో రహస్య కెమెరాలు ఏర్పాటు చేసినట్టు బాధితులు ఫిర్యాదు చేశారు. ఫెస్ట్‌లో భాగంగా ఓ ఫ్యాషన్ షో నిర్వహించారు. ఇందులో పాల్గొనేందుకు వచ్చిన భారతి కళాశాల విద్యార్థినులు దుస్తులు మార్చుకునేందుకు వినియోగించిన వాష్‌రూంలో రహస్య కెమెరాలతో చిత్రీకరణ జరిగింది. ఈ మేరకు వారు ఫిర్యాదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఘటనాక్రమాన్ని వివరిస్తూ బాధితులు సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిపై తాము ఫిర్యాదు చేసినా ఐఐటీ-ఢిల్లీ యాజమాన్యం పట్టించుకోలేదని విచారం వ్యక్తం చేశారు. కాగా, ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఓ కాంట్రాక్ట్ స్వీపర్‌ను (20) అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

ఏడాదికి రెండుసార్లు పరీక్షలు తప్పనిసరి కాదు

- 10, 12వ తరగతి బోర్డు పరీక్షలపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ : ఏడాదికి రెండుసార్లు 10, 12వ తరగతి బోర్డు పరీక్షలకు విద్యార్థులు హాజరుకావడం తప్పనిసరి కాదని, విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకునేందుకే ఈ ఆప్షన్‌ను ప్రవేశపెడుతున్నామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ 'ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష జెఇఇ మాదిరిగానే.. 10, 12వ తరగతుల బోర్డు పరీక్షలకు కూడా సంవత్సరానికి రెండుసార్లు హాజరయ్యే అవకాశం ఉంటుంది. ఈ రెండింటిలో ఉత్తమ స్కోర్‌ను ఎంచుకోవచ్చు. ఇది పూర్తిగా ఐచ్ఛికం, తప్పనిసరికాదు' అని తెలిపారు. సంవత్సరంలో ఒకే అవకాశంతో విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని, ఒత్తిడిని తగ్గించడానికే ఈ ఆప్షన్‌ను ప్రవేశపెట్టామని చెప్పారు.

అవినీతిపరులకు అందలం


రైల్వే శాఖ నిర్వాకం

- ఆరోపణలు రుజువైనా చర్యలు లేవు
- పైగా పదవులలో కొనసాగింపు
- తాజాగా సీఎండీ పదవి ఇంటర్వ్యూకు పిలుపు



న్యూఢిల్లీ : రైల్వే మంత్రిత్వ శాఖ తన అనుబంధ విభాగమైన ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) ఛైర్మన్-మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) పోస్టుకు సోమవారం ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది. ఈ పోస్టు గత సంవత్సర కాలంగా ఖాళీగా ఉంటోంది. గతంలో ఈ పదవిని నిర్వహించిన అమితాబ్ బెనర్జీని గత సంవత్సరం అక్టోబర్‌లో విధుల నుండి తొలగించారు. కోట్లాది రూపాయల అవినీతి కేసులో బెనర్జీపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ ఆయనను పదవిలో కొనసాగించారంటూ 'ది వైర్' ప్రత్యేక కథనాన్ని ప్రచురించడంతో ఆయనకు ఉద్వాసన పలికారు. ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ పోస్టుకు జరిగే ఇంటర్వ్యూకు ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాలో తాత్కాలిక సీఎండీగా వ్యవహరిస్తున్న షెల్లీ వర్మ కూడా ఉన్నారని తెలుస్తోంది.

అయితే షెల్లీ వర్మ ఇప్పటికే వివాదాస్పద వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. ఇంటర్వ్యూకు ఎంపిక చేసిన వారిలో ఆమె పేరు కూడా ఉండడంతో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బెనర్జీ సీఎండీగా ఉన్నప్పుడు ఆమె డైరెక్టర్ (ఫైనాన్స్)గా వ్యవహరించారు. ఆ సమయంలో ఆమె పలు సందర్భాలలో లక్షలాది రూపాయల విలువ కలిగిన బంగారం, వెండి పతకాల కొనుగోలుకు ఆర్థికపరమైన అనుమతులు మంజూరు చేశారు. ఈ పతకాలను 'ప్రముఖుల'కు బహుమతిగా అందించేందుకు కొనుగోలు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రముఖులకు ఖరీదైన బహుమతులు అందించడాన్ని ప్రోత్సహించరాదని కేంద్ర విజిలెన్స్ కమిషన్ నిబంధనలు స్పష్టం చేస్తున్నప్పటికీ షెల్లీ వాటిని బేఖాతరు చేశారు. అదీకాక దీపావళి, నూతన సంవత్సరం, క్రిస్టమస్ వంటి సందర్భాలు వచ్చినప్పుడు ప్రభుత్వ అధికారులు బహుమతులను స్వీకరించకూడదు. వాణిజ్య, వ్యాపార ప్రయోజనాల కోసం మాత్రమే బహుమతులు ఇవ్వవచ్చునని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయి.



వినోద అలవెన్సుల పేరిట నిధుల దుర్వినియోగం

బెనర్జీ సహా అప్పటి ఐఆర్ఎఫ్‌సీ ఉద్యోగులపై 30 ఆరోపణలకు సంబంధించి రైల్వే విజిలెన్స్ శాఖ కేసు నమోదు చేసింది. 'వినోద అలవెన్సుల' పేరిట 27 వేల డాలర్ల వ్యయంతో ఖరీదైన గడియారాలు, మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్‌లు, బంగారు నాణేలు, విలువైన శాలువాలు వంటి వస్తువులు కొనుగోలు చేసి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని మోపిన కేసు కూడా వీటిలో ఉంది. 2020-21 మధ్యకాలంలో డజన్ల కొద్దీ పతకాలను కొనుగోలు చేయడానికి షెల్లీ వర్మ అనుమతులు ఇచ్చారని విచారణలో తేలింది. అయితే బంగారం, వెండి పతకాలను అందుకున్న ప్రముఖుల జాబితాను సమర్పించడంలో బెనర్జీ సహా అధికారులు విఫలమయ్యారు. తాము రైల్వే బోర్డుకు చెందిన ఇద్దరు స్వతంత్ర సభ్యులకు బంగారు పతకాలు ఇచ్చామని ఐఆర్ఎఫ్‌సీ అధికారులు చెబుతున్నప్పటికీ ఆ సభ్యులు దీనిని తోసిపుచ్చారు. దీంతో బెనర్జీ సహా పలువురు అధికారులపై అనుమానాలు తలెత్తుతున్నాయి.

విచారణలో తేలినా..

ఈ వ్యవహారంపై విచారణ జరపాల్సిందిగా ఫిబ్రవరిలో సీబీఐ డైరెక్టర్‌కు రైల్వే విజిలెన్స్ డైరెక్టరేట్ లేఖ రాసింది. దీనిపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ ఎఫ్ఐఆర్‌లో షెల్లీ వర్మ పేరు కూడా ఉంది. బెనర్జీపై నమోదు చేసిన కేసులో ఆయన తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం పలు సందర్భాలలో అవినీతికి పాల్పడ్డారని, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. బెనర్జీపై విచారణ జరుగుతున్నప్పటికీ 'ది వైర్'లో వార్త వచ్చేంతవరకూ రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే బోర్డు ఆయన్ని పదవిలో కొనసాగించాయి. అప్పటి వరకూ ఆయన ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకుంటూనే ఉన్నారు. ఆర్‌బీఐ నుండి విదేశీ మారక ద్రవ్యాన్ని పొందే హక్కును కూడా వినియోగించుకున్నారు. ఇక బహుమతుల కొనుగోలుకు సంబంధించి ఆర్థికపరమైన అనుమతులు మంజూరు చేయడం ద్వారా వర్మ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని రైల్వే విజిలెన్స్ శాఖ నిర్ధారించినప్పటికీ తాత్కాలిక సీఎండీగా కొనసాగేందుకు ఆమెను అనుమతించడం గమనార్హం.

ఆమోదం లేకుండాజిల్లాలు, సంస్థల పేర్లు మార్చడం నేరం : మణిపూర్ ప్రభుత్వ ప్రకటన



ఇంఫాల్ : ముందస్తు అనుమతి లేకుండా జిల్లాలు, సంస్థల పేర్లు మార్చడం నేరమని మణిపూర్ ప్రభుత్వం స్పష్టం చేసింది. తమ ఆదేశాలను ఉల్లంఘించినట్లు వెల్లడయితే సంబంధిత చట్టాల ప్రకారం విచారణ జరుగుతుందని పేర్కొంది. 'రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా జిల్లాలు, సబ్ డివిజన్లు, స్థలాలు, సంస్థలు పేర్లను మార్చే ఉద్దేశపూర్వక చర్యలను ఎవ్వరూ చేయకూడదు లేదా ప్రయత్నించకూడదు' అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినీత్ జోషి జారీ చేసిన నోటిఫికేషన్‌లో తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతల సంక్షోభం నెలకున్న సమయంలో కొన్ని సంస్థలు, కొంత మంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా జిల్లాల పేరు మార్చడం లేదా మార్చడానికి ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చిందని నోటిఫికేషన్‌లో తెలిపారు.

ఓటమి భయంతోనే ఈడీ దాడులు

- బీజేపీపై కేరళ సీఎం విజయన్ విమర్శ



కన్నూర్ : మూడోసారి అధికారంలోకి రావడం సాధ్యం కాదనే భయంతోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌తో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దాడులు చేయిస్తోందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో ఏకకాలంలో శనివారం ఇడి దాడులు నిర్వహించింది. ధర్మాడం నియోజకవర్గంలో ఎల్‌డీఎఫ్ కుటుంబాలతో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. బీజేపీ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడం కోలుకోలేని ప్రమాదమనే వాస్తవాన్ని దేశ ప్రజలు గుర్తించారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇతర రాష్ట్రాలతోపాటు కాకరూరిలో ఈడీతో దాడులు చేయించిందని విమర్శించారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో మరిన్ని దాడులు జరిగే అవకాశముందని తెలిపారు. బీజేపీయేతర అభ్యర్థి ఎవరు గెలిచినా ఫర్వాలేదని అనుకోకుండా లౌకికవాదానికి గట్టిగా కట్టుబడే వారిని, మతతత్వాన్ని ప్రతిఘటించే వారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో కాంగ్రెస్ ఎప్పుడూ కచ్చితమైన వైఖరిని తీసుకోలేకపోయిందని ముఖ్యమంత్రి అన్నారు.

కుమార్తెను గర్భవతిని చేసిన తండ్రికి మరణశిక్ష : హర్యానా కోర్టు ఆదేశం

చండీగఢ్ : తన కుమార్తెను లైంగికంగా వేధించి గర్భవతిని చేసినందుకు తండ్రికి మరణశిక్ష విధిస్తూ పాల్వాల్‌లోని ఫాస్ట్ ట్రాక్ కోర్టు తీర్పునిచ్చింది. రూ.15 వేల జరిమానా కూడా విధించింది. బాలికకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. తనకు 11 ఏండ్ల వయసున్నప్పటి నుంచి తన తండ్రి అత్యాచారం చేస్తున్నాడంటూ బాలిక 2020 అక్టోబర్‌లో ఫిర్యాదు చేసింది. దోషి తల్లిలేని బాలికను నిత్యం వేధిస్తూ మద్యం తాగించేవాడు. బాలిక గర్భం దాల్చిన తర్వాత కూడా లైంగిక వేధింపులు కొనసాగించాడు. 16 ఏండ్ల వయసులో ఆ బాలిక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. చిన్నారి డిఎన్ఎ శాంపిల్స్ తీసి పరీక్షించిన అనంతరం నిందితుడికి మరణశిక్ష విధించారు. శిక్ష ఖరారు చేసిన అనంతరం 41 ఏండ్ల నిందితుడు చాలా క్రూరంగా ప్రవర్తించాడని, అందుకే క్షమించలేమని కోర్టు పేర్కొంది.

కోదండరాంతో కాంగ్రెస్ చర్చలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంతో కాంగ్రెస్ అధినాయకత్వం చర్చలు జరిపినట్టుగా తెలుస్తున్నది. ఇటీవల ఢిల్లీకి వెళ్లిన కోదండరాం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖర్గేను కలిసి తమ పార్టీ కాంగ్రెస్ పార్టీతో పొత్తుతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సుముఖంగా ఉన్నట్టు చెప్పి తమకు ఆరు సీట్లు కేటాయించాలని కోరారు. రెండు రోజుల క్రితం హైదరాబాదులో ఉన్నటువంటి రాష్ట్ర పార్టీ కాంగ్రెస్ ఇంచార్జ్ ఠాక్రేతో చర్చలు జరిపారు. కేసీఆర్‌ను ఓడించడం కోసం కోదండరాం పాత్ర అవసరమని కాంగ్రెస్ భావిస్తూ తెలంగాణ జన సమితితో పొత్తు చర్చ జరిపినట్టుగా తెలిపినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి .ఈ మేరకు కోదండరాం ఆరు సీట్లనూ తమ పార్టీ అభ్యర్థుల కేటాయించాలని అందుకు సంబంధించిన జాబితాను ఠాక్రేకు అందజేశారు.

టీఎస్ఆర్టీసీ ఛైర్మన్‌గా ముత్తిరెడ్డి

- బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

టీఎస్ ఆర్టీసీ ఛైర్మన్‌గా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆర్టీసీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం ముత్తిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ప్రభుత్వం ఆర్టీసీ ఛైర్మన్ బాధ్యతలు అప్పగించిందన్నారు. తన శక్తి మేరకు సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సంస్థ ఉద్యోగులతోపాటు తాను కూడా సమష్టిగా పని చేసి ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడతానన్నారు. సంస్థను లాభాల బాటలోకి తీసుకెళ్లడంలో తన వంతు కృషి చేయనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ముత్తిరెడ్డి కతజ్ఞతలు తెలిపారు.ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి సంస్థ ఎండీ వీసీ సజ్జనార్, ఇతర ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆయన కుటుంబసభ్యులు హాజరయ్యారు.

బీజేపీ కోశాధికారిగా బండారి శాంతికుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర కోశాధికారిగా అడ్వకేట్ అయిన బండారి శాంతికుమార్‌ను నియమిస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఈ మేరకు బీజేపీ కార్యాలయ కార్యదర్శి బి.ఉమాశంకర్ ఒక ప్రకటన విడుదల చేశారు. సంయుక్త కోశాధికారులుగా డాక్టర్ ఓ.శ్రీనివాస్‌రెడ్డి, విజయసురాన జైన్‌ను నియమించారు.

మాజీ అధికారులకు పార్టీ టిక్కెట్లా?

- మండిపడుతున్న బీజేపీ కార్యకర్తలు, నేతలు
- మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కమల దళానికి అసమ్మతి సెగ

న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో బీజేపీ టిక్కెట్‌పై పోటీ చేసేందుకు 20 మందికి పైగా మాజీ ప్రభుత్వాధికారులు తహతహలాడుతున్నారు. అయితే పార్టీ నాయకులు, కార్యకర్తలు మాత్రం దీనిపై బాహాటంగానే అసంతృప్తిని, అసమ్మతిని వ్యక్తం చేస్తున్నారు. గెలిచే వారికే టిక్కెట్ ఇవ్వాలని వారు పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు. వాస్తవానికి ప్రధాని నరేంద్ర మోడీకి అధికారులపై అపారమైన నమ్మకం ఉంది. 2014లో ప్రధాని పదవిని చేపట్టిన వెంటనే ఆయన 77 మంది కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులను తన నివాసానికి పిలిపించారు. 'ప్రొటోకాల్ గురించి బాధపడకండి. పీఎంఓకు వచ్చి విధానపరమైన లేదా పాలనా సంబంధమైన సలహాలు ఇవ్వండి' అని వారికి సూచించారు. ఆయన సూచించిన విధంగానే బీజేపీ ప్రభుత్వ పాలనలో అనేక మంది మాజీ ఐఎఎస్‌లు, ఐపీఎస్‌లు ప్రభుత్వంలోనూ, ఆ పార్టీలోనూ కీలక పదవులు చేపట్టారు. మాజీ అధికారుల పెత్తనం అధికం కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలలో అసంతృప్తి వ్యక్తమవుతోంది.



గత వారం రాజస్థాన్‌కు చెందిన బీజేపీ కార్యకర్తలు దేశ రాజధానిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు. పార్టీ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌లతో సమావేశమయ్యారు. ప్రస్తుతం బీజేపీలో ఉన్న 1980 బ్యాచ్ ఐఎఎస్ అధికారి చంద్రమోహన్ మీనా వ్యవహార శైలిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ ప్రభుత్వోద్యోగులపై నమ్మకం ఉంచడం మంచిది కాదని, వారు చివరి వరకూ పార్టీకి విధేయులుగా ఉంటారని గ్యారంటీ ఏమీ లేదని, దీర్ఘకాలంలో వారు పార్టీకి నష్టం చేకూరుస్తారని తెలియజేశారు. రాజస్థాన్‌లోని బస్సీ అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేయాలని మీనా భావిస్తున్నారు. అయితే పార్టీ ఎస్టీ మోర్చా మాజీ అధ్యక్షుడు జితేంద్ర మీనా కూడా ఇదే స్థానాన్ని ఆశిస్తున్నారు. 'చంద్రమోహన్ మీనా 2014 లోక్‌సభ ఎన్నికలలో మా పార్టీ తరఫున పోటీ చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పుడాయన కాంగ్రెస్ ఎమ్మెల్యే. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ టిక్కెట్ ఆశిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహించడం పార్టీకి ఎలా ఉపయోగపడుతుంది?' అని పేరు చెప్పడానికి ఇష్టపడని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడొకరు చెప్పారు.

అయన మాత్రమే కాదు... మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల ఎన్నికల బరిలో బీజేపీ తరఫున పోటీ చేయాలని 20 మందికి పైగా మాజీ ఐఎఎస్‌లు, ఐపీఎస్‌లు అనుకుంటున్నారట. పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న కార్యకర్తలను విస్మరించి, మాజీ అధికారులకు టిక్కెట్లు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ రాజస్థాన్‌లో జితేంద్ర మీనా ఇప్పటికే ఓ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలకు చేసిందేమీ లేని మాజీ అధికారులు ఎన్నికలు సమీపించగానే పార్టీ టిక్కెట్ కోసం వెంపర్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. సామాన్య బీజేపీ కార్యకర్తల మద్దతుతోనే మోడీ రెండుసార్లు ప్రధాని అయ్యారు తప్పించి అధికారుల మద్దతుతో కాదని స్పష్టం చేశారు.

రాజ్యాంగాన్ని కాదు..

- మనల్ని మనం మెరుగుపరచుకోవాలి : ప్రముఖ న్యాయ నిపుణులు ఫాలీ నారిమన్



న్యూఢిల్లీ : భారత్‌ను కలిసి ఉంచిన ఏకైక పత్రం రాజ్యాంగమని ప్రముఖ న్యాయనిపుణుడు ఫాలీ నారిమన్ అన్నారు. దేశ సమస్యలకు మార్గదర్శక పత్రాన్ని నిందించలేమని చెప్పారు. "ఈ దేశంలో జరుగుతు న్న ప్రతి హేయమైన పనికి రాజ్యాంగాన్ని నిందించవద్దు. ఇది దేశాన్ని ఏకతాటిపై ఉంచిందని దయచేసి ఎల్లప్పుడూ గుర్తించండి. ఎలాంటి లోటుపాట్లు ఉన్నా వాటిని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉన్నది" అని నారిమన్ అన్నారు. విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీ రీసెర్చ్ డైరెక్టర్ అర్ఘ్య సేన్‌గుప్తా రచించిన పుస్తకం 'ది కలోనియల్ కాన్‌స్టిట్యూషన్'పై జరిగిన చర్చలో నారిమన్ మాట్లాడుతూ.. తక్కువ స్థాయి సహనంతో కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం కష్టమని అభిప్రాయపడ్డారు. "ఈ రోజు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో సహనం స్థాయి చాలా తక్కువగా ఉన్నందున మనకు మరొక రాజ్యాంగం ఉంటుందని నేను అనుకోను. రాజ్యాంగంలో ఉపయోగించిన 'సోదరత్వం' అనే పదం మరెక్కడా ప్రస్తావించబడలేదు. మనం అన్నదమ్ములమేమీ కాదు. కాబట్టి మనల్ని మనం మెరుగుపర చుకోవాలి తప్ప రాజ్యాంగాన్ని కాదు" అని సీనియర్ న్యాయవాది చెప్పారు. అయితే, గవర్నర్‌ని నియమించినవారు కేంద్రంలోని ప్రభుత్వ మౌత్‌పీస్‌గా వ్యవహరించడం వల్ల వలసరాజ్యం ఏర్పడిందని ఆయన అన్నారు. "వారు కేంద్రానికి అనుచరులు. ఇది చాలా దురదృష్టకర సమస్య" అని ఆందోళన వ్యక్తం చేశారు. 'ప్రాథమిక నిర్మాణ సిద్ధాంతాన్ని' ప్రశ్నిస్తూ మాజీ సీజేఐ, రాజ్యసభ ఎంపీ రంజన్ గొగోయ్ చేసిన వ్యాఖ్యలతో నారిమన్ విభేదించారు.

కేంద్రం ఎందుకు కలవరపడిందో?

- 2020 ఢిల్లీ అల్లర్ల ఉత్తర్వులపై జస్టిస్ మురళీధర్



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసిన 2020 ఢిల్లీ అల్లర్ల కేసులో తాను జారీ చేసిన ఉత్తర్వు కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు కలవరపరిచిందో తనకు తెలియదని ఒరిస్సా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎస్ మురళీధర్ అన్నారు. ఆ ఏడాది ఫిబ్రరి 26న మురళీధర్ నేతృత్వంలోని ఢిల్లీ హైకోర్టు బెంచ్ ఆ నెల ప్రారంభంలో నగరం అనుభవించిన మతపరమైన అల్లర్లపై దర్యాప్తు చేస్తున్న తీరుపై బహిరంగ కోర్టులో ఢిల్లీ పోలీసులను మందలించింది. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) మద్దతుదారులు, చట్టాన్ని వ్యతిరేకించే వారి మధ్య ఘర్షణలు చెలరేగాయి. కనీసం 53 మంది వ్యక్తులు మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. హింసలో మరణించిన వారిలో ఎక్కువ మంది ముస్లింలే కావటం గమనార్హం. ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించి బీజేపీ నేతలపై 24 గంటల్లోగా ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేయాలని పోలీసులను మురళీధర్ కోరారు. బెంగళూరులో ఒక న్యూస్ వెబ్‌సైట్ నిర్వహించిన ఒక కాంక్లేవ్‌లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



ఉద్యమంగా బహుజన బతుకమ్మ

అరుణోదయ పాటల ఆవిష్కరణలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రతి ఏడాది బహుజన బతుకమ్మ ఒక ఉద్యమంలా సాగుతున్నదని పలువురు వక్తలు కొనియాడారు. అరుణదోయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మి అధ్యక్షతన ఆదివారం హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐ ల్యాబ్స్‌లో నిర్వహించిన పాటల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్, సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ తదితరులు మాట్లాడారు. కె.శ్రీనివాస్ మాట్లాడుతూ బతుకమ్మను ప్రజాస్వామీకరించడానికి, మానవీకరించడానికి సంప్రదాయ బతుకమ్మలో లోపాలను సవరించుకుంటూ మహిళా ఉద్యమంగా మార్చుకోవడం అభినందనీయమన్నారు. ఇది ఒక సామాజిక ఉద్యమంగా మారిందని తెలిపారు. సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ, విమల లాంటి వారు ఇంకా ఆ భావజాలంతో కొనసాగుతుండటం అభినందనీయమన్నారు. వ్యాపారం, పర్యాటకం మద్యంతో ముడిపడి ఉన్నాయంటూ ప్రభుత్వాలు దాన్ని ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వానికి డబ్బు మీద ఉన్న ప్రేమ ప్రజలపై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం సమస్యపై సాంస్కృతికంగానే ప్రజల్లోకి వెళ్లాలని ఆయన సూచించారు.

రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మి మాట్లాడుతూ 2011 నుంచి బహుజన బతుకమ్మ పేరుతో దళితులను పండుగలో భాగస్వాములను చేసే ప్రయత్నం కొనసాగుతున్నదని తెలిపారు. తెలంగాణ వచ్చినా ఇంకా సామాజిక సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. ప్రభుత్వాలు మద్యాన్ని, మత్తును ఆదాయ వనరులుగా చూస్తూ యువతను నిర్వీర్యం చేస్తూ నేరస్తులుగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై అఘాయిత్యాలు పెరగడానికి మత్తు కూడా కారణమని చెప్పారు. రాష్ట్రంలో మద్యం ఆదాయం రూ.3 వేల కోట్ల నుంచి రూ.40 వేల కోట్లకు పెరిగిందనీ, అదే క్రమంలో మహిళలపై అఘాయిత్యాలు కూడా పెరిగాయని చెప్పారు. గ్రామాల్లో బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళలకు అన్ని రంగాల్లో భాగస్వామ్యం కల్పించినప్పుడే ప్రజాస్వామిక తెలంగాణ ఆవిర్భవిస్తుందని చెప్పారు. ప్రొఫెసర్ కొల్లాపురం విమల మాట్లాడుతూ బతుకమ్మ మహిళల హక్కులను గుర్తు చేసే పండుగ అని తెలిపారు.

తుర్లపాటి లక్ష్మి మాట్లాడుతూ పల్లె పడుచులు తమ బాధలను మరిచిపోయేందుకు చేసుకునే పండుగ బతుకమ్మ అని తెలిపారు. మాష్టార్జీ మాట్లాడుతూ మాతృస్వామ్య వ్యవస్థను తిరిగి తెచ్చే పండుగ బతుకమ్మ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూసే పూల కవాతు పాటను ఈడుగు కౌసల్యశంకర్ , రావె రావె బతుకమ్మ రావే పాటను మాష్టార్జీ ఆవిష్కరించారు. అరుణోదయ విమల మాట్లాడుతూ ఈ ఏడాది మద్యం రద్దు-మగువల రక్షణ అనే అంశాలపై పండుగను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోదుగుపూల పత్రిక ఎడిటర్ భూపతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'ప్రశ్న' ప్రశ్నార్థకం..

(మొదటిపేజీ తరువాయి)

అభిప్రాయపడ్డారు. ఇది కేవలం ఒక మీడియా సంస్థపై దాడి కాదనీ, పౌరసమాజంపై పాలకవర్గం చేస్తున్న దాడిగానే చూడాలని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీబీసీని బెదిరించి, అదుపుచేసే ప్రయత్నం చేశారనీ, ఎన్డీటీవీలోకి దొడ్డితోవలో పెట్టుబడులు పెట్టించి, దాన్ని హస్తగతం చేసుకొని ప్రభుత్వ అనుకూల మీడియాగా మార్చేశారని తెలిపారు. 2018లో పాకిస్తాన్ వ్యతిరేక భావజాలంతో అధికారంలోకి వచ్చారనీ, ఇప్పుడు ఆ పరిస్థితులు లేకపోవడంతో ప్రజాబహుళత్వాన్ని ఏకత్వంలోకి తీసుకెళ్లేలా సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారని విశ్లేషించారు. న్యూస్ క్లిక్ చైనా అనుకూల మీడియా అనీ, దేశద్రోహులని చిత్రీకరించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. న్యూస్ క్లిక్ సంపాదకులను అరెస్టు చేసి ఢిల్లీ రైతాంగ పోరాటానికి అనుకూలంగా ఎందుకు వ్యవహరించారనీ, షహీన్‌బాగ్ ఆందోళనల్లో భాగస్వాములైన బాధితుల గాధలు ఎందుకు ప్రచురించారని ప్రశ్నిస్తున్నారనీ, దర్యాప్తు సంస్థల దిగజారుడుతనానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలని ప్రశ్నించారు.

దేశంలో ఒకే గొంతు వినపడాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావిస్తున్నాయనీ, భిన్నాభిప్రాయాలు, ప్రశ్నలు ఉండరాదనే ఉద్దేశ్యంతోనే గౌరీలంకేష్ మొదలు ఇప్పటి న్యూస్‌క్లిక్ వరకు మీడియాపై దాడుల్ని కొనసాగిస్తూనే ఉన్నారని చెప్పారు. మనుషుల్ని బహుళత్వం నుంచి ఏకత్వంలోకి మార్చే ప్రయత్నం జరుగుతున్నదనీ, దీనితో 'ప్రశ్న'ను చంపేసే కుట్రలు జరుగుతున్నాయని తెలిపారు. దానిలో భాగంగానే డిజిటల్ మీడియాను కూడా ప్రతికూల శక్తులే ఆక్రమించేశాయన్నారు. మీడియా ద్వారా ప్రశ్నించడాన్ని నేరపూరిత చర్యగా మారుస్తూ, అసలు ఆయా సంస్థల విశ్వసనీయతనే దెబ్బతీసేలా కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్బంధం ప్రజలకు తాకుతుందనే భావన కలిగితేనే మార్పు సాధ్యమవుతుందని అన్నారు. పత్రికల్లో రాసే వాళ్లను భయపెట్టడమే కాకుండా, ఆ రాతలకు విశ్వసనీయత లేకుండా చేయడమే వారి లక్ష్యమనీ, కాదంటే 'ఉపా' చట్టం ప్రయోగిస్తున్నారని చెప్పారు. ఈ చట్టాన్ని తెచ్చిన కాంగ్రెస్ కూడా ఇప్పుడు చేష్టలుడిగి చూస్తుండటం తప్ప, ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో పడిపోయిందని ఆక్షేపించారు. ఈ రోజు న్యూస్ క్లిక్‌పై జరిగిన దాడి, రేపు మరో సంస్థపైనా జరుగుతుందనీ, మీడియా పక్షాన నిలవాల్సిన ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ఎటు నిలవాలో తేల్చుకోలేని డోలాయమానంలో ఉండిపోవడం దురదృష్టకరమన్నారు. జర్నలిస్టులపై 'ఉపా' చట్టం పెట్టినప్పుడు స్పందించాల్సిన స్థాయిలో పాత్రికేయ సమాజం చొరవ చూపట్లేదనీ, ఇలాంటి చర్యలు ప్రభుత్వాలకు మరింత అనుకూలంగా మారుతున్నాయని చెప్పారు. జర్నలిజం వృత్తినే నేరపూరితం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పుడు స్వదేశీ శత్రువులనే అధికారపార్టీ వెతుక్కుంటున్నదనీ, అంతర్గత జాతీయతా భావోద్వేగాలు సృష్టించే ప్రయత్నం బలంగా జరుగుతున్నదని చెప్పారు. దానిలో భాగమేమీడియా సంస్థలకు చైనా నుంచి నిధులు వస్తున్నాయనే ప్రచారం అని విశ్లేషించారు. ప్రజలు ఉద్వేగ భావాల దగ్గరే నిలిచిపోయేలా పాలకులు ప్రయత్నిస్తున్నారనీ, దీనికి వ్యతిరేకంగా జరుగుతున్న చిన్న చిన్న ప్రయత్నాలన్నీ ఇప్పుడు ఏకీకృతం అయితేనే సమాజ మార్పు సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.

10.4 కోట్ల మంది భారతీయులపై అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా ప్రభావం

- బాధపడుతున్న 11 శాతం మంది పెద్దలు
- స్త్రీలతో పోలిస్తే పురుషుల మీదే అధిక ప్రభావం : ఏయిమ్స్ అధ్యయనంలో వెల్లడి



న్యూఢిల్లీ : అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా(ఓఎస్ఏ) వ్యాధి ప్రపంచవ్యాప్తంగా ఆందోళనను కలిగిస్తున్నది. భారత్‌లోనూ ఇది తీవ్ర సమస్యగా పరిణమిస్తున్నది. భారతీయ పెద్దలలో అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా ప్రాబల్యం దాదాపు 104 మిలియన్ల (10.4 కోట్లు) మంది భారతీయులలో ఉన్నట్టు వెల్లడైంది. ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఏయిమ్స్) న్యూఢిల్లీకి చెందిన పరిశోధకులు చేసిన అధ్యయనం ప్రకారం.. దాదాపు 11 శాతం మంది భారతీయ పెద్దలు ఓఎస్ఏ తో బాధపడుతున్నారు. స్త్రీలతో పోలిస్తే (5 శాతం) పురుషులు (13 శాతం) ఈ వ్యాధి కారణంగా ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు. జర్నల్ స్లీప్ మెడిసిన్ రివ్యూస్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం.. ఓఎస్ఏ అనేది గణనీయమైన అనారోగ్యంతో సంబంధం ఉన్న ఒక సాధారణ నిద్ర రుగ్మత. ఈ ఓఎస్ఏ ప్రాబల్యం భారత్, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎక్కువగా ఉండటం ఆందోళనకరమైన విషయమని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. మెటా-విశ్లేషణ భారత్‌లో ఓఎస్ఏ ప్రాబల్యాన్ని పరిశీలించిందని ఏయిమ్స్ ప్రొఫెసర్, పల్మోనాలజీ విభాగం అధిపతి డాక్టర్ అనంత్ మోహన్ నేతృత్వంలోని పరిశోధకుల బృందం తెలిపింది. ఈ పరిశోధనా బృందంలో తేజస్ మీనన్ సూరి, తమోఘ్న ఘోష్, సౌరభ్ మిట్టల్, విజయ్ హద్దా, కరణ్ మదన్‌లు సభ్యులుగా ఉన్నారు.

హెూంగార్డు నుంచి సివిల్ పోలీస్..



నవతెలంగాణ- చైతన్యపురి

చైతన్యపురి పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న గణేశ్ సివిల్ పోలీసు కానిస్టేబుల్ విభాగంలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగం సంపాదించడంతో ఆయనను చైతన్యపురి ఇన్స్పెక్టర్ బోయ నాగార్జున , డీఐ నాగరాజు గౌడ్ , ఎస్ఐ రవి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సిబ్బందితో కలసి సత్కరించారు. ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ తన విధివిధానాల్లో ఎల్లప్పుడూ ఎటు వంటి తప్పులు చేయకుండా ,హెూంగార్డు నిర్వహణలో తూచి తప్పకుండా విధులు నిర్వహిస్తూ కూడా పోలీస్ కానిస్టేబుల్ విభాగంలో సివిల్ ఉద్యోగం సాధించడం చాలా గర్వకారణంగా ఉందని, భవిష్యత్తులో కూడా తన విధిని తాను నిర్వహిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక హెూదాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు .

చెత్తను ఖాళీ ప్రదేశాలలో వేస్తే చట్టపరమైన చర్యలు

- నాగోల్ ఎస్‌హెచ్‌ఓ సి. వెంకటేశ్వర్లు



నవతెలంగాణ -నాగోల్

ప్రజల నివాస ప్రాంతాలలోని ఖాళీ ప్రదేశాలలో ప్రజారోగ్యానికి హాని కలిగించే చెత్తను వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఇటీవల నాగోల్ డివిజన్‌లోని మమతా నగర్ రోడ్డు 8లో గుర్తుతెలియని వ్యక్తులు ఎక్కడి నుంచో ఏపీ 36 డబ్ల్యూ 5355 డీసీఎం వాహనంలో చెత్తను తీసుకొచ్చి ప్రజల నివాస ప్రాంతంలో కాల్చి వేశారు. దాంతో కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం చెత్తను చెత్త ప్రదేశాలలో మాత్రమే వేయాలని లేకపోతే ఖాళీ ప్రదేశాలలో వేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

అనుమానం పెనుభూతమై..



- భార్యను బండరాయితో మోది హత్య చేసిన భర్త
- వనస్థలిపురం హత్య కేసులో నిందితుడు అరెస్టు

నవతెలంగాణ-హాయత్‌నగర్

భార్యాభర్తల మధ్య చిన్న చిన్న తగాదాలు చిలికి చిలికి గాలి వానలై ఇరువురు మధ్య మనస్పర్థలు రావడమే కాకుండా అనుమానంతో కట్టుకున్న భార్యను భర్త హత్య చేసిన విషాద ఘటన రంగారెడ్డి జిల్లా వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆదివారం ఎల్‌బీనగర్ లో ఉన్న డీసీపీ కార్యాలయంలో ఎల్బీనగర్ జోన్ డిసిపి సాయి శ్రీ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం ముంగనూరులో నివాసం ఉంటున్న తన్నీరు బాలకోటయ్య, శాలిని భార్యాభర్తలు. వారికి ఇద్దరు కుమారులు. కొన్ని నెలల నుంచి వనస్థలిపురం శాతవాహన నగర్ కాలనీలో నివాసం ఉంటూ ఇటీవల సొంత నివాసం ఏర్పాటు చేసుకొని మునగనూరుకు వెళ్లారు. అయితే భార్య శాలిని తనతో అన్యోన్యంగా ఉండటం లేదని మరో వ్యక్తితో సన్నిహితంగా ఉంటుందని భర్త అనుమానించేవాడు. దాంతో ఇంట్లో తరచు ఘర్షణలు జరిగేవి. దీంతో శాలిని కుమారులను తీసుకొని వనస్థలిపురం శాతవాహన నగర్‌లో ఉంటున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ఉంటోంది. మనస్థాపానికి గురైన బాలకోటయ్య కూడా మన్సూరాబాద్ బొమ్మల గుడి దగ్గర ఉంటున్న తల్లిదండ్రుల దగ్గర వెళ్లిపోయ్యి కొన్నిరోజులుగా ఉంటున్నాడు. భార్య పిల్లలు దూరమైనారని, దీనికి కారణం తన భార్య అని ఎలాగైనా ఆమె చంపాలని నిర్ణయించుకున్నాడు. ఈనెల 5న సాయంత్రం శాలిని ద్విచక్ర వాహనంపై తన సోదరి ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా వెంబడించిన బాలకోటయ్య వనస్థలిపురం విజయపురి కాలనీ వద్దకు రాగానే ఆమెను అడ్డుకున్నాడు. ఈ క్రమంలో శాలిని కింద పడిపోయింది. ఇదే అదునుగా భావించిన బాలకోటయ్య సమీపంలో ఉన్న బండరాయి తీసుకొని శాలిని తలపై బలంగా కొట్టాడు. తీవ్ర రక్త గాయాలకు గురైన శాలిని అక్కడికక్కడే మృతి చెందగా బాలకోటయ్య అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న వనస్థలిపురం పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మతురాలి సోదరి ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు బాలకోటయ్య పై కేసు నమోదు చేసి అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఎల్బీనగర్ అడిషనల్ డిసిపి కోటేశ్వరరావు,వనస్థలిపురం ఏసిపి భీమ్ రెడ్డి ,వనస్థలిపురం సిఐ జలంధర్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే ఇలా ఉండాలనే విధంగా నియోజకవర్గం అభివృద్ధి



- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-నాగోల్

అభివద్ధి అంటే ఇలా ఉండాలి అనే విధంగా ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివద్ధి పంచుకోవడం జరిగిందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగోలు డివిజన్‌లో ఆయా కాలనీలలో రూ. నాలుగు కోట్ల 70 లక్షల వ్యయంతో పలు అభివద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్‌లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి పనులలో భాగంగా బాలాజీ నగర్ లో కమ్యూనిటీ హాల్ ,చాణిక్యపురికాలో కమ్యూనిటీ హాల్ ,అరుణోదయ నగర్ కాలనీలో 300 డయా సివరేజ్ లైన్, ఎల్లమ్మ దేవాలయం లైన్‌లో 200 ఎంఎం డయా యూసీడీ లైన్ ,గ్రీన్ ఫీల్డ్ కాలనీలో 300 ఎంఎం డయా సివరేజీ లైన్‌లు, నరసింహస్వామి కాలనీలో సివరేజీ పనులు, ఆప్కో కాలనీలో 200 / 300 ఎం.ఎం డయా సివరేజీ లైన్ ,సాయి సుప్రభాత్ కాలనీలో 200 ఎంఎం డయా సివరేజీ లైన్స్, ఇంద్రప్రస్థ కాలనీలో 200 ఎంఎం డయా 250 ఎం.ఎం డయా యూజీడీ లైన్స్ ,రాజీవ స్వగృహలో వివిధ పనులకు గాను శంకుస్థాపనలు చేశారు.

అనంతం ఎమ్మెల్యే మాట్లాడుతూ పది సంవత్సరాల కిందట ఇప్పటికీ ఎల్బీనగర్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతూ రూపురేఖలే మారిపోయాయని అన్నారు. నిరంతరం నియోజకవర్గ అభివద్ధి, నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకోవడం జరుగుతుందని, వేల కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ఒక రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కషి చేయడం జరుగుతుందన్నారు. అనితర సాధ్యమైన రిజిస్ట్రేషన్ల సమస్యను 118 జీవోతో పరిష్కరించుకోవడం జరిగిందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నానన్నారు. వేల కోట్ల రూపాయల నిధులతో ఎల్బీనగర్, సాగర్ రింగ్ రోడ్ లో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, స్కై ఓవర్ల నిర్మాణం చేస్తున్నామన్నారు. దీంతో ప్రధానంగా ట్రాఫిక్ సమస్యను అధిగమించు కోగలుగుతామని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజలంతా నియోజకవర్గ అభివద్ధిని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను దష్టిలో ఉంచుకొని.. సమస్యగా పరిగణిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకునికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీని ఆశీర్వదిస్తూ మరోసారి అసెంబ్లీకి పంపాలని ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్ , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి ,సీతారాం ,తూర్పాటి కృష్ణ, వస్పరీ మల్లేష్, కేశిరెడ్డి పద్మారెడ్డి ,రావుల శ్రీనివాస్‌గౌడ్ ,ఆయా కాలనీల అధ్యక్ష ,కార్యదర్శులు, పలు విభాగాల కమిటీ సభ్యులు ,ఉద్యమకారులు, అభిమానులు, ఆయా కాలనీలో వాసులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలో హైదరాబాద్ అభివృద్ధి



నవతెలంగాణ-సంతోష్ నగర్

టీడీపీ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి చెందిందని ఎన్టీఆర్ అభిమానం అసోసియేషన్ ఓల్డ్ సిటీ ఇన్‌చార్జి బర్లశ్రవణ్ కుమార్ అన్నారు. టీడీపీ ఆధ్వర్యం లో చంద్రబాబుకు మద్దతుగా ఆదివారం ఆయన మాట్లాడారు. ప్రతి నిరుపేద విద్యార్థి ఆస్ట్రేలియా, అమెరికా, యూఎస్‌లో చదువుతున్నారంటే హైదరాబాద్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోని విద్య వైద్య ఆరోగ్య భవన హైటెక్ సిటీ 2000 టు కే విజన్, విద్యార్థులకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఉద్యోగాలు వచ్చాయన్నారు. యాకుత్ పురా నియోజకవర్గం కుర్మ గూడ డివిజన్ నుంచి విద్యార్థులు బయట దేశంలో ఉద్యోగాలు చదువుతున్న అంటే సీఎం చంద్రబాబుతోనే సాధ్యమైంది అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు అన్ని రంగాల రాణిస్తున్నారంటే, హైటెక్ సిటీ ప్రపంచ దేశాలకే దిక్సూచిగా నిలిచిందంటే చంద్రబాబుతోనే సాధ్యమైందన్నారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పదవి దక్కించుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టింపు లేదని ప్రశ్నించారు. వైసీపీ దుర్మార్గ ప్రభుత్వానికి ప్రజలు సమాధి కట్టే రోజులు దగ్గరపడ్డాయన్నారు. వ్యవస్థలను అడ్డం పెట్టుకుని వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును అరెస్టు చేయించిందని మండిపడ్డారు. దేశంలో సీఎం జగన్ అంత అవినీతిపరుడు ఎవరూ లేరని, తాను జైలులో ఉన్నందున ప్రతిపక్ష నేతలు కూడా జైలులో ఉండాలని కోరుకున్న వ్యక్తి జగన్‌రెడ్డి అని విమర్శించారు. ప్రగతిపథంలో నడిచే రాష్ట్రాన్ని తన అవినీతి కూపంతో జగన్ వెనక్కి నెట్టాడన్నారు. మంత్రులంతా తమ శాఖల విషయాలను మరచిపోయి ఇతం అంశా లపై మాత్రం మాట్లాడు తుండడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వచ్చి రానున్న ఎన్నికల్లో విజయం సాధించి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు. అభిమానులు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామిని దర్శించుకున్న మంత్రి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ-సంతోష్ నగర్

చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని శ్రీ ధ్యానాంజనేయస్వామిని ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ అడ్వైజర్ కమిటీ సభ్యులు కె. లక్ష్మారెడ్డి, స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు ఆలయ ఈవో శ్రీనివాస్ శర్మ, అర్చకులు, ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారు అలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హనుమాన్ ఆలయం ఎదురుగా వంగ అనంత రెడ్డి గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనానికి మంత్రికి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పండితులు, అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ఈవో వారిని ఘనంగా టసన్మానించి స్వామి వారి ప్ర సాదాలను అందజేశారు. ఆలయ చైర్మెన్ నల్ల రఘుమారెడ్డి, వేద పండితులు భార్గవ శర్మ, అర్చకులు జయశంకర్ శుక్ల, అంబా ప్రసాద్, సంతోష్ కుమార్ , పీతాంబర శర్మ, చంద్రమ శుక్ల, ప్రవీణ్ కుమార్ శర్మ, భక్తులు మదుసాగర్, యాదగిరి ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి ఎల్లయ్య

నవతెలంగాణ -ఎల్‌బీనగర్

సమస్యలు పరిష్కరించాలని సరూర్ నగర్‌లో ఆశావర్కర్లు ఆదివారం నిరసన వ్యక్తం చేసి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారికి సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి ఎల్లయ్య మల్లెపాక వీరయ్యలు మద్దతు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పకపో వడంతో ఆశా వర్కర్లు చాలా ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు . ఒక మహిళ మంత్రిగా ఉండి ఆశావర్కర్లపై జరిగిన లాఠీచార్జిని వ్యతిరేకించకపోవడం శోచనీయం అన్నారు. ఆశా వర్కర్లకు రూ. 18 వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలాపూర్ ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షులు నీలావతి, ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, సరూర్ నగర్ అధ్యక్షులు రమ్య, ప్రధాన కార్యదర్శి హేమలత, కష్ణవేణి, శ్యామల, ఆశా వర్కర్లు సంతోష, శోభ, వసంత, అశ్విని, భార్గవి, మహేశ్వరి, అన్నపూర్ణ, సంధ్య, శిల్ప తదితరులు పాల్గొన్నారు.



ఆటోనగర్ కార్గో ఏజెంట్‌కు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-హాయత్ నగర్

కార్గో,లాజిస్టిక్ సర్వీస్ (హైదరాబాద్ రీజియన్) కు చెందిన అన్ని ఏజెంట్ల కన్నా ఆటోనగర్‌లో ఉన్న కార్గో ఏజెంట్ పారంద సాయి అత్యధికంగా బిజినెస్ నిర్వహించినందుకు, ముఖ్యంగా కస్టమర్లకు మంచి సర్వీస్ అందిస్తున్నందుకు టీఎస్ ఆర్టీసీ ఎండీ వీ సీ సజ్జనార్, ఆర్టీసీ వైస్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ చేతుల మీదుగా పారంద సాయికి ఆదివారం ఉత్తమ అవార్డును అందజేశారు. అదేవిధంగా కస్టమర్లకు ఉత్తమమైన సేవలందిస్తున్నందుకుగాను అభినందనలు తెలియజేసి ఇంకా ఉన్నత స్థాయికి చేరే విధంగా సేవలందించాలని, పారిశ్రామికవేత్తలకు అతి చేరువలో ఉన్న కార్గో సర్వీస్‌ను వినియోగించుకోవాలన్నారు. పార్శిళ్లను క్షేమంగా భద్రంగా చేరవేస్తా మని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్గో బిజినెస్ హెడ్ సంతోష్ కుమార్,గిరి మహేష్ కుమార్,అమరేందర్ రాజు,శ్రవణ్ కుమార్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కారులో నోట్ల కట్టలు..

- రూ.20 లక్షలు సీజ్



నవతెలంగాణ-సంతోష్ నగర్

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలీసులు జరుపుతున్న తనిఖీల్లో నోట్ల కట్టలు దొరుకుతున్నాయి. రెండు రోజుల క్రితం ఓ వాహనంలో తరలిస్తున్న రూ.25లక్షలను షాఇనాయత్ గంజ్ పోలీసులు సీజ్ చేయగా శనివారం ఐఎస్ సదన్ పోలీసులు రూ.20లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. డీఎంఆర్ఎల్ చౌరస్తా వద్ద ఉన్న సాయిబాబా ఆలయం వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఓ కారులో రూ.20 లక్షల నగదు గుర్తించారు. అందుకు సంబం ధించిన పత్రాలను చూపించాలని కోరగా కారులో ఉన్న వారు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కాగా తాము 101 ఎకర్స్ రియల్ ఎస్టేట్ కంపెనీకి చెందిన వ్యక్తులమని నాగరాజు, శ్రీకాంత్ రెడ్డి చెప్పినా నగదుకు సంబంధించిన ఆధారాలు చూపించలేదు. దీంతో నగదును సీజ్ చేశారు.



సీసీ కెమెరాలతో దొంగతనాలకు అడ్డుకట్ట

- సీఐ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-తుర్కయంజాల్

సీసీ కెమెరాలతో దొంగతనాలకు అడ్డుకట్ట వేయవచ్చునని హాయత్‌నగర్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూర్ గ్రామం 15వ వార్డ్ లోని శ్రీ వెంకటాద్రి నగర్ కాలనీలో సీసీ కెమెరాలను ఎస్ ఐ సురేష్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డ్ కౌన్సిలర్ వేముల స్వాతి, బీఆర్ఎస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ నక్క రమేష్ గౌడ్, బీఆర్ఎస్ 15వ వార్డ్ అధ్యక్షుడు దోమలపల్లి శివ కుమార్, మాజీ వార్డ్ మెంబెర్ వెంకటేష్,కాలనీ కమిటీ సభ్యులు కాలనీ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ 'ఎల్బీనగర్' ఎస్టీ మహిళా కమిటీ అధ్యక్షురాలుగా బుజ్జి గోపాల్ నాయక్

నవతెలంగాణ - హస్తినాపురం

మహిళలు ఎంచుకున్న రంగాల్లో ముందుంటూ తోటి వారికి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యం లో బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ మహిళా కమిటీలను ఆయా డివిజన్‌ల పార్టీ ప్రతినిధులతో సమావేశమయ్యి ఏర్పాటు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గ ఎస్టీ మహిళా కమిటీ అధ్యక్షురాలు గా హస్తినాపురం డివిజన్ కి చెందిన బుజ్జి గోపాల్ నాయక్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుజ్జి గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే, పార్టీ నాయకులు తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ శ్రీనివాస్ నాయక్, పార్టీ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి,ఆది లక్ష్మి, గోపి అనిత, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రణాళికబద్ధంగా నియోజకవర్గం అభివృద్ధి



- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- చైతన్యపురి

ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్టు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఫేస్ 1,2,3 లలో దాదాపు రూ. రెండు కోట్ల 25 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేయబోయే మంచినీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన, రూ .46 లక్షలతో జనప్రియ గార్డెన్ నుండి హరిపురి కాలనీ వరకు నిర్మించబోయే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, జనప్రియ గార్డెన్ అసోసియేషన్ బిల్డింగ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రీడింగ్ రూమ్ ను స్థానిక కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి తో కలిసి ఆదివారం మంత్రి ప్రారంభించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. వేల కోట్లతో అభివృద్ధి పనులను శరవేగంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, పార్టీ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నాయకులు సాజీద్, రామాచారి, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, కంచర్ల శేఖర్, కొండ్రు శ్రీనివాస్, లింగ స్వామి గౌడ్, ఎస్కే మహమ్మద్, ఇస్మాయిల్, సంతోష్, శ్రీకాంత్ గౌడ్, అల్లావుద్దీన్ పటేల్, రహీం, కాలనీవాసులు పర్వత రెడ్డి ,నర్సింహారెడ్డి, జంగారెడ్డి, భూపాల్ రెడ్డి, రమణారావు, బాపన్న, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థిగా దేప భాస్కర్ రెడ్డి..?

- సర్వేలన్నీ దేప వైపే..
- సీనియర్ల ఆశీస్సులు ఉండడం దేపకు కలిసి వచ్చే అంశం



నవతెలంగాణ- చైతన్యపురి

కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా దేప భాస్కర్ రెడ్డికి టికెట్ దాదాపుగా ఖాయమైనట్లు తెలుస్తుంది. వారం రోజుల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థుల మొదటి లిస్టు వస్తుండడంతో ఆశావా హుల్లో రోజురోజుకు ఉత్కంఠ నెలకొంది. మహేశ్వరం నుంచి సీనియర్ నాయకులైన దేప భాస్కర్ రెడ్డి వైపై అధిష్టానం మొగ్గు చూపినట్టు సమాచారం. 10 ఏండ్లు ప్రతిపక్షంలో ఉన్న ప్రభుత్వంపై పోరాటం చేస్తూ అనేక కేసులపాలై అయినా ఎక్కడా బెదరకుండా ఉంటూ ప్రజల వైపు నిలబడడంతో సీనియర్లందరూ దేప భాస్కర్ రెడ్డి వైపై మొగ్గుచూపుతున్నట్లు వినికిడి. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలలో కూడా క్యాడర్ ను కాపాడుకుంటూ వస్తూ పార్టీ బలోపేతానికి ఎంతో కషి చేశారని మంచి పేరుంది. ప్రతీ కార్యకర్తకు నాయకునికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తన సమస్యగా భావించి అందరి మన్ననలు పొందుతున్నాడు. దేప భాస్కర్ రెడ్డికి టికెట్ ఇస్తే కార్యకర్తలు ఉత్సాహంతో పని చేస్తారని నాయకులు అనుకుం టున్నారు.అన్ని సర్వే లు కూడా భాస్కర్ రెడ్డి కే టికెట్ ఇస్తే బాగుంటుంది అని అధిష్టానం ఇచ్చినట్టు సమాచారం. ఎంతోమంది ఈ పదేండ్లలో పార్టీలోకి వచ్చి పోయిన, పార్టీని నమ్ముకొని ఉన్న భాస్కర్ రెడ్డికే టికెట్ వస్తుందని ఆయన అనుచరులు భావిస్తున్నారు.

అభివృద్ధిలో 'తుర్కయంజాల్'ను ముందుంచుతా



- చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయజంజాల్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుంచుతానని చైర్ పర్సన్ అనురాధరాంరెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ 24వ వార్డులో ఆపిల్ అవెన్యూ, శ్రీరంగాపురం, సాయినాథ్, బాలాజీ, ఇందిరమ్మ, ప్రకాష్ నగర్, మీదాని కాలనీలలో సుమారు రూ. 65 లక్షల బడ్జెట్‌తో అభివద్ధి పనులు ప్రారంభించి, ప్రకతి వనం పనులకు వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ తో కలిసి చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బొక్క వంశీధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా,చిన్న రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమణ విశ్వం, లింగ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఆంజనేయులు, యాదవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ నేత,మల్లా రెడ్డి,ప్రభాకర్, హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

నియంత పాలనకు చరమగీతం పాడాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు.ఆదివారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్‌లో 18 డివిజన్ అయోధ్య నగర్ ఫేస్ 1, 2, బాలాపూర్, సాయి నగర్‌లలో నిర్వహించిన ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో మేయర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉప్పనూతల ప్రతాప్ రెడ్డి, కార్పొరేటర్లు బండారి మనోహర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నేనావత్ బాలు నాయక్, అల్వాల్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సుధీర్‌రెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ-వనస్థలిపురం

హైకోర్టు కాలనీ నందు వనస్థలిపురం తూర్పు 22 కాలనీల అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఎర్పాటు చేసిన సన్మాన సభలో పలు కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ లారీల అడ్డా విషయంలో గత 15 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న 22 కాలనీల ప్రజలకు విముక్తి కలిగిస్తూ లారీల అడ్డాను పక్కనే ఉన్న 12 ఏకరాల టీఎస్ఐఐసీ ప్రభుత్వ స్థలంలోకి మార్చి అటు ప్రజలకు,ఇటు లారీ అసోసియేషన్ ఇద్దరికీ పరిష్కారం చూపినటువంటి నాయకుడు సుధీర్ రెడ్డి అన్నారు. వారు అనుకుంటే ఏదైనా పనిని దగ్గరుండి పూర్తి చేసేదాకా పోరాటం చేస్తారన్నారు. సుధీర్ రెడ్డి నాయకత్వం మరోసారి బలపరుస్తామని చెప్పి వారికి మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క వాగ్దానం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎల్బీనగర్ చౌరస్తా అని ఫ్రీ సిగ్నల్ చౌరస్తాగా మార్చడం జరిగిందన్నారు. ఎస్.ఆర్.డి.పీ.పనుల్లో భాగంగా దాదాపు 658 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఆలేఖ్య టవర్స్ వద్ద సెకండ్ లెవెల్ నూతన స్కై ఫ్లైఓవర్ నిర్మాణ పనులు గతంలో ప్రారంభమయ్యాయని.. వచ్చే నవంబర్ చివరి వరకు పూర్తిస్థాయిలో పనులు పూర్తి కావడం జరుగుతుందని తెలిపారు. పనులు పూర్తి అయ్యాక ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఉండవని తెలిపారు. రాబోయే రోజుల్లో మెట్రో రైలును హాయత్ నగర్ వరకు తీసుకొనిపోవడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. నాగోల్ దగ్గర నూతన సైకిల్ ట్రాక్ నిర్మాణ పనులు కూడా ప్రారంభించినట్టు చెప్పారు. ఎన్నో ఏండ్లుగా రిజిస్ట్రేషన్ సమస్యలు ఎదుర్కొంటున్న వారికి 118 జీ.ఓ.తెచ్చి వారికి ఊరట కలిగించామన్నారు. తొమ్మిదేండ్లలో జరిగిన అభివద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి మరోసారి రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ పాలనను కొనసాగిం చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కావున ప్రజలంతా చర్చించుకొని తనను మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు మాజీ కార్పొరేటర్లు సామ తిరుమల రెడ్డి,కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,జక్కిడి మల్లారెడ్డి,భాస్కర్ సాగర్, ఈస్టర్న్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దీపావళి శ్రవణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ లక్ష్మణ్ రెడ్డి,కోశాధికారి బాదం శ్రీనివాసులు,గౌరవ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, నరసింహారావు, ఉపాధ్యక్షులుగా మధుసూదన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,భారత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

లక్ష్యం వైపు పయనించాలి : నరేందర్ యాదవ్



నవతెలంగాణ-జవహర్‌నగర్

చిన్నారులు మంచి లక్ష్యాన్ని ఎంచు కొని పయనిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని తైక్వాండో మాస్టర్ నరేందర్ యాదవ్ అన్నారు. ఆదివారం కార్పొరేషన్‌లోని 26వ డివిజన్‌లోని కమ్యూనిటీహాల్లో తైక్వాండో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారిక బెల్టులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ నరేందర్ యాదవ్ మాట్లాడుతూ.. శారీరక ధృఢత్వానికి, మానసిక ప్రశాంతతకు తైక్వాండో దోహదపడుతుందని, విద్యార్థి దశచాలా విలువైనదని తెలిపారు. విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో నైపుణ్యం చాటాలన్నారు. అనంతరం పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన తైక్వాండో సీనియర్ విద్యార్థి ఎస్. ప్రవీణ్ కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, తైక్వాండో విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లంబర్ శాగంటి ప్రవీణ్‌కుమార్ అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

పని కోసమని ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్లంబర్ అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... కార్పొరేషన్‌లోని అంబేద్కనగర్ సండే మార్కెట్ ప్రాంతంలో శాగంటి ప్రవీణ్ కుమార్, భార్య మౌనికతో కలిసి నివాసముంటున్నాడు. ప్రవీణ్‌కుమార్(31) ప్లంబర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఈ నెల 8న భువనగిరిలోని హనుమాన్వాడలో పనికోసమని వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. గత కొంతకాలంగా ఇద్దరి మధ్య మనస్పార్థలతో గొడవలు చోటుచేసుకుంటున్నాయని మౌనిక తెలిపింది. తోటి స్నేహితుడైన బేసి కృష్ణ శుక్రవారం సికింద్రాబాద్ బస్టాప్లో ప్రవీణ్ కుమార్‌ను వదిలి వెళ్లాడని తెలిపారు. ప్రవీణ్ కుమార్ ఆచూకి కోసం చుట్టు ప్రక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మధుర చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ చక్రిపురంలో కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య క్యాంప్‌లో మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం చైర్మెన్ పత్తికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పత్తికుమార్ మాట్లాడుతూ.. రాగిడి లక్ష్మారెడ్డి పేద ప్రజల కోసం ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషం అన్నారు. ఇలాంటి నాయకుడిని అసెంబ్లీకి పంపిస్తే మరెన్నో సేవలు చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాఘవరెడ్డి, అంజిరెడ్డి, చర్లపల్లి డివిజన్ నాయకులు పోచయ్యగౌడ్, గోపాల్ యాదవ్, శ్రవణ్ కుమార్‌గౌడ్, రామలింగం, సింగం కిరణ్, సందీప్ గౌడ్, మధు, ప్రవీణ్, టీం ఆర్‌ఎల్‌ఆర్ సభ్యులు నర్సింహారెడ్డి, సమద్, శివ పాల్గొన్నారు.

అనుపురం ఫంక్షన్‌హాల్‌లో బీఆర్‌ఎస్ విస్తృత స్థాయి సమావేశం



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ అనుపురం ఫంక్షన్‌హాల్‌లో బీఆర్‌ఎస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తన మీద నమ్మకంతో టికెట్ ఇచ్చారని తెలిపారు. ఈ రెండు నెలలు కష్టపడి తనను గెలిపిస్తే వచ్చే ఐదేండ్లు మీ కోసం ఎల్లవేళలా పని చేస్తానని హామీ ఇచ్చారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అందనివారికి ఎన్నికల తర్వాత తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. డివిజన్‌లో ఒక గ్రంథాలయం మంజూరు చేయించానని చెప్పారు. ఏఎస్‌రావు నగర్‌లో సెటిలర్ అనే పదం ఉండొద్దని, ఈ గడ్డమీద నివశిస్తున్న అందరూ తెలంగాణ వాసులనే అన్నారు. హైదరాబాదును ఐటీ రంగంలో అభివృద్ధి చేసిన చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండించారు. మైనార్టీలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పాడు. కార్యక్రమంలో కాసం మహిపాల్‌రెడ్డి, తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, గొల్లూరు అంజయ్య, బేతాళ బాలరాజు, మురళీ పంతులు, షేర్ మణెమ్మ, కందుల లక్ష్మీనారాయణ, పెద్దాపురం కుమారస్వామి, శోభా రెడ్డి దుర్గ, రామ తులసి, రమేష్ చారి, దత్తు, రియాజ్, అనుబంధ సంస్థల అధ్యక్షులు సురేందర్ చారి, శ్రీనివాస్ గౌడ్, నారా జనార్ధన్, కే కృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుగైన సదుపాయాల కల్పనే ధ్యేయం



కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ తెలిపారు. ఆదివారం వార్డు పరిధిలో రూ.34 లక్షల నిధుల వ్యయంతో నిర్మించే అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం కౌన్సిలర్ కొడే మహేష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే మున్సిపాలిటీలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని అన్నారు. మంత్రి చామకూర మల్లారెడ్డి, చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డిల సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మర్రి నర్సింహారెడ్డి, వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు కొడే శ్రీశైలం, మర్రి విక్రంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



నవతెలంగాణ-ఉప్పల్

రజక సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం రామంతాపూర్ డివిజన్ రజక సంఘం ఆధర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అన్ని కుల సంఘాలకు చేయూతను అందించి వారికి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు లింగమయ్య, జనరల్ సెక్రటరి దానయ్య, బీఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బండారి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పిఎం.కుమార్(బుచ్చి), అతడి మిత్ర బృందం బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి లక్ష్మారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బండారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో గులాబీ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో శేఖర్, కుమార్, హనుమాన్ సింగ్, బి.కిరణ్ కుమార్, కిషన్, డి.రవి, బాబు యాదవ్, పి.నాగిరెడ్డి, శ్రీధర్ చారి పాల్గొన్నారు.

అవగాహనతో ఆర్థరైటిస్ సమస్యలు దూరం

- లక్షణాలు కనిపించగానే వైద్యులను సంప్రదించాలి
- కిమ్స్ ఆస్పత్రి రుమటాలజిస్టు డాక్టర్ శరత్ చంద్రమౌళి
- ఆర్థరైటిస్ అవగాహన నడక



నవతెలంగాణ-సిటీబ్యూరో

సరైన అవగాహన ఉంటే ఆర్థరైటిస్ వల్ల వచ్చే సమస్యలు చాలా వరకు దూరం అవుతాయని, ఈ విషయంలో వైద్యుల సూచనలను పాటిస్తూ ఎప్పటికప్పుడు తగిన పరీక్షలు చేయించుకుంటే ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని కిమ్స్ ఆస్పత్రికి చెందిన రుమటాలజిస్టు డాక్టర్ శరత్ చంద్రమౌళి అన్నారు. నెక్లెస్ రోడ్డులో ఆదివారం ఆర్థరైటిస్ అవగాహన నడక నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శరత్ చంద్రమౌళి మాట్లాడుతూ, ఆర్థరైటిస్ ఏ వయసు వారికైనా రావచ్చని, అది వచ్చినంత మాత్రాన ఎలాంటి ఇబ్బందీ పడాల్సిన అవసరం లేదని చెప్పారు. కేవలం జీవనశైలిలో కొద్దిపాటి మార్పులు చేసుకుంటూ, వైద్యులు సూచించిన మందులు వాడుతుంటే ఆర్థరైటిస్ ఇబ్బందులు చాలా వరకు దూరం అవుతాయని చెప్పారు. అయితే, ప్రధానంగా సమాజంలో ఆర్థరైటిస్‌పై పోరాడాలన్న ఒక స్ఫూర్తి రావాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని కోట్ల మందికి ఆర్థరైటిస్ సమస్య ఉంది. అయినా, ఇప్పటికీ దానిపై పూర్తిస్థాయి విజయం సాధించడం సాధ్యం కాలేదని, అలాగే చాలామంది దాని గురించి బయటకు చెప్పుకోలేక పోతున్నారన్నారు. ఈ మౌనాన్ని ఛేదించాలన్న ఉద్దేశంతోనే ఈ నడక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిద్వారా ముందుగా అందరికీ ఈ సమస్యపై అవగాహన పెంచి, స్ఫూర్తినిచ్చి, అందరూ దీని గురించి చర్చించేలా చేశారు.



ఆర్థరైటిస్‌ను నివారించడం ఎలా, ఒకవేళ వస్తే ఏం చేయాలి, ముందుగా గుర్తించాల్సిన ప్రాముఖ్యం ఏంటన్నది అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, కళాశాల విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు పాల్గొని ఆర్థరైటిస్ ప్రాధాన్యంపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిమ్స్ ఆస్పత్రుల చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.భాస్కర్‌రావు, డైరెక్టర్ మారుతి దాసరి, యాంకర్ సౌమ్య, నటుడు కార్తీక్ రత్నం, నిర్మాత యాదగిరి రాజు, బద్రుకా కళాశాల కార్యదర్శి కృష్ణ బద్రుకా హాజరయ్యారు. ఉదయం ఆ గంటలకు రిజిస్ట్రేషన్లు ప్రారంభించి, 6.30 గంటలకు నడక మొదలు పెట్టారు. 7 గంటల తర్వాత.. ఇప్పటికే ఆర్థరైటిస్ వచ్చిన వారు ఎప్పటికప్పుడు తగిన మందులు వాడుతూ, జీవనశైలి మార్పులు చేసుకుని విజయవంతంగా దాన్ని అధిగమించిన పలువురు తమ విజయగాథలను వివరించారు. 7.30 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 9 గంటల తర్వాత కార్యక్రమం ముగిసింది.

వివాదాస్పదమైన శిలాఫలకం

- ఈ నెల 5న సొసైటీ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన
- లక్ష్మాపూర్ పేరు లేకపోవడంతో గ్రామస్తుల ఆగ్రహం
- సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



నవతెలంగాణ-శామీర్‌పేట్

శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని 165 సర్వే నెంబరు (పాతరికార్డు ప్రకారం)లో సొసైటీ నూతన భవన నిర్మాణం కోసం ఈ నెల 5న మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకం వివాదాస్పమైంది. శిలాఫలకంలో లక్ష్మాపూర్ గ్రామం పేరు లేకపోవ డంతో ఆదివారం లక్ష్మాపూర్ గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. అయితే గ్రామానికి సంబంధించిన సమస్య కావడంతో ఈ సమావేశంలో పార్టీల కతీతంగా నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులందరూ పాల్గొని చర్చించా రు. తమ గ్రామ పరిధిలో సొసైటీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన శిలాఫలకంలో తమ గ్రామం పేరు లేకపోవడంతో గ్రామస్తులు ముక్త కంఠంతో ఖండించారు. శిలాఫలకంపై పేరు లేకపోవడం అన్నది చాలా సున్నితమైన అంశమని మనోభావాలు దెబ్బతినే ప్రమాదం ఉందని భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. వెంటనే శిలాఫలకంలో మార్పు చేసి లక్ష్మాపూర్ గ్రామం పేరు లిఖించాలన్నారు. జిల్లా పేరు కూడా తప్పుగా నమోదు చేశారని దాన్ని కూడా సరి చేసి నూతన శిలా ఫలకం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. లేనిచో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. శిలాఫలకంపై గ్రామం పేరు మర్చిపోవడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారా? సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోమని అడిగారా? అని గ్రామ సర్పంచ్ సింగం ఆంజనేయులు, ఉప సర్పంచ్ కటికెల వైద్యనాథ్, స్థానిక ఎంపీటీసీ పారుపల్లి నాగరాజును గ్రామస్తులు నిలదీశారు. దీనికి ఉప సర్పంచ్ వైద్యనాథ్ సమాధానమిస్తూ కనీసం మాకు ఆహ్వానం కూడా లేదని తెలిపారు. మండల రైతుబంధు కమిటీ అధ్యక్షులు శ్యామలకు కూడా ఆహ్వానం లేకపోవడం విడ్డూరమన్నారు. రెండు గ్రామాల మధ్య చిచ్చు పెట్టే విధంగా శిలాఫలకం ఏర్పాటు చెయ్యొదని, పేర్లు సరిచేసి నూతన శిలాఫలకం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ మండల నాయకుడు బండి జగన్నాథం మాట్లాడుతూ.. గ్రామం పరువు తీసే విధంగా ఉందన్నారు. అనంతరం యువ నాయకులు క్యాతం మధు కృష్ణ మాట్లాడుతూ.. లక్ష్మాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేసిన శిలాఫలకంపై లక్ష్మాపూర్ గ్రామం పేరు పెట్టకపోవటం కరెక్ట్ కాదన్నారు. మూడు చింతలపల్లి మండల కేంద్రం పేరు మూడు చింతలపల్లి- లక్ష్మాపూర్‌గా మారిస్తే బాగుంటదని, దీనికోసం మన ప్రయత్నాలు ప్రారంభించాలని మధు కృష్ణ కోరారు. ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు మాట్లాడుతూ.. దీనిపై ఆదేరోజు సర్పంచ్ సింగం ఆంజనేయులుతో కలిసి మూడుచింతలపల్లి తహశీల్దార్ , ఎంపీడీఓ ని, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డిని వివరణ కోరామని, మాకు కూడా గ్రామంపై అభిమానం ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు జరిగినప్పుడు జాగ్రత్త వహిస్తామని హామీ ఇచ్చారన్నారు. తదనంతరం సర్పంచ్ సింగం ఆంజనేయులు మాట్లాడుతూ.. ఇది అధికారుల పొరపాటు వల్ల జరిగిందని, పేర్లనూ సరిచేసి నూతన శిలాఫలకం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం యువజన సంఘాల నాయకులు శిలాఫలకం వద్ద నల్ల బట్టతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సింగం ఆంజనేయులు, ఉప సర్పంచ్ కటికెల వైద్యనాథ్, స్థానిక ఎంపీటీసీ నాగరాజు, వార్డు సభ్యులు తోట పరమేశ, యువ నాయకులు క్యాతం మధు కృష్ణ, కాంగ్రెస్ నాయకుడు బండి జగన్నాథం, గ్రామ జేసీ చైర్మెన్ భాగయ్య, సత్యనారాయణ, ప్రభాకర్, నర్సింగ్‌రావు, చినలచ్చ శ్రీనివాస్ , ఉపేందర్‌రావు, రవి, కరుణాకర్, రాకేష్, రవీందర్, ఎల్లం, నవీన్, కరుణాకర్, శ్రీనివాస్, సాయిచారి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



నాలుగో రోజు శాంతియుత సమ్మె



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల టెక్నికల్ వింగ్ వారు ఉద్యోగ భద్రతచ వాకి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న శాంతియుత సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని డీపీఎం, మండల పంచాయతీ ఆపరేటర్లు, గ్రామస్థాయి పంచాయతీ ఈ-ఆపరేటర్లు కలెక్టరేట్ ఎదు శాంతియుత సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ మేరకు వారు ఈ పంచాయతీ ఆపరేటర్లు వినూత్నంగా ఒంటికాలుతో ప్రభుత్వానికి వినూత్న నిరసన తెలిపారు. పుష్పగుచ్ఛంతో తమ న్యాయమైన డిమాండ్లను విన్నవించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి డీపీఎం ఆరిఫ్, నరేష్, పంచాయతీ ఆపరేటర్లు దశరథ, రాము, నాగరాజు, అభిలాష్‌రెడ్డి, పారిజాత, అరుణ, అపర్ణ, శారద, చంద్రప్రియ, శ్రీకాంత్, సురేష్, ప్రవీణ్, నాగరాజు, ప్రేమ్, విజయ్, భరత్, శ్రావణ్, సంతోష్, నాగరాజు, నరేందర్, తేజస్విని, రేణుక, భాగ్యలక్ష్మి, ఉదయ్, గ్రామస్థాయి పంచాయతీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

71వ వారం అంబేద్కర్ జ్ఞానమాల



నవతెలంగాణ-కాప్రా

జమ్మిగడ్డ బీజేఆర్ కాలనీలో 71 వ వారం అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావుపూలే, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు హ్యూమన్ రైట్స్ ప్రతినిధి కే. శ్రీనివాస్, సాయి నగర్ అధ్యక్షులు నరసింహ పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని చదవాలన్నారు. కార్యక్రమంలో బీజేఆర్ కాలనీ అధ్యక్షులు ఎస్.ఏ రహీం జ్ఞానమాల టీం సభ్యులు నరసింహ చారి, రవి నాయక్, దయానంద్, నరేంద్ర రావు, నాగేష్, చందు, శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో (1998-99) బ్యాచ్ విద్యార్థులు నారాయణ మినీ గార్డెన్‌లో 25 ఏండ్ల తర్వాత స్నేహితులందరూ ఒక చోట కలుసుకొని ఆత్మీయతను పంచుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను సన్మానించారు. జీవితంలో సాధించిన విజయాలు, చదువుకున్న ఆనాటి రోజుల మధురస్మృతులను వేదికపై వ్యక్త పరిచారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్‌శర్మ, భద్రారెడ్డి, కృపానందం, సుధీర్రెడ్డి, సాయిరెడ్డి, రమేశ్, లక్ష్మీనారాయణ, విఠల్, సలీం, హనుమంతరెడ్డిలను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఘట్కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, శ్రీరంగన థ వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మెన్ రాజేశ్‌గౌడ్, ఘట్కే సర్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధానకార్యదర్శి గుండ్ల రామతీర్థ, పోచారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు సురేఖనాయక్, ఘణాపూర్ పంచాయతీ సభ్యులు హేమంత్‌గౌడ్, మేడ్చల్ కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు నానావత్ సురేఖనాయక్, సుధాకర్, రామునాయక్, సహదేవ్, రాంబాబు, పండు, హరికుమ్మార్, జగదీష్, హరికృష్ణ పాల్గొన్నారు.

భారత్‌ను ప్రపంచ పటంలో పెట్టిన ఘనుడు అంబేద్కర్



నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రపంచ దేశాలలోనే అత్యుత్తమైన ప్రజాస్వామిక దేశంగా భారతదేశాన్ని ప్రపంచపటంలో పెట్టిన ఘనుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని వేముల మహేష్‌గౌడ్ అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 130వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేముల మహేష్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి ఒక దిశ చూపిన మహనేత అంబేద్కర్ అని అన్నారు. 60 దేశాల రాజ్యాంగాన్ని చదివి మన భారత దేశానికి అనుగుణంగా కుల, మత, ప్రాంతాలకి అతీతంగా రూపొందించారు. ఆయన ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అందరిని భాగస్వామ్యులను చేస్తున్న ప్రబుద్ధ భారత్ ప్రతినిధులుని అభినందించారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దాస, మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, కే.నర్సింగ్ రావు, అనిత, వెంకటేష్, లతారెడ్డి, బాలయ్య, నర్సింహా, ఎస్ .సురేష్ నాయక్, రాజేష్ కుమార్, పి.సదానందం, కే.మహిపాల్, కే.సత్యం, ఈ.చందు, ఎం.చంద్రయ్య, వై.వెంకటేశ్వర్ రావు, ఎం.రాజు, బి.వెంకటేష, పి.పరుశురాములు, బి.ఎల్లయ్య జి.అంజయ్య, బి.గణేష్ గౌడ్, ఆర్.చంద్ సింగ్, జి.సుమన్, ఈ.కరుణాకర్, ఎస్.శివాజీ నాయక్ సి.భాస్కర్, బి.రమేష్, చల్లాపురం నారాయణ, అనిల్, అక్షయ్, దుర్గ, రాంబాబు, డి.దేవేందర్, జి.రమేష్, ఎస్.కృష్ణం రాజు, ఎల్లేష్, సి.నిఖిల్, సి.ఉపేందర్, ఈ.విష్ణు, జి.సచిన్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయం కమిటీ అధ్యక్షుడిగా దాసరి కృష్ణ



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని శివాలయం కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. శివాలయం నూతన అధ్యక్షులుగా దాసరి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దాసరి కృష్ణ మాట్లాడుతూ చిల్కానగర్ గ్రామ పెద్దలు సహకారంతో రాబోవు రెండు సంవత్సరాలలో శివాలయాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. తనను అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శంభు ప్రసాద్ ,చంద్రారెడ్డి, రాజయ్య మాజీ అధ్యక్షులు రమేష్, జల్లీ మోహన్, గోనే అంజయ్య, జగదీష్, మొట్టే రమేష్, అమూర్తరావు ,బలరాం, రామకృష్ణ, పున్నం రాజ్, నర్సింగరావు, మధుసుదన్ రెడ్డి, రవీందర్, రవీందర్ రెడ్డి, రాజ్ కుమార్, నరేష్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల ఆత్మగౌవర సభకు తరలిన నాయకులు



నవతెలంగాణ-మేడ్చల్

నగరంలోని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన ముదిరాజుల ఆత్మగౌరవ సభకు మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులకు చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు కేటాయించాలని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను డి క్యాటగిరి నుంచి ఏ క్యాటగిరిలో చేర్పించాలని అన్నారు. 18 ఏండ్లు నిండిన ముదిరాజ్‌లకు మత్స్యకారుల సంఘంలో ఎలాంటి పరీక్ష లేకుండా సభ్యత్వం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం యూత్ ఉపాధ్యక్షుడు దేవేందర్, జీ.పరమేష్, హరిబాబు, పుట్నాల రాజు, సురిబాబు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
సోమవారం | అక్టోబర్ 09, 2023 | www.navatelangana.com

ప్రజా సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని తన నివాసం వద్ద కార్యాలయంలో కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : శంభీపూర్ క్రిష్ణ



నవతెలంగాణ-దుండిగల్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ, బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఆదివారం శంభీపూర్‌లోని కార్యాలయంలో కలిశారు. ప్రజా సమస్య వారు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎటువంటి సమస్యలు ఉన్నతన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారంలో ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

ఫాక్స్ సాగర్‌లో చేప పిల్లలు విడుదల

- **ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ ఫాక్స్ సాగర్ చెరువులో ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మేడ్చల్ జిల్లా డి.ఎఫ్.ఓ బి పూర్ణిమ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో- పరేటివ్ చైర్మెన్ మన్నె రాజుతో కలిసి ఫాక్స్ సాగర్‌లో 2.95 లక్షల చేప పిల్లలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద విడుదల చేసారు. అనంతరం మత్సహకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మత్స్య వృత్తి పై ఆధారపడిన మత్స్యకారుల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయి. మత్స్యకారుల బతుకుల్లో వెలుగులు నింపాలని తలంపుతో సీఎం కేసీఆర్ 2016లో ఉచిత చేప పిల్లల పంపిణీని ప్రారంభించారు. సీఎం కేసీఆర్ ప్రారంభించిన ఈ పథకం మత్స్యకారులకు వరంలా మారి వారి జీవితాలు ఆర్థికంగా బలోపేతమయ్యాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, ముదిరాజ్ సంక్షేమ సంఘ నాయకులూ స్వామి ముదిరాజ్, మత్స్య పరిశ్రకశాఖ సంగం ఫాక్స్ సాగర్ జీడిమెట్ల అధ్యక్షులు చిలుకూరి కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ చిలుకూరి యాదమ్మ, కార్యదర్శి ఎమ్.వీరేష్, డైరెక్టర్స్ ఎమ్ శంకర్, ఏ.లక్ష్మణ్, డి.శ్రవణ్ కుమార్, టి.వెంకటేష్, ఎమ్.సత్యమ్మ మత్సకారుల తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం



నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీ హెచ్‌బీ
కూకట్‌పల్లి దేవి నగర్‌లో తెలంగాణ రాష్ట్ర కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశం , క్రియాశీలక సభ్యత్వం కిట్టు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇన్‌చార్జ్ నేమురి శంకర్ గౌడ్ చేతుల మీదుగా, క్రియాశీల సభ్యత కిట్టు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ 32 స్థానాలు పోటీ చేస్తున్నామని, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, అవసరం వస్తే ఇంకొన్ని స్థానాలు పెంచుతామని, ప్రస్తుతం 27 బీసీ కులాలను తీసివేసిందని వారిని వెంటనే బీసీ కులాలలో కలపాలని లేనిచో ఉద్యమం తప్పదన్నారు. ఎస్సీ, బీసీ బంధు అంటూ బడుగు బడుగు బలహీన ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తుందని కేవలం తమ చుట్టూ ఉన్న వారికి మాత్రమే ఆ పథకాలు అందుతున్నాయని, డబుల్ బెడ్ రూమ్ అంటూ పేదలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఈమధ్య కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ పక్కన ఫర్నిచర్ షాపులో అగ్ని ప్రమాదమై వేలాదిమంది నడిచే ఆ ప్రదేశంలో ప్రజలు ఇబ్బంది పడ్డారని, ప్రాణ నష్టం, ధన నష్టం జరిగిందని పేర్కొన్నారు. భద్రత నిబంధనలు, ఫైర్ సేఫ్టీ నిబంధనలు లేకుండా, అనుమతులు ఇస్తున్న సంబంధిత అధికారులు వారిపై కఠిన చర్య తీసుకుని పనికిరాని ప్రభుత్వం మనల్ని పాలిస్తుందని అన్నారు. రోడ్డు సమస్య , నాలాల వల్ల దుర్వాసన వస్తుందని తమ ఆరోగ్యం పాడవుతుందని అధికారులు పట్టించుకోవట్లేదు అని ప్రజలు వాపోయారని అన్నారు. ఈసారి జనసేన పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ సమావేశానికి పొలిట్ బ్యూరో సభ్యులు అర్హమ్ ఖాన్, దామోదర్ రెడ్డి, నందగిరి సతీష్ యుండును రాజేష్, మండలి దయాకర్, లక్ష్మణ్ రావు, వీర మహిళా నాయకురాలు కావ్య మండపాక, రత్న పిల్ల, జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేపీ హెచ్‌బీ
కేసీఆర్ ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ముందుకు వెళ్తున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్, కేపీహెచ్‌బీ డివిజన్‌లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్కులను రూ.5.50 కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. బాలాజీ నగర్‌లోని రోడ్ నెంబర్ వన్‌లో సరోజినీ నాయుడు పార్క్, భగత్ సింగ్ నగర్ పార్క్, అలాగే ముస్లిం గ్రేవీ యార్డును, కేపీహెచ్‌బీ డివిజన్‌లోని క్రిస్టియన్ గ్రేవియార్డులోని వెయిటింగ్ రూమ్‌ను, 7వ ఫేస్‌లోని ఎనర్జీ పార్క్‌ను, విశ్వంభరవద్ద వాటర్ ట్యాంక్, పార్కును ప్రారంభించామని తెలిపారు. కేపీ హెచ్‌బీ డివిజన్, బాలాజీ నగర్ డివిజన్‌లోని ఒక్కొక్క పార్కు ఒక్కొక్క రకంగా తీర్చిదిద్దామన్నారు. ప్రతి ఒక్కరూ పిల్లలు, పెద్దలు అందరూ తప్పకుండా చూసి వీటిని ఉపయోగించుకోవాలని కోరారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో కూకట్ పల్లి నియోజకవర్గంను వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. 7వ ఫేస్‌లో రూపొందించిన సోలార్ ఎనర్జీ పార్క్ పిల్లలకు చూపించడం ద్వారా వారికి సోలార్ ఎనర్జీ గురించి.. విద్యుత్ వినియోగం గురించి అవగాహన కలుగుతుందని పిల్లలతో పాటు పెద్దలు కూడా ఈ విధంగా తెలుసుకుంటారనే ఉద్దేశ్యంతో ఇటువంటి థీం పార్కులను రూపొందిస్తున్నామని అన్నారు. పాదయాత్రలో గుర్తించిన చిన్న చిన్న సమస్యలను శంకుస్థాపనలు చేసి అవి కూడా పూర్తి చేసుకుంటున్నామన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంను ఆదర్శవంతంగా మారుతుందని అన్నారు. కార్పొరేటర్లు పగడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, ఈఈ సత్యనారాయణ, డిఈ ఆనంద్, పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



- **ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**

నవతెలంగాణ-మల్కాజిగిరి
కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం గౌతమ్ నగర్ డివిజన్‌లోని మానస గోల్డ్ బ్యాంకెట్ హల్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు కార్యకర్తలు వారి మద్దతు తెలిపారు. కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, జీవన్ రెడ్డి, ఫరీద్, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, శ్రీనివాస్, నాగరాజు, సతిష్ కుమార్, పిట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓల్డ్ మల్కాజిగిరిలో..

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని గిరి రామ్ మందిర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నాయకులు కార్యకర్తలు వారి మద్దతు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిరిగిరి నర్సింగ్ రావు, మహేందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు జీడీ సంపత్‌గౌడ్, పోల్కం వెంకటేష్, గౌస్ బాయ్, గఫుర్, నాగేష్ గౌడ్, బి కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలి

- **డివిజన్ నాయకులు ఎర్రవెల్లి అశోకాచారి**



నవతెలంగాణ-బాలానగర్
నగరంలోని విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం కృష్ణమాచారి ఆధ్వర్యంలో ఆదివారం బీహెచ్ఇఎల్ రామ చంద్రాపురంలో నిర్వహించారు. ఈ సమ్మేళనం సభకు ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వాల్మీకి నగర్ నుండి విశ్వ బ్రాహ్మణులు తరలి వెళ్ళారు. సమ్మేళనం ముఖ్య ఉద్దేశ్యం విశ్వబ్రాహ్మణులపై దౌర్జన్యాలు జరుగుతున్నా యని, ఇప్పటికే రజకులకు, నాయీ బ్రాహ్మణులకు ఇస్తున్న విధంగా విశ్వబ్రాహ్మణులకు విద్యుత్ ఇవ్వాలని, అంతే కాకుండా రాజకీయంగా రిజర్వేషన్లు, ముఖ్యంగా చిన్న పరిశ్రమలకు ఉచితంగా విద్యుత్ సరఫరా ఇవ్వాలని వడ్ల శంకరాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్ల శంకరాచారి, సత్యనారాయణ, శ్రీనివాస్ చారి, అశోక్‌చారి తదితరులు విశ్వబ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని ఎర్రవెల్లి అశోక్ చారి డిమాండ్ చేశారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



- **హోం మంత్రి మహమూద్ అలీ**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని హోం శాఖామంత్రి మహమూ ద్ అలీ అన్నారు. ఆదివారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ డివిజన్ పరిధి రోడా మేస్త్రి నగర్‌లో నూతనంగా నిర్మించనున్న ఈద్గా, ముస్లీం స్మశాన వాటిక నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానం ద్‌తో కలిసి శంకుస్థాపన చేసారు. అనంతరం మహారాజ గార్డెన్స్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సోదరుల ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారని, మైనారిటీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద, ముస్లిం ఆడబిడ్డల పెండ్లిడ్లకు షాదీ ముబారక్ పథకం ద్వారా లక్ష నూట పదహార్లు వారి కుటుంబానికి ఆసరాగా నిలబడుతున్నారన్నారు. రాష్ట్రంలోని మసీదుల మౌజాం, ఇమాంలకు ప్రతి నెల వేతనాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని కొనియాడారు. పేద ముస్లిం విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి మీద రూ. 25 లక్షల ఇరవై ఐదు వేలు ఖర్చు చేస్తోంది తెలంగాణ ప్రభుత్వం మైనార్టీలకు మేలు చేకూరేలా అనేక పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ముస్లిం మత పెద్దలు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఆదివారం రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వర్యులు మహమూద్ అలీ ముఖ్య అతిథులుగా హజరయ్యారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణ రావు, స్థానిక కార్పొరేటర్లు 21వ డివిజన్, 20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, బీఎంఎంఎండబ్ల్యూఏ చైర్మెన్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, ప్రజాప్రతినిధులతో కలిసి నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ముస్లిం మైనారిటీ సోదరుల ఆధ్వర్యంలో గ్రేవ్ యార్డ్, ఈద్గా నిర్మాణమునకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసీ ఆయా విభాగాల అధికారులు సిబ్బంది, బీఎంఎంఎం డబ్ల్యూ ఏ ప్రెసిడెంట్ ఖలీల్ అహ్మద్(ఖాన్ సాబ్)జెనరల్ సెక్రెటరీ ఎంఏ నబీ షర్ఫి, ఎన్ఎంసీ బీఆర్ఎస్ ముస్లిం మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సలీం, యువ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



ముస్లిం మైనారిటీల కోసం గ్రేవ్ యార్డ్, ఈద్గా నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన హోంమంత్రి

దశల వారీగా సమస్యలు పరిష్కారం చేస్తా



- **మర్రి రాజశేఖర్ రెడ్డి**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్
స్థానిక సమస్యలన్ని దశల వారీగా పరిష్కారం చేస్తానని బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన వెంకటాపురం 135 డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వెంకటసాయి నగర్, వెంకటేశ్వర నగర్, రామచంద్రయ్య, భూదేవి నగర్, పద్మావతి టెలికామ్ కాలనీలలో పర్యటన చేసి ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సమస్యలు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలన్ని వీలైనంత తొందరగా పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సంతోష్, సాయిరాం, సతీష్, లోకేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

హరీశ్ రావును కలిసిన నందికంటి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్
ఆర్థిక,ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావును ఆదివారం ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్‌ను కలిశారు. మణికొండలోని మంత్రి నివాసానికి వెళ్లి తనకు ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ పదవి అప్పగించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డోలి రమేష్, వి.శ్రీనివాస్ గౌడ్, గుత్తి రామచందర్, వంశీ ముదిరాజ్, అలీ, కేశెట్టి రాములు, రెబ్బ వాసు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం



- **కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**
- **బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు**

నవతెలంగాణ-మల్కాజిగిరి
ప్రజా సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బృందం ఆదివారం ఇందిరా నెహ్రూ నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ షేక్‌తో పాటు సుమారు 50 మంది యువకులను పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కార్పొరేటర్ సూచించారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అందరికీ అండగా ఉంటుంద హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, పి.వి సత్యనారాయణ, సిద్ధిరాములు, గొల్లపల్లి కృష్ణ గౌడ్, నర్సింగ్, మల్లేష్ యాదవ్, బైరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

14వ రోజుకు చేరిన ఆశా వర్కర్ల సమ్మె



- **వంటా వార్పుతో నిరసన**

నవతెలంగాణ-సిటీబ్యూరో
ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని సీపీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశాల సమ్మె ఆదివారంతో 14వ రోజుకు చేరిన సందర్భంగా కీసర మండలం, ఆశా వర్కర్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట వంటా వార్పు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నికృష్ణన్ మాట్లాడు తూ ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశాలకు వేతనాలు పెంచాలన్నారు. రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని, ప్రభుత్వ స్కీంలో పని చేస్తున్న ఆశాలకు మాత్రం వేతనాలు పెంచడంలో కేసీఆర్ ఎందుకు వెనుకడుతున్నారని ప్రశ్నించారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను లెక్కచేయకుండా ఆశా వర్కర్లు ప్రజలకు సేవ చేస్తే 6 నెలల కరోనా రిస్క్ అలవెన్స్ ఇవ్వకపోవడం దారుణం అన్నారు. వెంటనే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో త్వరలో చలో హెల్త్ కమిషనర్ ముట్టడికి ఆశాలు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా జిల్లా యూనియన్ కార్యదర్శి రేవతి కళ్యాణి, ఆశావర్కర్స్ జయ, సరిత, రజిత, లక్ష్మి, లావణ్య, శ్రీలత, లలిత, నాగమణి, సునిత, తదితరులు పాల్గొన్నారు.

'అల్పాహారమే మధ్యాహ్న భోజనం' పై వివరణ ఇవ్వండి

- **మేడ్చల్-మల్కాజిగిరి డీఈఓకి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ఆదేశం**
- **నవతెలంగాణ కథనానికి స్పందన**



నవతెలంగాణ-సిటీబ్యూరో
'అల్పాహారమే మధ్యాహ్న భోజనం' అనే కథనంపై మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ స్పందించారు. వెంటనే వివరణ ఇవ్వాలని జిల్లా విద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం అల్పాహారం కూడా పెట్టాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ నెల 6వ తేదీన మొదట నియోజకవర్గానికో ప్రభుత్వ స్కూల్‌ను ఎంచుకుని 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం'ను లాంఛనంగా ప్రారంభించారు. ఆ తర్వాతి రోజే అల్వాల్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం మిగిలిన అల్పాహారాన్నే మధ్యాహ్నం భోజనంతో కలిపి వడ్డించారు. ఇది తెలుసుకున్న నవతెలంగాణ దినపత్రిక 'అల్పాహారమే మధ్యాహ్న భోజనం' అనే శీర్షికతో ఆదివారం కథనాన్ని ప్రచురించింది. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, వివరణ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో డీఈఓ అల్వాల్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యను వివరణ కోరారు. "మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం మిగిలిన అల్పాహారం కూడా పక్కనే ఉండటంతో విద్యార్థినులు రెండూ తిన్నారు. ఆ రోజు ఉదయం పూరి, ఇడ్లీ, ఉక్మ, కేసరీలు అల్పాహారం వచ్చినా మధ్యాహ్న భోజనం అందరికీ పెట్టాం. నేటి నుంచి 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం', మధ్యాహ్న భోజన పథకాల్లో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా స్కూల్ ప్రారంభం కాగానే అల్పాహారం తీసుకొచ్చిన గిన్నెలు వేరు చేస్తాం. మధ్యాహ్న భోజన ప్రదేశంలో ఆ గిన్నెలు ఉంచకుండా చూసుకుంటాం" అని అల్వాల్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్య డీఈఓకి వివరణ ఇచ్చారు.

నర్సింహ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే



నవతెలంగాణ-దుండిగల్
మైసమ్మగూడలోని నర్సింహరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ నూతన విద్యా సంవత్సరంలో అడుగు పెడుతున్న విద్యార్థులకు స్వాగత పలికే కార్యక్రమం(ఫ్రెషర్స్ డే) ను కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల కేరింతల కోలాహలాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఇంజనీరింగ్ సీనియర్ విద్యార్థులు మొదటి సంవత్సరంలో అడుగు పెడుతున్న విద్యార్థులకు కళాశాల చైర్మెన్ సాధరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదివితే అద్భుత ఫలితాలు మీ సొంతమవుతాయని, విద్యార్థి దశ నుంచే లక్ష్యసాధన వైపు అడుగులు వేయాలన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ శ్రీమతి జే.సంగీత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కృషి పట్టుదల సాధించాలన్న తపన ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అన్నారు. డైరెక్టర్ డా ఏ.మోహన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అందుకు తగిన కృషి పట్టుదల ప్రణాళికలు ఇప్పటినుంచే ప్రారంభించాలన్నారు. ప్రిన్సిపల్ డా ఆర్ .లోకనాథ మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యం అన్నారు. కళాశాల డీన్ వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో సీనియర్స్, జూనియర్స్ విద్యార్థులు కలిసి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జై నర్సింహారెడ్డి దంపతులతో పాటు, కోశాధికారి త్రిలోక్ రెడ్డి దంపతులు, డీన్ డా టి.ఎల్ రామదాసు, కన్వీనర్ సౌమ్య, పలు విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది హాజరయ్యారు.

డిప్యూటీ మేయర్‌ను కలిసిన కాలనీ నాయకులు



నవతెలంగాణ-ఓయూ

నూతనంగా ఎన్నికైన వినోబానగర్ కాలనీ నవోదయ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ సభ్యులు ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి , టీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డితో కలిసి డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమస్యలపై డిప్యూటీ మేయర్‌కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నవోదయ కమిటీ ప్రెసిడెంట్ రామకృష్ణ ,ట్రెజరర్ వెంకట చారి ,సెక్రటరీ వరప్రసాద్ శ్రీనివాస్, సిద్ధరామం, హరికృష్ణ, జ్ఞానేశ్వర్, సిహెచ్ వెంకట్ చారి పాల్గొన్నారు.

ఫలించిన మర్రి రాజశేఖర్‌రెడ్డి కృషి

నవతెలంగాణ-సిటీబ్యూరో

కొన్నేండ్లుగా మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని నేరేడ్‌మెట్ 136 డివిజన్, వినాయక్‌నగర్ 137 డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు బీఆర్ఎస్ మల్కాజిగిరి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి శాశ్వత పరిష్కారం చూపారు. నేరెడ్‌మెట్, వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని సుమారు 22 కాలనీలకు చెందిన 80 వేల కుటుంబాలు భూమి రిజిస్ట్రేషన్ కోసం ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకుని ఆ భూమి సర్వే నంబర్ 278 కింద 236 ఎకరాల క్రమబద్ధీకరణకు గతంలో 27,000 (పర్ స్కేర్ యార్డు) చెల్లించాల్సి వచ్చేది. విషయం మర్రి రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి జీవో 118 ద్వారా కేవలం 250, (పర్ స్కేర్ యార్డు) చెల్లించి స్థలాన్ని క్రమబద్ధీకరించేలా కృషి చేసి సమస్యకు పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఆయా కాలనీ వాసులు ప్రభుత్వం, మర్రి రాజశేఖర్‌రెడ్డి కతజ్ఞతలు తెలిపారు. సంబంధిత జీవో కాపీని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమొయ్‌కుమార్‌కి అందజేసి తగు చర్యలు తీసుకోవాలని మర్రి రాజశేఖర్‌రెడ్డి కోరారు. స్థానికులు మర్రి రాజశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు



కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర కొనసాగింపుగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నిర్వహించిన హాత్ సే హాత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని ప్రజలకు తెలియజేస్తూ ఆదివారం ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఎన్.బి.టి నగర్, రోడ్ నెంబర్ 12 లో హాత్ సే హాత్ జోడో యాత్రతో పాటు కాంగ్రెస్ 6 గ్యారంటీల కార్డును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయరెడ్డి ప్రచారం చేశారు. కార్యక్రమంలో డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **నవతెలంగాణ-బంజారాహిల్స్**

దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో అమలు

- మంత్రి చామకూర మల్లారెడ్డి



నవతెలంగాణ-కీసర

దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలో వివిధ కాలనీ నుంచి కాంగ్రెస్ , బీజేపీ , టీడీపీ పార్టీల నాయకులతో పాటు మాజీ ఎంపీటీసీ మీసాల మల్లేష్ మాజీ వార్డు సభ్యులు కొండేటి లతానర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బందెలా పరమేష్ , మీసాల భాస్కర్ ,మీసాల మల్లేష్ ,మంచాల నర్సింగ్ రావు ,శ్రీనివాస్ ,లక్ష్మణ్ రెడ్డి ,రాంరెడ్డిలతో పాటు 600 మంది మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రం లోని అమలు జరుగుతున్నాయని తెలిపారు. నమ్మకం అంటే కేసీఆర్....విశ్వసం అంటే బీఆర్ఎస్ పార్టీ అన్నారు. మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డి ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. ప్రజల కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్‌ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. నాగారం మున్సిపాలిటీలో ప్రభుత్వ నిధులతో ఎన్నో అభివృద్ధి పనులను చేశామన్నారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్ , కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాగారం మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ నేతలు అరిగే రాములు, గండి అంజయ్య గౌడ్, వరకల పెంటయ్య గౌడ్, బందెలా స్వామి, ఎల్లమయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే మంత్రి సహకారంతో
30 ఏండ్ల సమస్యకు పరిష్కారం



నవతెలంగాణ-ఓయూ

రైల్వే మంత్రి సహకారంతో 30 ఏండ్ల సమస్యకు పరిష్కారం లభించిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ప్రజల అభ్యర్థన మేరకు ఇచ్చిన హామీని నెరవేర్చిన నేపథ్యంలో రోడ్డు పూర్తి కావడంతో సత్యనగర్, ఇందిరానగర్, శ్రీపూరి కాలనీ, లక్ష్మినగర్, కృష్ణనగర్, చంద్రబాబు నగర్, కాలనీ ప్రజలు ఏర్పాటు చేసిన అభినందన సభలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు కోసం స్థానికులు ఏళ్లతరబడి ప్రయత్నిస్తూనే ఉన్నారని కిషన్‌రెడ్డి అన్నారు. అక్కడి ప్రజలు మాకు వేరే కోరికలు ఏమీ లేవు ఈ రోడ్డు వేస్తే చాలని పార్లమెంటు ఎన్నికల ప్రచార సమయంలో కోరారు. ఇప్పుడు వారి కోరిక నెరవేర్చానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి మాట్లాడుతూ.సికింద్రాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపైన కిషన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని 30 ఏళ్ల నుంచి సమస్యాత్మకంగా పెండింగ్ ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, మేకల సారంగపాణి, కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, సతీష్ గౌడ్, ఆదం విజయ్ కుమార్,సీనియర్ నాయకులు వేణు యాదవ్,శారద మల్లేష్, ప్రభు గుప్తా, జిల్లా కార్యదర్శులు వీరన్న, హరి, ప్రకాష్ గౌడ్, గణేష్ ముదిరాజ్,వెంకటేష్ గౌడ్,నరసింహ, బిక్షపతి యాదవ్, అనిత,సత్యవతి, అనూష, జిల్లా కార్యవర్గ సభ్యులు, డివిజన్ ప్రెసిడెంట్ రాము వర్మ, బీజేవైఎం నాయకులు చరణ్, ఉపేంద్ర యాదవ్ మరియు సత్యనగర్ కాలనీ ప్రెసిడెంట్ నరేందర్, ఇందిరానగర్, శ్రీపూరి కాలనీ, లక్ష్మినగర్, కృష్ణనగర్, కాలనీ ప్రెసిడెంట్లు ఉన్నారు.

మెరుగైన వైద్యం కోసం పల్లె దవాఖానాలు



- కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ-శామీర్‌పేట

మెరుగైన వైద్యం కోసం పల్లె దవాఖానాలు దోహదపడుతాయని చామకూర మల్లారెడ్డి కార్మిక శాఖ మంత్రి చామకుర మల్లారెడ్డి అన్నారు. ముడుచింతలపల్లి మండలంలోని కేశ్వాపూర్ ఉద్దేమర్రి గ్రామాల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ వారిచే ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాను మంత్రి మల్లారెడ్డి, డీఎంహెచ్ వో పుట్ల శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. వీటితోపాటు ఉద్దేమర్రిలో మల్టీపర్పస్ ఫంక్షన్ హల్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి, ఎంపీపీ హరిక మురళీగౌడ్, సర్పంచులు ఇస్తారి, అనురాధ రవీందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు నవీన్, నాయకులు పాల్గొన్నారు.

సాకేత్ కమ్యూనిటీహల్‌ను కాపాడాలని వినతి



నవతెలంగాణ-కాప్రా

ప్రజల అవసరాల కోసం వినియోగించే కమ్యూనిటీహాల్‌ను కొంత మంది కబ్జా చేస్తున్నారని సాకేత్ కాలనీ అధ్యక్షుడు జీఎస్ రావు, సంయుక్త కార్యదర్శి రవీందర్ రావులు తెలిపారు. కాప్రా డివిజన్ సాకేత్ కాలనీలో ప్రజల అవసరాల కోసం ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఫండ్స్ రూ.65లక్షలతో నిర్మించిన కమ్యూనిటీహాలు కోర్టును తప్పుదోవ పట్టించి లక్ష్మన్ అనే వ్యక్తి కబ్జా చేస్తున్నాడని తెలిపారు. కాలనీలోని 147 సర్వేనెంబర్‌లోని ప్రభుత్వ స్థలం 4 ఎకరాల 15 గుంటలు ఉందని ఆస్థలం బయోడైవర్సిటి పార్కు కోసం కేటాహిస్తూ గతంలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈ స్థలం తనదని లక్ష్మన్ అనే వ్యక్తి కోర్టు నుంచి ఇంజక్షన్ తీసుకువచ్చాడని తెలిపారు. సర్వే నెంబర్ 147 పక్కన ఉన్న 49,52,148,149,150 సర్వేనెంబర్లలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన మ్యూనిటీహల్ స్థలం తనదని అక్రమించుకున్నాడని వారు తెలిపారు. ఈవిషయమై కాలనీ అసోసియోషన్ తరుఫున కాప్రా మండల తహసీల్దార్ మతినక్కు, జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డిలకు ఫిర్యాదు చేశామని తెలిపారు. గతంలోనూ పలు మార్లు లక్ష్మన్ పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించాడని తెలిపారు. రెవెన్యూ జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆగిపోయాడని వారు తెలిపారు.

మీకు ఏ ఆపద వచ్చినా నేనున్నా : మంత్రి తలసాని





నవతెలంగాణ-బేగంపేట్

మీకు ఏ అవసరం వచ్చినా...ఆపద వచ్చినా నేను ఉన్నానని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ భరోసా ఇచ్చారు. ఆదివారం బన్సీలాల్‌పేట డివిజన్ బర్కల్ బస్తీలో సీవరేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. బస్తీకి వచ్చిన మంత్రికి స్థానిక ప్రజలు డప్పు చప్పుళ్ళు, బాణా సంచాతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీలో ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కరించడం జరిగిందని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని కూడా పరిష్కరిస్తామని చెప్పారు. బస్తీలో అర్హులైన వారందరికీ దళిత బంధు, గృహలక్ష్మి పథకం క్రింద ఆర్థిక సహాయం అందేవిధంగా చూసే బాధ్యత తనదేనని ప్రకటించారు. ఎల్లవేళలా తాను అందుబాటులో ఉంటాన నే విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, డీజీఎం శశాంక్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, సికింద్రాబాద్ తహసీల్దార్ పాండు నాయక్, బస్తీ అధ్యక్షుడు నరేష్, బన్సీలాల్ పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ప్రేమ్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ సమస్యలను పరిష్కరించే బాధ్యత నాదే..

బస్తీలోని అన్ని సమస్యలను పరిష్కరించే బాధ్యత నాదేనని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. ఆదివారం రాంగోపాల్ పేట డివిజన్ విక్టోరియా గంజ్‌లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలోని రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, రోడ్డు మధ్యలో ఉన్న ఇనుప స్తంభాలను అడ్డు లేకుండా పక్కన ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. బస్తీలోని పలువురు తమ ఇండ్ల పట్టాలు బ్యాంకులలో ఉన్నాయని, వాటిని ఇప్పించాలని కోరగా, గత ప్రభుత్వాలు ఇండ్ల నిర్మాణం కోసం 30 శాతం సబ్సిడీ ఇవ్వగా, ఇంటి నిర్మాణం కోసం బ్యాంకులలో ఇంటి పట్టాలను తనఖా పెట్టి రుణాలు తీసుకోవడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ రుణాలన్నింటిని కేసీఆర్ మాఫీ చేశారని వివరించారు. మీ పట్టాలను మీకు ఇప్పించే బాధ్యత నాదేనని అన్నారు. కల్యాణ లక్ష్మి, పెన్షన్, గృహలక్ష్మి క్రింద ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షల ఆర్థిక అర్హులైన అందరికీ అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. JNNURM వాంబే కార్యక్రమాల క్రింద ఎన్నో ఏండ్ల క్రితం నిర్మించిన ఇండ్ల మరమ్మతుల కోసం రూ.100 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. అధికారులు సర్వే నిర్వహించిన అనంతరం మరమ్మతు పనులు చేపడతారని చెప్పారు. బస్తీ వాసుల సౌకర్యార్థం నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఉపయోగించుకోవాలని అన్నారు. బస్తీలోని మహిళలు ఆసక్తి చూపితే కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్స్ అత్తిలి అరుణ గౌడ్, అత్తిలి మల్లికార్జున్ గౌడ్, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, డీజీఎం శశాంక్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ ఏడీఈ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్‌లో వైద్య శిబిరం ఏర్పాటు



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఈస్ట్ మారేడ్‌పల్లి అంబేద్కర్ నగర్‌లో ఆదివారం డాక్టర్ సుస్మిత శంకర్‌రావు ఆధ్వర్యంలో పిల్లలకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. సీనియర్ డాక్టర్ కేశయ్య పిల్లల ఆరోగ్యాన్ని పరీక్షించి ఉచిత మందులు, పౌష్టిక లోపాలు ఉన్న పిల్లలకి న్యూట్రిషన్ సప్లిమెంట్స్ ఇచ్చారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కొంతం దీపికానరేష్ ముఖ్య అతథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు చిన్న వీరయ్య , బాలు యాదవ్ , శ్రీనివాస్ ముదిరాజ్ , సత్యనారాయణ తదితరు పాల్గొన్నారు.

అడ్డగుట్టను ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దాం



- డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్

నవతెలంగాణ-ఓయూ

అడ్డగుట్టను ఆదర్శ ప్రాంతంగా తీర్చిద్దామని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. ప్రగతి పాదయాత్రలో భాగంగా అడ్డగుట్టలో ఆస్పత్రి భవనాల నిర్మాణం పనులతో సహా రూ.18 కోట్లతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్ ఆదివారం కార్పొరేటర్ శ్రీమతి లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ నేతలు రామేశ్వర్ గౌడ్, లింగాని శ్రీనివాస్, అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సదుపాయాలను కల్పించేందుకు తాము ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. ఇటీవల రూ.72 కోట్లతో తుకారాం గేటు ఆర్ యు బీ నిర్మించామని తెలిపారు. రూ.13 కోట్ల ఖర్చుతో ఆస్పత్రిని నిర్మిస్తామని తెలిపారు. అడ్డగుట్ట బీ సెక్షన్, డీ సెక్షన్, వడ్డెర బస్తీ, రియో పాయింట్, సాయి నగర్, తుకారం గేటు, మరాట బస్తి, శాస్త్రి నగర్, లాలాగూడ, శాంతీ నగర్, శేషా పహాడ్ తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పర్యటించి మంచి నీటి పైప్ ల నిర్మాణం, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, సేవర్ లైన్ల నిర్మాణం పనులతో పాటు లాలాగుడా ముస్లిం స్మశాన వాటికలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పద్మారావు గౌడ్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద (దళిత, గిరిజన, బీసీ, ఓబీసీ, మైనార్టీ) కులాలకు చెందిన ఆడపిల్లల వివాహాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేసి పేదవారికీ అందేలా కృషి చేయడం అందరితో కాదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఆదివారం 56 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 58 వికలాంగులకు ఫెన్షన్స్ రూ. 3016 నుంచి 4016 రూపాయలకు పెంచిన సందర్భంగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశంలో ఏ ఇతర రాష్ట్రాల్లో పేదవారికి నేరుగా సంక్షేమ పథకాలు అందజేసే కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే మేనిఫెస్టోలో లేనటువంటి సంక్షేమ పథకాలను అందజేస్తూ పేదవారికి అండగా ఉంటున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. కార్యక్రమంలో సోమాజిగూడ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్,షేక్‌పేట్ ఎమ్మార్వో అనితారెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

జీవో118 అమలు చేసి ఆదుకోండి



- సాయి ప్రియ వెల్ఫేర్ అసోసియేషన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

పీర్జాదిగూడ మండలం పర్వతాపూర్ గ్రామానికి చెందిన స్థలాల వివాదంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా జారీచేసిన జీవో 118 అమలు చేసి తమను ఆదుకోవాలని సాయి ప్రియ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ నాయకులు మహేందర్, ప్రవీణ్‌లు మాట్లాడారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, మేడిపల్లి మండలం పర్వతాపూర్ గ్రామానికి చెందిన సర్వే నెంబర్లు 5 నుంచి 9 వరకు గల స్థలాన్ని తాము 1995 నుంచి 2002 సుమారు 350 మంది కొనుగోలు చేశామని చెప్పారు. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ హామీతో 118 జీవో వచ్చిందని అన్నారు. అత్యున్నత అధికారులు బాధితులకు న్యాయం చేయమని ఆదేశాలు జారీ చేసినా జిల్లా కలెక్టర్ అమలు చేయకుండా వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకొని తమకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో న్యాయవాది హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, యాదగిరి, రామ్మోహన్‌రావు, నరసింహారెడ్డి, 365 ప్లాట్ల యజమానులు మహిళలు ప్రదర్శించి తమకు న్యాయం చేయాలంటూ ప్లా కార్డులు ప్రదర్శిస్తూ భాగస్వాములయ్యారు.

ట్రైబల్ డిక్లరేషన్‌ను అన్ని పార్టీలు మేనిఫెస్టోలో పెట్టాలి

- గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్

నవతెలంగాణ-ఓయూ



ట్రైబల్ డిక్లరేషన్‌ను అన్ని పార్టీలు మేనిఫెస్టోలో పెట్టాలని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ అన్నారు. గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఓయూ దూరవిద్య కేంద్ర ఆడిటోరియంలో ట్రైబల్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఐటీఓ ప్రకాష్ రాథోడ్, ఓయు ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంగు నాయక్, తెగ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రనాయక్, తూటా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రో.రాజు పడియ, తెగ ప్రధాన కార్యదర్శి సురేష్, బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహన్ పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ. గిరిజన శక్తి పొందుపరిచిన ట్రైబల్ డిక్లరేషన్‌లోనే 34 అంశాలను మద్దతు తెలుపుతూ సహేతుకంగా, హేతుబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఉన్నాయని వాటిని ప్రతి రాజకీయ పార్టీ కూడా వారి వారి మేనిఫెస్టోలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. గిరిజనులు ఎక్కువ శాతం ఉన్న జనరల్ నియోజకవర్గాల్లో 10 ఎమ్మెల్యే సీట్లను కేటాయించాలని, ట్రైబల్ యూనివర్సిటీలో 80% విద్యా ఉపాధి అవకాశాలు గిరిజనులకే ఇవ్వాలని, జీవో నెంబర్ 3 నీ పునరుద్ధరించాలని, సేవలాల్ మహారాజ్ జయంతిని సెలవులు దినంగా ప్రకటించాలన్నారు. ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీలో తండా కమ్యూనిటీ హాల్, ప్రైమరీ హెల్త్ సెంటర్లను ప్రభుత్వ గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో శక్తి వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, రాజు నాయక్, ప్రధాన కార్యదర్శులు విజయ్ నాయక్, సిద్ధార్థ నాయక్, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజారాం నాయక్, చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, పాండు, ఓయూ అధ్యక్షులు హనుమంతు నాయక్, నరేష్ నాయక్ మరియు గిరిజన శక్తి 33 జిల్లాల నియోజకవర్గ మండల నాయకులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-అంబర్‌పేట్



అంబర్‌పేటనియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో నిధులు మంజూరు చేస్తూ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. ప్రతి డివిజన్లో బస్తీలలో కోట్ల రూపాయల నిధులను సమకూర్చినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు పడుతున్న సమస్యలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని బతుకమ్మ కుంటలో లక్ష్మీనరసింహస్వామి ఆలయపున నిర్మాణపు పనులు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులకు తన సొంత నిధులతోనే నిర్మిస్తానని అవసరమైన సహకారం అందిస్తానని తెలిపారు.

టీజీఎల్‌ఏ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-సిటీబ్యూరో



తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా నూతన కమిటీని, అలాగే రాష్ట్ర కార్యవర్గంలో డాక్టర్ సూరంపల్లి రజినిని రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మారేడుపల్లి బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న, ప్రధాన కార్యదర్శి కుమార్ హాజరై నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయడం సంతోషకరమైన విషయంగా భావిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. కాంట్రాక్టు అధ్యాపకులను పర్మినెంట్ చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బచ్చలకుర గోవర్ధన్, చంద్రశేఖర్, పేందర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మబ్బు పరశురాం, హైదరాబాద్ జిల్లాలోని జూనియర్ కళాశాలల అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
సోమవారం | అక్టోబర్ 09, 2023 | www.navatelangana.com

బండి వినోదమ్మ దినకర్మలో పాల్గొన్న శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ-నాగోల్



ఖమ్మం జిల్లాలోని వీవీఎస్ కనెక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన బండి వినోదమ్మ దశదినకర్మకు టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబం సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పురపాలక వైస్ చైర్మెన్ తుడుం పద్మారావు జన్మదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్టని కలిశారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.
నవతెలంగాణ-దుండిగల్

బీసీలం స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తాం



- మండల్ రాధాకృష్ణ యాదవ్
- మల్కాజిగిరి సీటు బీసీలకు కేటాయించాలి: మోహన్ యాదవ్
- గోర్లు, బర్లు,చాపలు కాదు, బీసీలకు ఎమ్మెల్యే సీటు ఇవ్వండి: కుమ్మరి రాజు

నవతెలంగాణ-మల్కాజిగిరి

మండల్ రాధాకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం, బీసీ కన్వీనర్ ఐలయ్య అధ్యక్షతన, మల్కాజిగిరి నియోజకవర్గ గౌతమ్ నగర్ 141 డివిజన్ పరిధిలోని లక్ష్మీ సాయి గార్డెన్స్‌లో బీసీ కులాల ఐక్యవేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాలకు చెందిన దాదాపు 700 మంది నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బీసీ నాయకులు మాట్లాడుతూ జనాభాలో 60 శాతం పైన ఉన్న బీసీలకు ఏ రాజకీయ పార్టీ అవకాశం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. దామాషా ప్రకారం బీసీలకు 60 సీట్లు అన్ని పార్టీలు కేటాయించాలి. కానీ కేవలం 22 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ప్రాతినిధ్యం వహించడం ఎక్కడి చోద్యం అని అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో దాదాపు రెండు లక్షలకు పైచిలుకు బీసీ ఓటర్లు ఉన్నారని, మల్కాజిగిరి నియోజకవర్గంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. బీసీలకు రాజ్యాధికారం దక్కిన నాడే న్యాయం జరుగుతుంది తప్ప, స్కీమ్‌లు పెట్టి గోర్లు, చాపలు, పెన్షన్ల పేరుతో బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. మల్కాజిగిరిలో బీసీలంతా ఏకతాటి పైకి వస్తున్నారని తెలిపారు. మండల రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ బీసీలంతా ఒక్కటైతేనే బీసీలకు రాజ్యాధికారం దక్కుతుందని, మల్కాజిగిరిలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు సీటు కేటాయించాలని అన్నారు. లేనియెడల స్వతంత్ర అభ్యర్థిగా బీసీ ఐక్యవేదిక ద్వారా బరిలో ఉండి బీసీల అందర్నీ ఒకటి చేసి మల్కాజిగిరిలో విజయం సాధించి బీసీల సత్తా చాటుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక కన్వీనర్ ఐలయ్య, కో కన్వీనర్ వోగ్గుచంద్రశేఖర్, నరసింహ గౌడ్, కర్ణం గోపి, నాగరాజు, కృష్ణ మూర్తి, వెంకటేష్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే పరమావధిగా పని చేస్తా : ఎమ్మెల్యే

- రూ. 3 కోట్ల 6 లక్షల వ్యయంతో జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సేవే పరమావధిగా పనిచేస్తానని స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. ప్రగతి యాత్రలో భాగంగా ఆదివారం (125)వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మబస్తీలో రూ. 69.05 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, బీరప్ప నగర్‌లో రూ. 62.00 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, అంజయ్య నగర్ - బిలో రూ. 20.00 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, అంజయ్య నగర్ - ఏ రోడ్ నెంబర్ 1 - 24 రూ. 56.50 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, మైసమ్మ నగర్‌లో రూ. 14.00 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఐమాక్స్ లైటింగ్ సిస్టం, కూన మహాలక్ష్మి నగర్‌లో రూ. 35.00 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, శ్రీనివాస్ నగర్ రోడ్డు నెంబర్ - 17 ,అంజయ్య నగర్ రోడ్డు నెంబర్ 3 లో రూ. 26.00 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, మగ్దూం నగర్, భగత్ సింగ్ మార్గ్, లెనిన్ నగర్‌లో రూ. 23.50 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు, పాదయాత్ర చేస్తూ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని తెలిపారు. సీసీ రోడ్డు, భూగర్భ డ్రయినేజీ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలలో ఎక్కడ రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకం లో ఐటి మంత్రి కేటీఆర్ సహకారంతో కుత్బుల్లాపూర్‌ను అన్నిరంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో కాంగ్రెస్‌కు భారీ మెజారిటీ తథ్యం



- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాధించడం తథ్యమని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు అన్నారు. ఎమ్మెల్యే హన్మంతరావు చేస్తున్న అభివృద్ధి, సేవా కార్యక్ర మాలకు ఆకర్షితులై ఆయనకు మద్దతు తెలుపుతూ బీఆర్ఎస్ పార్టీ నుండి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని టెలికమ్ కాలనీలో బీఆర్ఎస్ 136 డివిజన్ జనరల్ సెక్రటరీ చెన్నరెడ్డి, కాంగ్రెస్ నాయకులు చాకో, జీవగన్, రహీమ్ బాయ్, ఆశ, కుట్టి శ్రీను, జాన్ మోమిన్ బాషా తదితరులు మైనంపల్లిని కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...వచ్చే ఎన్నికల్లో కర్ణాటక తరహ ఎన్నికల ఫలితాలే తెలంగాణ రాష్ట్రంలో వస్తాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను అమలు చేస్తుందన్నారు. ప్రజల మద్దతుతో మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ నుండి భారీ మెజారిటీతో గెలవబోతున్నని ఎమ్మెల్యే హన్మంతరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, ఎస్.ఆర్ ప్రసాద్, పిట్ల నాగ రాజు, యాదగిరి, ఆగమయ్య, బాలరాజు యాదవ్, చికెన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజుతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి



- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు అన్నారు. ఆదివారం ఆయన నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని అంతయ్య కాలనీలో తన సొంత డబ్బులు రూ. (1,50,000) వ్యయంతో కొత్త పవర్ బోర్ వేయించారు. ఈ పనులకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడంతో స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులు చేస్తున్న ఎమ్మెల్యే హన్మంతరావుకే తమ సంపూర్ణ మద్దతు అని కాలనీ ప్రజలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్ కుమార్, ఎస్ఆర్ ప్రసాద్, పిట్ల శ్రీనివాస్, చెన్నారెడ్డి, సంతోష్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన దళిత సంఘాలు



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమిటీ హాల్ నిర్మాణం చేసి ఏర్పాటు చేయుటకు ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందను దళిత సంఘాల ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల ఐక్యవేదిక నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మెన్ మేకల నగేష్ మాట్లాడుతూ దళితుల మార్పు కొరకు సమాజంలో అందరిలో ఆత్మగౌరవంతో ఉండాలని సంకల్పంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర శాసనసభ్యులు , ఎమ్మెల్సీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమిటీ హాల్ కొరకు రెండు ఎకరాలు స్థలం ఇస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. కానీ సంవత్సరం అయినా తమ ఆశ ఆశగానే ఉన్నదన్నారు. మీరిచ్చిన మాట ప్రకారం రెండెకరాల స్థలం ఇవ్వగలరని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ దళితుల పక్షాన తనకు డాక్టర్ బి అంబేద్కర్ కమిటీ హాల్ రెండు ఎకరాల స్థలం ఇవ్వాలని, దళిత దళితుల పక్షాన మీరు ఇచ్చిన హామీ హామీ నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ల బాలపీరు యేసు రత్నం ,బీఆర్ఎస్ నాయకులు గజ్జల మల్లికార్జున్ ,జలగం చంద్రయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నూతన కమిటీ సభ్యులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని డి.పి కాలనీలో, శ్రీ వెంకటేశ్వరా స్వామి దేవస్థానము దేవాదాయ ధర్మాదాయ శాఖ నూతన కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని వారి నివాసం వద్ద కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేస్తూ శ్రీ వెంకటేశ్వర్ స్వామి వారి ఆశీసులతో మీకు వచ్చిన ఈ అవకాశం సద్వినియోగ పరుచుకొని నియోజకవర్గంలో ఈ ఆలయానికి గుర్తింపు తెచ్చే విధంగా పని చేయాలనీ భక్తులకు ఎల్లవేళలా అందుబాటులోఉంటూ ఎటువంటి ఇబందులు కలగకుండా ఆలయ అభివృద్ధికి చేకూర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మెన్ సుధీర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఈ వీరేశం గౌడ్, మాజీ ఆఫీషియ మెంబెర్ సీఎహ్ శంకర్ శాస్త్రి, రంగ స్వామి, పృథ్వి రాజ్, ఆశ, విజయ్ కుమార్, కోటేశ్వర్ రావు, వాసు పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న భవనం పై నుంచి పడి కార్మికుడు మృతి

- కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



అనుమతులు లేకుండా, కనీస భద్రత చర్యలు తీసుకోకుండా నిర్మిస్తున్న భవనం పై నుండి పడి భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన ఘటన ఆదివారం సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుత్బుల్లాపూర్ సర్కిల్ సూరారం మార్కెట్ రోడ్డు నిర్మాణంలో ఉన్న భవనంలో నాల్గవ అంతస్తులో పనిచేస్తున్న కంచర్ల మధు (35) అనే సెంట్రింగ్ కార్మికుడు పైనుండి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించారు. మృతుడు మధుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కంచర్ల మధు ఏడు నెలలుగా జైప్రకాష్ సెంట్రింగ్ కాంటాక్ట్ దగ్గర పనిచేస్తున్నాడు. జీహెచ్ఎంసీ అధికారులు, డబ్బులకు కక్కుర్తి పడి భవన యజమాని నిర్లక్ష్యం వల్లే ప్రమాదం సంభవించిందని, ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, కార్మిక సంఘాల నాయకులు, హమాలీ కార్మికులు డిమాండ్ చేశారు. మధు భార్య పిల్లలకు న్యాయం చేయాలని కోరారు.

డ్రయినేజీ సమస్య పరిష్కరించాలని మేయర్‌కు వినతి



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్‌తో 17వ డివిజన్ వినాయక నగర్ కాలనీ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా వారి ప్రాంతంలో డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. మేయర్ సానుకూలంగా స్పంది స్తూ సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ చిట్ల దివాకర్,17వ డివిజన్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ బద్రీ, వినాయక నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కొలను శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రాష్ట్ర సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు వారి స్వగృహంలో ఎంతో కోలాహలంగా ఘనంగా బీఆర్ఎస్ నాయకుల, కార్యకర్తల అభిమానుల మధ్య ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్ఎంసీ కార్పొరేటర్లు, నిజాంపేట్ , ప్రగతి నగర్, బాచుపల్లితో పాటు కుత్బుల్లాపూర్‌లోని పలు కాలనీల నుండి అభిమానులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, అనుచరులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, ప్రజలు, చిన్న పెద్ద తేడా లేకుండా బారీ సంఖ్యలో పాల్గొనీ భారీ కేకులు కట్ చేయించి గజమాలలతో శ్రీనివాస్ రెడ్డిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిజాంపేట్ కి రాజకీయ దేవుడు శ్రీనన్న అంటూ జై కె ఎస్ ఆర్ నినాదాలతో పటాకుల చప్పుళ్లతో వీధి అంత హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మేకల వెంకటేశం, బొర్రా చందు, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, జగదీష్ యాదవ్, జగన్ యాదవ్, మురళి యాదవ్, బౌరంపేట కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, నగేష్ చారి, ముత్యాలు, రాము, నర్సింహా యాదవ్, మహేష్ కెఎస్ ఆర్ టీమ్ మెంబెర్స్,అంబేద్కర్ టీమ్ మెంబెర్స్, నల్లపోచమ్మ గుడి సభ్యులు, నిజాంపేట్ ఆర్.జి.కె నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ సభ్యులు ఇంకా ముఖ్య నేతలు, మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అభిమానులు మహాభల్ యూత్ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పలువురు పేదలకు బిర్యానీ, వాటర్ బాటిల్‌తో పాటు జూస్‌లను స్వయముగా శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు అందచేశారు. ఈ సందర్భంగా కొలను శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా విచ్చేసిన మహాభల్ యూత్ వారికి, అన్ని కాలనీ వారికి, తన జన్మదిన సందర్భంగా ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం



- మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన 138 డివిజన్ మౌలాలి లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వం లో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే మనమంతా ఒక్కటై వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు ఎల్లపుడూ మద్దతు పలికి కాలని బీఆర్ ఎస్‌ను పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్ నాయుడు, ఆదినారాయణ, ఏఎంసీ బోయినపల్లి డైరెక్టర్ షేక్ నయీం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలి

- మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగణ-మల్కాజిగిరి

నియోజకవర్గ పరిధిలో అరుంధతి హాస్పిటల్ యాజమాన్యం ఆయా డివిజన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని బీఆర్ఎస్ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి నియోజక వర్గంలోని మల్కాజిగిరి(అంబేద్కర్ భవన్ వద్ద)140 డివిజన్, గౌతం నగర్ (ఐ ఎన్ నగర్) 141 డివిజన్‌లో మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా మర్రి అరుంధతి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. మెగా వైద్య శిబిరాలను సందర్శించి అక్కడికి ప్రజలతో మమేకమై వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 1000 మందికి పైగా ఈ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకున్నారు. ఎలాంటి వైద్య సహకారం కావాలన్న మా అరుంధతీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత సేవలను అందించడానికి నేను ఎల్లపుడూ మీకు అందుబాటులో ఉంటుందని ప్రజలకు తెలియచేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాలలో గౌతం నగర్ కార్పొరేటర్ శ్రీమతి మేకల సునీతా రాము యాదవ్, మల్కాజిగిరి ఎక్స్ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ గార్లతో పాటు, బీఆర్ఎస్ నాయకులు బొమ్మకంటి ప్రదీప్ కుమార్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ వికాస్ మంచ్ ఆదివారం మారేడ్ పల్లి కార్యాలయంలో ముఖ్య సభ్యుల సమావేశం నిర్వహించింది. అధ్యక్షులు, కార్యదర్శులు ఏబుల్ రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో సుదీర్ఘ చర్చల అనంతరం సభ్యులు పలు నిర్ణయాలు తీసుకున్నారు రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాలుగు కమిటీలు ఏర్పాటు చేసేందుకు తీర్మానించారు. ప్లానింగ్ కమిటీ, మేనిఫెస్టో కమిటీ, సోషల్ మీడియా కమిటీ, ఓటర్ అవేర్నెస్ కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీల ద్వారా కంటోన్మెంట్ ప్రజలను చైతన్య పరుస్తూ వారితో మమేకమై రానున్న ఎన్నికల్లో మార్పు దిశగా కంటోన్మెంట్ వికాస్ మంచ్ ముందుకు సాగే విధంగా కార్యాచరణని సిద్ధం చేసేందుకు నిశ్చయించారు.
నవతెలంగాణ-కంటోన్మెంట్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | అక్టోబర్ 09, 2023 | www.navatelangana.com

కల్లు గీత కార్మిక చైర్మెన్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-ముషీరాబాద్
టీపీసీసీ కల్లు గీత కార్మిక చైర్మెన్‌గా నియమితులైన కేషం నాగరాజ్ గౌడ్‌ను బీసీ సంక్షేమ సంఘం గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్, రజక సంఘం నాయకులు రాంనగర్ యాది .తెలంగాణ ప్రయివేటు ఉద్యోగ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజ్ కిరణ్ శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.

బోగస్, మరణించిన
ఓటర్లను గుర్తించి తొలగించాలి



- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో
తుది ఓటర్ జాబితాలో నకిలీ ఓటర్లు, మరణించిన ఓటర్లను గుర్తించి వాటిని తొలగించే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన మలక్‌పేట్, గోషామహల్, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పూర, బహుదుర్‌పూర అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్‌వో ఆఫీసులను తనిఖీ చేసిన కలెక్టర్ అనంతరం రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్ స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ స్వయంగా మాట్లాడి అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ లిస్టులో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-అంబర్‌పేట
నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో నిధులు మంజూరు చేస్తూ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. ప్రతి డివిజన్‌లో బస్తీలలో కోట్ల రూపాయల నిధులను సమకూర్చినట్లు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా ప్రజలు పడుతున్న సమస్యలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని బతుకమ్మ కుంటలో లక్ష్మీనరసింహస్వామి ఆలయ పున: నిర్మాణపు పనులు ప్రారంభించారు.
ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులకు తన సొంత నిధులతోనే నిర్మిస్తానని అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానన్నారు

ముషీరాబాద్‌లో బీఆర్ఎస్ చేసిందేమీ లేదు



- మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్

నవతెలంగాణ - ముషీరాబాద్
కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందని, ప్రస్తుత బీఆర్ఎస్ హాయంలో కొత్తగా చేసిన అభివద్ధి శూన్యం అనిమాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాల బ్రోచర్‌ను రాంనగర్ చౌరస్తాలో ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇందిరాపార్కు చౌరస్తా నుంచి రాంనగర్ చౌరస్తా వరకూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాంనగర్ చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ ఇస్తామని మాట తప్పకుండా రాష్ట్రాన్ని ఇచ్చారని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. మహిళలకు ప్రతినెలా రూ. 2500లు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ప్రతీ ఏడాది రూ. 15 వేల రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు, ప్రతీ కుటుంబానికి 200 యూ నిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు రూ. 5 లక్షలు, ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వనున్నట్టు చెప్పారు. విద్యార్థులకు రూ.5 లక్షలు, చేయూత పథకంలో ప్రతినెలా రూ. 4 వేల పింఛన్, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యబీమా ఇవ్వనున్నట్టు తెలిపారు. పఠాన్ బస్తి కి చెందిన సుమారు 30 మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన వారికి అంజన్ కుమాదర్ యాదవ్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్ కుమా కర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు వాజిద్ హుస్సేన్, కల్పనా యాదవ్, ఏ బ్లాక్, బి బ్లాక్ అధ్యక్షులు విడి కష్ణ అంజి యాదవ్, మేడి నురేష్, పాశం అనిల్, గుర్రం శంకర్, పట్నం నాగభూషణం గౌడ్, డివిజన్ అధ్యక్షులు జుహేర్ హుస్సేన్, తిరుమల్, జఫీరుద్దీన్, భాస్కర్, అభిషేక్ కెనడీ, పెండెం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గోషామహల్ అభ్యర్థిగా ఆర్‌వీ మహేందర్ కుమార్‌ను ఎంపిక చేయాలి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్
హైదరాబాదులోని బేగంపేట టూరిజం ప్లాజా లో ఆదివారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం సిటీ కమిటీ అధ్యక్షులు ఆర్‌వీ మహేందర్ కుమార్‌ను గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటిం చాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. తెలంగాణ ఉద్యమ కారుడైన మహేందర కుమార్‌ను ఎంపిక చేయాలని సీఎం కేసీఆర్ కోరారు. మలిదశ ఉద్యమకారులను కేసీఆర్ గౌరవించాలని, గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆర్.వి మహేంద్ర కుమార్‌ను అభ్యర్థిగా ప్రకటించిస్తే మున్నూరు కాపు సంఘం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ ప్రధాన కార్యదర్శి వైద్యం వెంకటేశ్వర్లు కార్యనిర్వాక కార్యదర్శి కోలా నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారావు కె.వి.ఆర్ బోరిగం రాజారాం పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి : ముఠా జై సింహా



నవతెలంగాణ-ముషీరాబాద్
క్రీడాకారులను ప్రోత్సహించాలని యువ నాయకుడు ముఠా జై సింహా అన్నారు. ఆదివారం గాంధీనగర్ వార్డు కార్యాలయం ఆవరణలో గాంధీనగర్ కవాడిగూడ డివిజన్లకు చెందిన 20 టీములకు సంబంధించిన క్రీడాకారులకు టీమ్ జై యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఆయన హాజరై క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. క్రీడలను క్రీడాకారులను ఎప్పటికప్పుడు ప్రోత్సహించాలన్నారు. వారిని ప్రోత్సహిస్తే వారి ద్వారా అద్భుతమైన ఆటను ఆస్వాదించొచ్చు అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రతీ క్రీడాకారులకు వారి వారి ఆటలకు సంబంధించిన కిట్లను పంపిణీ చేస్తామని తెలిపారు. క్రీడాకారులు ఏకాగ్రతతో ఆడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, ఆకుల శ్రీనివాస్, శివ సింహ, వల్లాల శ్రీనివాస్ యాదవ్, ఎస్టి ప్రేమ్, బోనం బన్నీ, సాయి తదితరులు పాల్గొన్నారు

అతి తక్కువ ఖర్చుతో విదేశీ వైద్య విద్య

- జీవీకే డైరెక్టర్ విద్యా కుమార్



నవతెలంగాణ-అంబర్‌పేట
నీట్ పరీక్షలో ఉత్తీర్ణులై దేశంలో వైద్య విద్యలో సీటు రాని విద్యార్థులకు విదేశాలలో తక్కువ ఖర్చుతో వైద్య విద్య అందిస్తున్నామని జీవీకే బ్రదర్స్ ఎడ్యుకేట్ డైరెక్టర్ డాక్టర్.జి.విద్యా కుమార్ కాస్పియన్ విశ్వవిద్యాలయం వైస్-డీన్ విద్యా కుమార్ అన్నారు. ఆదివారం శివం రోడ్డులో ధ్రువ ఎల్ఐటి హోటల్లో ఏర్పాటు చేసిన జీవీకే వార్షికోత్సవం సందర్భంగా వైద్య విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జీవీకే డైరెక్టర్ విద్య కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో వైద్య విద్య చదువుతున్న పేద తరగతి మధ్యతరగతి విద్యార్థులకు జీవీకే ద్వారా విదేశాలలో కజకిస్తాన్‌లో పేరుగాంచిన కాస్పియన్ విశ్వవిద్యాలయం ద్వారా నాణ్యత మైన వైద్య విద్య, నాణ్యత మైన ఇండియన్ ఆహారం అందిస్తున్నామని తెలిపారు.

ఎన్నికల వ్యూహ రచనకు ఢిల్లీకి ఆప్ నేతలు



నవతెలంగాణ-హిమాయత్ నగర్ / ముషీరాబాద్
ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల జాబితాను త్వరలో ప్రకటిస్తామని పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రధాన స్రవంతి పార్టీలను దెబ్బతీసేందుకు ఎన్నికల వ్యూహ రచనపై చేర్చించేందుకు ఆప్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఆయన నేతృత్వంలో ఆదివారం హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఆప్ ప్రతినిధి బృందం ఢిల్లీ బయలుదేరి వెళ్ళింది. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీ, పంజాబ్ ఆప్ మేనిఫెస్టో మాదిరిగా ఉచిత విద్యుత్, నాణ్యమైన విద్య, వైద్యం, 80 శాతం స్థానిక నియామక ప్రాధాన్యత, 33 శాతం మహిళా ఉపాధితో సహా పలు వాగ్దానాలతో కూడిన తెలంగాణ ఆప్ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించామని తెలిపారు. ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆప్ దక్షణాది రాష్ట్ర ఇన్‌చార్జి, ఎమ్మెల్యే సోమనాథ్ భారతి తో కలసి చర్చించిన తరువాత త్వరలో ఆప్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తామని ప్రకటించారు. ఆప్ ప్రతినిధి బృందంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్ తదితరులు ఉన్నారు.

రజక సంక్షేమ కమిటీ సభ్యులుగా ముదిగొండ మురళి



నవతెలంగాణ - ముషీరాబాద్
రజక సంక్షేమ హైదరాబాద్ జిల్లా కమిటీ సభ్యులుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదిగొండ మురళి నియమితులయ్యారు. ఈ మేరకు కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి నియామక ఉత్తర్వులు జారీ చేయగా ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ముదిగొండ మురళి మాట్లాడుతూ రజకులు ఎందురుకుంటున్న వివిధ సమస్యలపై మరియు దోబీ ఘాట్ నిర్మాణం.సబ్సిడీతో కూడిన లోన్, లాండ్రి షాప్ లకు 250 యూనిట్ల ఉచిత కరెంటు తదితర సమస్యలపై ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజెస్, జనార్దన్.జి. శ్రీనివాస్, కొండమడుగు మధు,కళ్యాణ్ నాయక్, ఎం వి.జనార్దన్, గౌతమ్ సాయి, మున్నా నాయక్, పొన్నాల ప్రవీణ్, బొడ్డుపల్లి మల్లిఖార్జున్, బొమ్మపాలా వెంకటయ్య, జి.వెంకటేష్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు

'అట్టడుగు వర్గాల అభివృద్ధికి పాశ్వాన్ కృషి ఏనలేనిది'



- లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగాల భీమారావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్
అట్టడుగు వర్గాల అభివద్ధికి లోక్ జనశక్తి పార్టీ వ్యవస్థాపకులు, పద్మభూషణ్ రామ్ విలాస్ పాశ్వాన్ చేసిన కషి ఎనలేనిదని రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగాల భీమారావు అన్నారు.పాశ్వాన్ వర్ధంతిని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు.ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో పాశ్వన్ ప్రధాన పాత్ర పోషించారని కొనియాడారు. త్వరలోనే సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 27 నియోజకవర్గ స్థానాల్లో అభ్యర్థనలు వచ్చాయన్నారు.కేంద్రంలో బీజేపీతో పొత్తులో ఉన్న తమ పార్టీ త్వరలోనే తెలంగాణలో సీట్ల విషయంపై చర్చిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండేండ్లుగా ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను వేయకపోవడం దురదష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పెండ్యాల నర్సింహారావు, అభిరామ్, మేడిశెట్టి వెంకటేశ్వర్ రావు, మేకల విజయలక్ష్మి, భానుమూర్తి, కపా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మచరణ సమితి మీడియా ఇన్‌చార్జిగా పులి సందీప్ గౌడ్



నవతెలంగాణ - ముషీరాబాద్
ముషీరాబాద్ నియోజకవర్గం రామ్ నగర్ డివిజన్ బాకారం ధర్మచరణ సమితి మీడియా ఇన్‌చార్జిగా పులి సందీప్ గౌడ్ నియమితులయ్యారు. 2006 నుంచి 2023 వరకు ధర్మ చరణ సమితిలో మీడియా ఇన్చార్జిగా పనిచేసిన పులి సందీప్ గౌడ్ అనివార్య కారణాల వలన సమితికి రాజీనామా చేశారు. అనంతరం ధర్మచరణ సమితి అధ్యక్షులు పాశం అనిల్ కుమార్ యాదవ్ ఆహ్వానం మేరకు ఆదివారం పున: మీడియా ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పులి సందీప్ మాట్లాడుతూ గతంలో ధర్మ చరణ సమితి అభివద్ధి కోసం కషి చేశానని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా సమితి బలోపేతం కోసం పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పాశం అనిల్ కుమార్ యాదవ్, అడ్వైజర్లు బిసి.వెంకటేశ్ గౌడ్, బాబు రావు, రామానంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి బత్తిని మహేష్ గౌడ్, కోశాధికారి ఆర్.ప్రవీణ్ రెడ్డి, కార్యదర్శులు చంద్ర శేఖర్ నేత, మార్క రమేష్ యాదవ్, రాజమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామనంద గురూజీ ఆధ్వర్యంలో మెడిటేషన్

నవతెలంగాణ-కంటోన్మెంట్



తిరుమలగిరి జయలక్ష్మి గార్డెన్‌లో ఆదివారం రామానంద గురూజీ ఆధ్వర్యంలో మెడిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ ప్రపంచంలో ఏదీ శాశ్వతం కాదని.. భగవంతుడే శాశ్వతమన్నారు. ఓం మంత్రంతో మెడిటేషన్ చేయడం వల్ల ఆరోగ్యం బాగా ఉండి మనస్సు ఆనందంగా ఉంటుందని రామనంద గురూజీ పేర్కొన్నారు.. ఆధ్యాత్మిక ధ్యానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు హాజరై గురూజీని అనుసరిస్తూ మెడిటేషన్ చేశారు.

డ్రయినేజీ, మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ - ముషీరాబాద్
ముషీరాబాద్ నియోజకవర్గంలో డ్రయినేజీ, మంచి నీటి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రజిని సాంబశివరావు ఆధ్వర్యంలో ముషీరాబాద్ డివిజన్ వైఎస్ఆర్ పార్క్ బస్తీలలో ఎమ్మెల్యే పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వైయస్సార్ పార్క్ వద్ద డ్రయినేజీ, మంచినీటి సమస్య తో పాటు విద్యుత్ స్తంభాల సమస్య ఉందన్నారు. వెంటనే సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. త్వరలోనే సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా, స్థానిక డివిజన్ కార్యదర్శి ఆకుల అరుణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అశోక్, కాడ పోయిన బాబురావు, టెంట్ హౌస్ శీను, శివ ముదిరాజ్, సాంబశివరావు, శ్రీధర్ గౌడ్, పరశురాం, సదా ముదిరాజ్, భాస్కర్, సుధాకర్ గుప్తా, రజిని, దీన్ దయాల్ రెడ్డి, సురేష్, బల్ల ప్రశాంత్, వెంకటేష్, లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మన్ ముచ్చ కుర్తి ప్రభాకర్, రాజు, ప్రేమలత రెడ్డి, శ్రీవల్లి, సుకన్య, ప్రమీల, భవతి తదితరులు పాల్గొన్నారు.



కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానోత్సవం

నవతెలంగాణ-అంబర్‌పేట
జి.వి.ఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ గ్రేడింగ్‌లో పాల్గొన్న 47 మంది విద్యార్థులకు రాష్ట్ర మహిళా భద్రతా విభాగం అడిషనల్ ఎస్పీ బురహాన్ అలీ చేతుల మీదుగా బెల్ట్‌లు సర్టిఫికెట్లు అందజేశారు. బెల్ట్ గ్రేడింగ్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ బురహాన్ అలీ మాట్లాడుతూ కరాటే విద్య వయసుతో నిమిత్తం లేదని, అన్ని వయసుల వారికి వర్తిస్తుందని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని, యువత శక్తి వంతులైన అప్పుడు దేశం ప్రతిష్ట పెరుగుతుందని తెలిపారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ ధైర్యం మనోధైర్యం , ఆరోగ్యం మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని చెప్పారు. కరాటే నేటి మహిళలకు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో జీ.వి.ఆర్. కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి, బ్లాక్ బెల్ట్ లు కరీం, అమత రెడ్డి , యోగిని, గణ సంతోషిని, గౌతమ్, షైనీ,నందిని తదితరులు పాల్గొన్నారు

'కుత్బుల్లాపూర్ అసెంబ్లీ టికెట్‌ను వడ్డెర్లకు కేటాయించాలి'

- అఖిల భారత వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్



నవతెలంగాణ-హిమాయత్ నగర్
కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్‌ను బీసీ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన తనకే కేటాయించాలని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అఖిల భారత వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ కోరారు. కరాటక వడ్డెర సంఘం అధ్యక్షులు తిప్పన్న ఒడియారాజ్ భోవి తో కలిసి ఆయన ఢిల్లీలో ఆదివారం ఏఐసీసీ కార్యాలయంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను కలిసి వినతి పత్రం అందజేసినట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వడ్డెర సామాజిక వర్గం సంక్షేమానికి, ఓబీసీల హక్కులు, సమస్యలపై అనేక పోరాటాలు చేసి పరిష్కరించడానికి కషి చేశానని, నిత్యం నియోజకవర్గ ప్రజల మధ్య ఉండే తనకు మంచి గుర్తింపు ఉందని, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 40వేల వడ్డెర సామజిక వర్గానికి చెందిన ఓట్లు, అలాగే వివిధ బీసీ కులాలకు చెందిన ఓట్లు ఎక్కువ మొత్తంలో ఉన్నాయన్నారు. బీసీ సామాజిక వర్గం వడ్డెర కులానికి చెందిన తనకు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ కేటాయిస్తే గెలుపు అవకాశాలు ఎక్కువ శాతం ఉన్నాయన్నారు. అలాగే కుత్బుల్లాపూర్ లో అనేక పారిశ్రామిక వాడలు ఉన్నాయని, సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా, కార్మిక నేతగా మూడు దశాబ్దాల పాటు అనేక సంక్షేమ, సేవ కార్యక్రమాలు, కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి, వారి సమస్యల పరిష్కరానికి కషి చేశానని, తెలిపారు. కార్మిక వర్గం తన వెంట ఉందని మల్లికార్జున్ ఖర్గేకు గుంజ శ్రీనివాస్ విన్నవించారు. అన్ని రంగాల్లో నిర్లక్ష్యానికి గురైన ఎంబీసీలకు రాజకీయ ప్రయోజనాలు కల్పించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దష్టి సారించడం శుభపరిణమన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో వెనుకబడిన తరగతులు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ ను బీసీ వడ్డెర సామాజిక వర్గం, స్థానికుడైన తనకు కేటాయించాలని కోరుతూ, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచి కాంగ్రెస్ పార్టీకి బహుమతిగా అందజేస్తానని ఖర్గేకు గుంజ శ్రీనివాస్ చెప్పారు.తెలంగాణలో ఓబీసీలకు వీలైనన్ని ఎక్కువ సీట్లు కేటాయించి సామజిక న్యాయం అందించడానికి ప్రయత్నిస్తున్నామని, వడ్డెర సామాజిక వర్గానికి న్యాయం చేయడానికి ప్రయత్ని స్తామని మల్లికార్జున్ ఖర్గే చెప్పారని గుంజ శ్రీనివాస్ తెలిపారు.

నందికంటి శ్రీధర్‌కు జంట నగరాల మహేంద్ర సంఘం సన్మానం



నవతెలంగాణ - ముషీరాబాద్
తెలంగాణ రాష్ట్ర అత్యంత వెనకబడిన వర్గాల (ఎంబీసీ) డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన నందికంటి శ్రీధర్ కు జంట నగరాల మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానం జరిగింది. జంట నగరాల మహేంద్ర సంఘం కోశాధికారి రేషం మల్లేష్ నేతత్వంలో సంఘం నాయకులు పిల్లి రాంకుమార్, నందికంటి సాయికుమార్, పాతకోటి రామకష్ణ, కూన నర్సింగరావు, కైలాష్, పాతకోటి వేణుగోపాల్, పిల్లి రాజగోపాల్ తదితరులు తెలంగాణ రాష్ట్ర అత్యంత వెనకబడిన వర్గాల (ఎంబీసీ) డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ కు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు.

ఓట్లు మావే సీట్లు మావే

- ఎమ్మెల్యే ఈటల రాజేందర్
- పరేడ్ మైదానంలో ముదిరాజ్‌ల ఆత్మ గౌరవ సభ




నవతెలంగాణ-అంబర్ పేట
రాష్ట్రంలో ముదిరాజ్ లు అత్యధిక శాతం ఉన్నారని. కానీ ముదిరాజ్ లను రాజకీయంగా ఏ పార్టీ ఆదరించడం లేదని, ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం పరేడ్ మైదానంలో ముదిరాజుల ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడెతూ ఓట్లు మావే సీట్లు మావే అనే నినాదాన్ని ఇచ్చారు. ముదిరాజ్ లకు 11 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. బీసీలకు 9మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంటే కేవలం మూడు పదవులు మాత్రమే ఇచ్చారన్నారు. సభను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశారని, కరీంనగర్, నిజామాబాద్ హైవేలతో పాటు పలు ప్రాంతాల్లో రోడ్లను బ్యారికేడ్లతో బ్లాక్ చేసి సభకు బస్సులను రాకుండా అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. ఒక్క వంతు జనాభా వస్తేనే పరేడ్ మైదానం నిండిపోయిందని, మూడు వంతుల జనాలు రోడ్లపైనే నిల్చిపోయారన్నారు. దళిత ముఖతులను మోసం చేసారని అన్నారు. పదేండ్లుగా ఆదివాసీలకు ఒక్క పదవి అయినా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. అన్ని పార్టీల్లో ముదిరాజ్ లకు సీట్లు కేటాయించాలని అంతే కాకుండా మత్స్య కారం రక్షణ చట్టం, ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజ్ లకు ఒక్క సీటు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా అన్నింటినీ ఎదుర్కొని ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు భారీగా తరలి వచ్చారన్నారు. ముదిరాజ్ లను బీసీ డీ నుంచి ఏ లోకి మార్చాలని తాను ఎమ్మెల్యేగా అయినప్పటి నుంచి కొట్లాడుతూనే ఉన్నానన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత డా. వైఎస్ రాజశేఖర్ రాజ్ లను డీ నుంచి ఏకు మారుస్తా అని ప్రకటించారని అదే సభలో మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు ప్రకటించారన్నారు. ఏ రిజర్వేషన్ ఒక్క సంవత్సరం మాత్రమే అమలైందని .. మైనారిటీదీ ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు కాబట్టి సుప్రీంకోర్టులో వారు గెలిచారని మన తరపున ఎవరూ లేక పట్టించుకోలేదన్నారు.
రవికుమార్ ముదిరాజ్ అలియాస్ బిత్తిరి సత్తి మాట్లాడుతూ తమ జనాభాకు సరిపోయే విధంగా కుర్చీలు ఇయ్యాలని డిమాండ్ చేశారు. చెరువులలో మృతి చెందుతున్న వారి గురించి ఎందుకు ప్రభుత్వం ఆలోచించడం లేదని ప్రశ్నించారు. ఆర్ఎంఎస్ అధ్యక్షులు లోకన బోయిన వెంకటరమణ ముదిరాజ్, మాజీ మంత్రి చంద్రశేఖర్, జి. భూపతి ముదిరాజ్, బోయిని దర్శేఖర్ ముదిరాజ్, నెజ్జున రమేష్ చిత్తరి సత్తి అలియాస్ రవి కుమార్ ముదిరాజ్, భాను - కాష్ , నీలం మధు ముదిరాజ్, అయిర్ పేట కంకర్ ముదిరాజ్, పులిమామిడి రాజు, మద్దెల సంతోష్ ముదిరాజ్, అందె బాబయ్య ముదిరాజ్,, రాష్ట్రం లోని నలు మూలల నుంచి పెద్ద ఎత్తున హాజరయ్యారు.

సహజ మెరుపుకు...

పెరుగు తినడానికి మాత్రమే కాదు.. పలు రకాల చర్మ సమస్యలను పరిష్కరించడంలోనూ ఓ మ్యాజిక్‌లా పనిచేస్తుంది. మీ ముఖ చర్మం ప్రకాశవంతంగా మెరిసిపోవాలంటే ఓ సారి పెరుగు ఫేస్ ప్యాక్‌ను ట్రై చేయండి.

- చెంచా పెరుగు, ఒక అరటిపండు, రెండు చెంచాల రోజ్ వాటర్ లను కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే చర్మం నిగారిస్తుంది.



- జిడ్డు చర్మం ఉన్నవారు.. పెరుగు రెండు చెంచాలు, తేనె చెంచా, నిమ్మకాయ రసం చెంచా చొప్పున ఓ బౌల్‌లోకి తీసుకుని పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఇలా తయారైన మిశ్రమాన్ని ముఖం, మెడ భాగంలో అప్లై చేయాలి. 15 నిమిషాల తర్వాత కొద్దిగా నీరు చల్లి నెమ్మదిగా రబ్ చేస్తూ చల్లని నీటిలో కడిగేయాలి.

పెరుగుతో తయారు చేసిన ఈ రెండు ఫేస్ ప్యాక్‌లను వారంలో రెండు సార్లు చేస్తూ వస్తే మొటిమలతో పాటు ముఖంపై ఉండే ఇతర మచ్చలను కూడా తగ్గిస్తుంది. కొన్ని వారాల పాటు దీన్ని ట్రై చేస్తే చర్మంపై మృత కణాలు పోయి సహజ సిద్ధంగా అందంగా... ఆరోగ్యవంతంగా తయారవుతుంది.

అదేపనిగా మింగేస్తున్నారా?

రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, పెద్ద సంఖ్యలో మాత్రలు, విటమిన్ల టాబ్లెట్లను ఉపయోగించడం సర్వసాధారణమై పోయింది. అయితే విటమిన్ టాబ్లెట్లను అతిగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, శరీరంలో తగినంత విటమిన్లు ఉంటే ఇన్ఫెక్షన్‌లను రాకుండా నిలువరిస్తాయి. అయితే శరీరంలో విటమిన్ల స్థాయిని పెంచడానికి టాబ్లెట్లు, క్యాప్సూల్స్ వాడటం మాత్రం ప్రమాదమని నిపుణులు సూచిస్తున్నారు.

- ఒక నివేదిక ప్రకారం పెద్ద సంఖ్యలో విటమిన్లు వాడటం వల్ల కడుపులో చికాకు, గొంతు నొప్పి, అలసట వంటి సమస్యలు ఏర్పడతాయి.
- కళ్ళు ఆరోగ్యంగా ఉండటానికి విటమిన్ ఎ సహాయపడుతుంది. అయితే ఒక పరిశోధన ప్రకారం, శరీరంలో విటమిన్ ఎ సంఖ్యను పెంచడానికి పెద్ద సంఖ్యలో విటమిన్ ఎ సప్లిమెంట్లను ఉపయోగించడం వల్ల కళ్ళకు నష్టం జరుగుతుంది. చాలా మంది నిపుణుల అభిప్రాయం ప్రకారం, విటమిన్ ఎ ను ఆహారం ద్వారా మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది.



- అమెరికన్ హార్ట్ అసోసియేషన్ శరీరంపై విటమిన్ ఇ ప్రభావంపై ఓ పరిశోధన చేసింది. ఈ పరిశోధన ప్రకారం విటమిన్ ఇ పెద్ద మొత్తంలో తీసుకోవడం వల్ల కంటి కాంతి తగ్గుతుందని తేలింది.

అందుకే మనం విటమిన్‌లను పొందేందుకు తీసుకునే ఆహారం ద్వారానే ప్రయత్నించాలి.



మన కోసం మనమే...

2010లో గాయత్రి వైద్యనాథన్ తన కెరీర్ నుండి ఏడేండ్లు సుదీర్ఘ విరామం తీసుకున్నారు. అయితే ఆమె తన వృత్తిలో ఒక స్పష్టమైన అవగాహనతో ఉన్నారు. పరిశ్రమలో అత్యాధునిక ప్రాజెక్టులతో ఉత్తేజకరమైన సంఘటనలను చూస్తున్నారు. వాస్తవానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగంలో విరామం అనేది అసలు కెరీరే లేకుండా చేస్తుంది. కానీ ఆమె తిరిగి పుంజుకున్నారు. అంతేకాదు నాలుగేండ్లలో లోవ్స్ ఇండియాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ డైరెక్టర్‌గా నాయకత్వ బాధ్యతలు తీసుకున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

'నా విరామం తర్వాత టార్గెట్‌లో ఇంటర్న్‌గా నా కెరీర్‌ను పున:ప్రారంభించాల్సి వచ్చింది. ఆఫీస్ బెంగుళూరులో ఉంది. వారాంతాల్లో హైదరాబాద్‌లో కుటుంబంతో కలిసి ఉండేందుకు వెళ్లేదాన్ని. నేను చేస్తున్నది సరైనదేనా, నా కుటుంబాన్ని వదిలేసి నేను పొరపాటు చేస్తున్నానా.. అని అనుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి' అంటున్నారు ఆమె.

శిక్షణ తీసుకున్నాను

ఎన్నో రోజులు ఆమె నిద్రలేని రాత్రులు గడిపారు. అనేక సందేహాలతో బాధపడేవారు. అయినా పట్టుదలతో ఉన్నారు. గృహిణిగా ఉండటం చాలా అవసరమైన పని అని ఆమె అర్థం చేసుకున్నారు, అంగీకరించారు. అయితే ఆమె తనకు తానుగా వాస్తవంలో ఉండాలని, ఉద్దేశపూర్వకంగా ఏదైనా చేయాలని కోరుకున్నారు. "దీని కోసం నేను మేధోపరంగా ఎంతో నేర్చుకున్నాను. నా కుటుంబం కోసం చేసే పనులే కాకుండా నా కెరీర్‌పై కూడా దృష్టి పెట్టాను. ఆర్థికంగా స్వతంత్రంగా ఉండటమే కాదు నా సామర్థ్యాలకు న్యాయం చేయడం ముఖ్యం. అందుకే శిక్షణ పొందాను, నా నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నాను. ఏదో ఒక సమయంలో కుటుంబం మనకు అండగా ఉంటుంది' అంటారు ఆమె.

సాంకేతికతకు దూరంగా లేదు

'ప్రతి ఒక్కరూ తమకు సంతోషాన్ని కలిగించే విషయాలను గుర్తించడం చాలా ముఖ్యం అని నేను భావిస్తున్నాను. ఎందుకంటే మనకు ఒక జీవితం ఉంటుంది. కుటుంబంలో నా పాత్ర కొంత వరకు పోషించాను కాబట్టి తిరిగి నేను పరిశ్రమకు రావాలని భావించాను' అంటూ ఆమె జతచేస్తున్నారు. ఆమె తన ఏడేండ్ల విరామంలోనూ సాంకేతికతకు దూరంగా లేదు. టెక్ బ్లాగింగ్‌ను ఫ్రీలాన్సర్‌గా స్వీకరించారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికత గురించి రాయడం ప్రారంభించారు. ఈ రంగంలో ఏమి జరుగుతుందో తెలియజేసారు. సర్టిఫైడ్ స్క్రమ్ మాస్టర్‌గా కూడా ఆమె మారారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు ప్రోగ్రామింగ్‌లో కూడా సహాయం చేశారు.

కుటుంబంలో మొదటి ఇంజనీర్

లూసెంట్‌లో తన ఉద్యోగాన్ని విడిచిపెట్టి సాంకేతిక నిపుణురాలిగా, డొమైన్, రిటైల్‌కు మారారు. ఇదే తన కెరీర్ పురోగతిని వేగవంతం చేస్తుందని ఆమె నమ్మారు.

గాయత్రి 1998లో తమిళనాడులోని గిండిలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బి.ఇ పూర్తి చేశారు. ఆమె తన కుటుంబంలో మొదటి ఇంజనీర్. ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి టెలికమ్యూనికేషన్స్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్‌లో ఎం.ఎస్ కూడా చేశారు. ఆమె డి.ఇ షా ఇండియా సాఫ్ట్‌వేర్‌లో తన కెరీర్‌ను ప్రారంభించారు. లూసెంట్‌లో సుదీర్ఘకాలం పని చేయడానికి ముందు హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌లో పని చేశారు.



మక్కువ చూపుతున్నారు

'లూసెంట్‌లో మేము ఆటోమేషన్ ఫ్రేమ్‌వర్క్‌లను రూపొందించడంలో పని చేశాం. నేను రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ మేనేజ్‌మెంట్ గ్రూప్, సీడీఎంఏ డెవలప్‌మెంట్ గ్రూప్‌లో భాగమయ్యాను. పరిశోధన, అభివృద్ధిపై చాలా దృష్టి పెడుతున్నాను. వారి 50, 60 ఏండ్ల వయసులో ఉన్న వ్యక్తులతో ఇప్పటికీ పరిశోధన పట్ల మక్కువ చూపడం చాలా బాగుంది' అని ఆమె గుర్తుచేసుకున్నారు. గాయత్రి 2020లో లోవ్స్ ఇండియాలో చేరారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. సోర్సింగ్ (కస్టమర్ ప్రామిస్) ఇంజనీరింగ్ విభాగానికి నాయకత్వం వహిస్తున్నారు. ఇది కస్టమర్‌లకు బ్రాండ్ నెరవేర్పు వాగ్దానాన్ని నెరవేర్చడానికి బాధ్యత వహిస్తుంది.

కారణాన్ని సమర్థించండి

'చాలా మంది మహిళలు టెక్ రంగంలోకి వస్తున్నప్పటికీ నాయకత్వ స్థాయికి ఎదగలేకపోతున్నారు. ఇప్పటికీ మహిళలు ఇంట్లోని పిల్లలు, వృద్ధుల ప్రాథమిక సంరక్షకులుగా ఉండటమే దానికి కారణమని గాయత్రి అభిప్రాయపడ్డారు. 'కుటుంబ అవసరాలు చూడాల్సి వచ్చినపుడు ప్రాధాన్యం, సమయ నిర్వహణ ప్రశ్న కూడా ఉంది. కొన్నిసార్లు ఒక దానితో ఒకటి పోటీ పడుతుంటాయి. కానీ మీరు ప్రాధాన్యం ఇవ్వడం నేర్చుకోవాలి. మనకి కెరీర్ ముఖ్యమైనది అయితే ఇతరులకు కుటుంబం ముఖ్యమైనది. అయితే మహిళలు అపరాధ భావన లేకుండా ఈ ఎంపికలను చేయగలగాలి. వారు కోరుకున్న దాని కోసం వాదించగలగాలి' అంటారు ఆమె.

తిరిగి పనికి రావడానికి

మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలని, వైఫల్యానికి భయపడవద్దని గాయత్రి అభిప్రాయపడ్డారు. వ్యక్తిగత అనుభవం నుండి ఆమె రిటర్న్‌షిప్‌ల ప్రాముఖ్యతను కూడా నమ్ముతున్నారు. 'లోవ్స్ ఇండియాలో మేము తమ టెక్ కెరీర్‌లను పున:ప్రారంభించాలనుకునే మహిళల కోసం మా ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ అయిన దూ-ఇట్-హెల్సెల్ఫ్ ప్రోగ్రామ్ ప్రారంభించాం.. కొన్ని కార్యక్రమాలు స్త్రీలు తమ ప్రసూతి సెలవు తర్వాత తిరిగి పనికి రావడానికి సహాయపడతాయి. అలాగే మహిళా నాయకుల కోసం లక్ష్య శిక్షణా కార్యక్రమాలు ఉన్నాయి. కంపెనీ వైవిధ్యమైన, సమ్మిళిత వాతావరణాన్ని నిర్ధారించడానికి చాలా సమయం, వనరులు, కృషిని వెచ్చిస్తుంది. నా బృందంలో చాలా మంది మహిళా ఇంజనీర్లు ఉన్నారు. ఎల్లప్పుడూ వారి పరిధుల నుండి బయటికి రావడానికి, ఛాంపియన్‌గా ఉండేలా వారిని ప్రోత్సహిస్తాను. మన కోసం మనం మాట్లాడకపోతే మరెవరూ మన కోసం మాట్లాడతారని నేను అనుకోను' అంటారామె.

సామాజిక సవాళ్లు

గాయత్రి తన మొదటి ఉద్యోగంలో ఏకైక మహిళా ఇంజనీర్. ఆమె కెరీర్ ప్రారంభ రోజుల్లో ఎన్నో సవాళ్ళను ఎదుర్కొన్నారు. అవకాశాల పరంగా ఇప్పటి మహిళల నట్ల వివక్ష కాస్త తగ్గిందని, అయితే పోరాటాల ఫలితంగానే ఇది సాధ్యమైందంటారు. 'ఉద్యోగం డిమాండ్ చేస్తే ఇప్పటి లాగా 16-18 గంటలు పని చేయడం అప్పట్లో స్త్రీలకు అంత సులభం కాదు. వనరులు, ఇంటర్నెట్ యాక్సెస్ అంత సాధారణం కాదు. ఇప్పుడు కార్యాలయాల్లో ఇంటర్నెట్ సదుపాయం కూడా భారీగా ఉంది' ఆమె చెప్పారు. లూసెంట్‌లో ఉన్నప్పుడు ఆమె హైదరాబాద్‌లోని బెల్ ల్యాబ్స్ ఇండియా ప్రొడక్ట్ రియలైజేషన్ సెంటర్‌లో భాగంగా టెలికామ్‌లో పని చేశారు.

యుద్ధ మేఘాలు..

(మొదటిపేజీ తరువాయి)

వైమానిక దళాలు పెద్దయెత్తున దాడులకు దిగాయి.. ఈ దాడులు రెండవ రోజు కూడా కొనసాగడంతో గాజా ప్రజల పరిస్థితి దారుణంగా తయారైంది. ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు కురిపిస్తున్న బాంబుల వర్షానికి పాలస్తీనా నేషనల్ ఇస్లామిక్ బ్యాంక్‌తో బాటు పలు పౌర మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. ఈ దాడులో 380 మంది పాలస్తీనియన్ పౌరులు చనిపోయారని, మరో 2200 మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వ శాఖ తెలిపింది. వందలాది మంది క్షతగాత్రులతో గాజా సిటీలో ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. ఇజ్రాయిల్ వైమానిక దాడుల వల్ల గాజా సిటీలో 80 శాతం ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మహిళలు, పిల్లలు, వృద్ధుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇదిలా ఉండగా లెబనాన్ నుంచి ఇజ్రాయిల్ ఆక్రమిత షెబా ఫామ్ ప్రాంతంపై హిజ్బుల్లా సాయుధ గ్రూపు మోర్టార్లతో దాడి చేసింది. దీనికి ఫిరంగులతో సమాధానం చెబుతామని ఇజ్రాయిల్ తెలిపింది. ఈజిప్టులో పోలీసులు ఇద్దరు ఇజ్రాయిలీ టూరిస్టులను కాల్చివేసినట్టు అల్‌జజీరా వెబ్‌సైట్ తెలిపింది.

గాజా రక్త గాథ..

(మొదటిపేజీ తరువాయి)

మొదలవగానే హడావిడిగా ఖండనలు మొదలవుతాయి. ఇజ్రాయిల్ ప్రభుత్వానికి ఒక నేరస్తుడు నాయకత్వంవహిస్తున్నాడని, అతని ప్రభుత్వం ఫాసిస్టులైన జాతి దురహంకారవాదులతో నిండివున్నదన్న వాస్తవాన్ని చూడటానికి మీడియా సైతం సిద్ధంగా లేదు.

ఉక్రెయిన్ యుద్ధం గురించి రాసేటప్పుడు సామ్రాజ్యవాద దేశాల మీడియా "క్రిమియాను చట్టవిరుద్దంగా ఆక్రమించిన రష్యా" అని రాయకుండా ఉండదు. క్రిమియాను ఉక్రెయిన్ తిరిగి స్వాధీనం చేసుకునేదాకా అమెరికా మద్దతు ఇస్తూనే ఉంటుందని అమెరికా ప్రకటిస్తూనే ఉంటుంది. అయితే ఇజ్రాయిల్ చట్టవిరుద్ధంగా పాలస్తీనా భూభాగాలను ఆక్రమించుకోవటాన్ని అమెరికా ఎన్నడూ ఖండించలేదు. గాజాలో నివసించే పాలస్తీనియన్లకు కోట్లాది డాలర్ల విలువైన ఆయుధాలను సరఫరా చేసే మద్దతుదార్లు ఎవ్వరూ లేరు. ఇజ్రాయిలీ మిలిటరీ ఆక్రమణలకు వ్యతిరేకంగా పాలస్తీనియన్లు సాయుధ తిరుగుబాటు మొదలెట్టగానే అమెరికా ప్రతిసంవత్సరం ఇజ్రాయిల్ కు 100ల కోట్ల డాలర్ల విలువగల ఆయుధాలను సరఫరా చేస్తుంది. పాలస్తీనా యోధులను టెర్రరిస్టులుగా నాటో దేశాల మీడియా అభివర్ణిస్తోంది. వాస్తవంలో పాలస్తీనా జనసాంద్రత ఎక్కువగావున్న గాజా ప్రాంతంలో విచక్షణారహితంగా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులలో వేలాది పాలస్తీనా ప్రజలు మరణించారు. శనివారం రాత్రి ఎప్పటినుంచో దిగ్బంధానికి గురైన గాజా ప్రాంత పాలస్తీనీయుల సమూహిక హననానికి నెతాన్యాహు పిలుపునిచ్చాడు. పాలస్తీనా నగరాలను శిథిలాలుగా మార్చటానికి ఇజ్రాయిల్ సర్వసన్నద్ధం అవుతోంది. ఇజ్రాయిలీ ప్రభుత్వంలోగల రెలిజియస్ జియోనిస్టు పార్టీ ఆక్రమిత ప్రాంతాలనుంచి పాలస్తీనా ప్రజలను పారద్రోలాలని, పాలస్తీనీయుల హననానికి పాల్పడాలని, అల్ అక్సా మసీదును ధ్వంసం చెయ్యాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. పాలస్తీనావాసులు ఇజ్రాయిలీ ఘాతుకాలను ప్రతిఘటించజాలరనే జాతి దురహంకార ఇజ్రాయిలీ ప్రభుత్వ అంచనాలకు భిన్నంగా పాలస్తీనా ప్రజలు అనూహ్యంగా తిరగబడి అందరినీ ఆశ్చర్యపరిచారు. దీనికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు ఎటువంటి వైఖరి తీసుకున్నా ప్రపంచ వ్యాప్తంగా 100ల కోట్ల ప్రజల సహానుభూతి పాలస్తీనా ప్రజలకు ఉంది.

అనేక అరబ్ దేశాల ప్రభుత్వాలు ఘర్షణలను అదుపులో ఉంచాలని ఇరుపక్షాలను కోరాయి. అల్ అక్సా మసీదు విధ్వంసాన్ని ఆపే బాధ్యత ఇజ్రాయిల్ దేనని కతార్ ఒక ప్రకటనను విడుదల చేసింది. పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిలీ హింసకు గురికాకుండా చూడవలసిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపైన ఉన్నదని కూడా ఆ ప్రకటనలో ఉంది. నిరంతరం పాలస్తీనా భూభాగాలను ఆక్రమిస్తూ పాలస్తీనా ప్రజల న్యాయమైన హక్కులను ఇజ్రాయిల్ కాలరాస్తున్నదని సౌదీ అరేబియా విదేశాంగ శాఖ పేర్కొంది. గరిష్ట సంయమనం పాటించి పౌరుల ప్రాణ నష్టాన్ని నివారించకపోతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని ఈజిప్టు హెచ్చరించింది. ఇరు పక్షాలు సంయమనం పాటించాలని, అల్ అక్సా మసీదు చారిత్రిక, మతపరమైన అతస్తుకు భంగం కలుగకుండా చూడాలని టర్కీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగాన్ అన్నాడు. ఇజ్రాయిల్ ఆక్రమణల కొనసాగింపుకు నిరసనగానే హమస్ ప్రతిఘటనను చూడాలని లెబనాన్ స్థావరంగా పనిచేస్తున్న హెజ్బొల్లా మిలిటెంట్ గ్రూపు ఒక ప్రకటనలో పేర్కొంది.

న్యూస్ క్లిక్‌కు ఎస్‌కేఎం మద్దతు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

న్యూస్‌క్లిక్ జర్నలిస్టులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి రైతుల ఉద్యమంపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం పునరుద్ధరించిన దాడికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా భారీ ఆందోళనలకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపు ఇచ్చింది. ఈ మేరకు ఆదివారం ఎస్‌కేఎం ప్రకటన విడుదల చేసింది. ఢిల్లీలో చారిత్రాత్మకమైన ఎస్‌కేఎం నేతృత్వంలోని రైతు ఉద్యమంపై ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో చేసిన దుర్మార్గపు ఆరోపణల గురించి తెలుసుకున్న ఎస్‌కేఎం దిగ్భ్రాంతికి గురైందని పేర్కొంది. మీడియా హౌస్ న్యూస్‌క్లిక్, జర్నలిస్టులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో రైతుల ఉద్యమంపై చేసిన ఆరోపణలన్నింటినీ ఎస్‌కేఎం నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తుంది. అవి అబద్ధం, ప్రేరేపితమైనవని పేర్కొంది. రైతుల ఉద్యమం "దేశంలో సరఫరాలు, సేవలకు అంతరాయం కలిగించడం, ఆస్తి నష్టం, విధ్వంసం, ఆర్థిక వ్యవస్థకు భారీ నష్టాన్ని కలిగించడం, అక్రమ విదేశీ నిధులతో అంతర్గత శాంతిభద్రతల సమస్యలు" అని ఎఫ్ఐఆర్‌లో నిరాధారం తప్పుడు, కొంటె ఆరోపణలను ఎస్‌కేఎం తిరస్కరించింది. "బీజేపీ ప్రభుత్వ రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల చట్టాలు, విధానాలకు వ్యతిరేకంగా ఎస్‌కేఎం నేతృత్వంలోని రైతులు, దేశంలోని అన్నదాతలు శాంతియుత నిరసనలో పాల్గొన్నారు. రైతులకు సరఫరాకు అంతరాయం కలగలేదు. రైతుల వల్ల ఎలాంటి ఆస్తి నష్టం జరగలేదు. రైతుల వల్ల ఆర్థిక వ్యవస్థకు ఎలాంటి నష్టం జరగలేదు. రైతుల వల్ల శాంతిభద్రతల సమస్య తలెత్తలేదు. ముండ్ల కంచెలు, నీటి ఫిరంగులు, లాఠీ చార్జీలు, రోడ్లపై కందకాలు తవ్వడం వంటివాటితో దేశ రాజధానికి చేరుకునే వారి ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోకుండా కేంద్ర ప్రభుత్వం రైతులను హింసాత్మకంగా ఆపారు. అది దేశ ప్రజలకు, రైతులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. మండుతున్న వేసవి ఎండలు, కుండపోత వర్షాలు, గడ్డకట్టే చలితో రైతులు 13 నెలల పాటు నిరసనలో కూర్చోవలసి వచ్చింది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం శాంతి భద్రతల సమస్యలను సృష్టించింది. లఖింపూర్ ఖేరీ వద్ద ర్యాలీ చేస్తున్న రైతులపై వాహనాలతో తొక్కించి, నలుగురు రైతులు, ఒక జర్నలిస్టును చంపారు. ఈ దాడి వెనుక కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఆయన కుమారుడి హస్తం ఉంది. ఇప్పటి వరకు ప్రధానమంత్రి ఆ మంత్రిని తొలగించలేదు. మోడీ ప్రభుత్వ అణచివేతను ఎదుర్కోవడానికి లఖింపూర్ ఖేరీ రైతులతో సహా 735 మంది రైతులు తమ ప్రాణాలను త్యాగం చేయాల్సి వచ్చింది" అని పేర్కొంది.

"న్యూస్‌క్లిక్ ఎఫ్ఐఆర్ తో రైతు ఉద్యమంపై మళ్లీ దాడి చేసినందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సామూహిక నిరసనలను ఎస్‌కేఎం ప్రకటించింది. న్యూస్‌క్లిక్ ఎఫ్ఐఆర్‌లో రైతుల ఉద్యమంపై చేసిన తప్పుడు, దుర్మార్గపు ఆరోపణలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రతి రాష్ట్ర రాజధాని, జిల్లా కేంద్రం, మండల కేంద్రంలో పెద్దఎత్తున నిరసన పిలుపు ఇచ్చింది. రైతుల ఉద్యమంపై వచ్చిన అన్ని ఆరోపణలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్‌కేఎం నాయకుల ప్రతినిధి బృందాలు భారత రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, కేంద్ర హోం మంత్రి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఢిల్లీ పోలీసు కమిషనర్‌కి వినతి సమర్పిస్తాం" అని పేర్కొంది.

లోక్‌సభ బరిలో ఉంటా

(మొదటిపేజీ తరువాయి)

అప్పు చేస్తే తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ 5లక్షల 60వేల కోట్ల అప్పు చేసిందని, దేశంలో తొమ్మిదేండ్లలో రూ.112 లక్షల కోట్లు మోడీ ఖర్చు చేశారని అన్నారు. మోడీ, కేసీఆర్‌లు చేసిన అవినీతిపై ఒకరిపై మరొకరు మాట్లాడుతున్నారని, రైతుబంధు పేర మధ్య తరగతి రైతులకు డబ్బులిస్తూ లిక్కర్‌పై పెంచిన ధరలతో ఒక్క కుటుంబం నుండే రూ.40వేలు వసూలు చేస్తున్నారన్నారు. మద్యం, డబ్బు లేకుండా పోటీ చేయాలని గత ఎన్నికల్లో సవాల్ చేసినా స్వీకరించలేదన్నారు.ఉపఎన్నికలో జానారెడ్డిని ఓడించడానికి శత విధాలా ప్రయత్నం చేసినా దగ్గర ఫలితం సాధించారన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం తన వారసులను తయారు చేస్తున్నానని, ఉచిత కరెంటు మొదలు పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని, తమ పార్టీ అధికారంలోకొస్తే 24గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తామన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రజలకు అండగా మేమంతా ఉంటామని చెప్పారు.

హస్తం జాబితాపై సర్వేత్రా ఆసక్తి

(మొదటిపేజీ తరువాయి)

పీసీసీ నేతలు ఆశావహులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. 30 నియోజకవర్గాలకు ఒకే దరఖాస్తు రావడంతో వీరి అభ్యర్థిత్వానికి హైకమాండ్ ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. మరో 30 నియోజకవర్గాల్లో అభ్యర్థుల జాబితా కొలిక్కి వచ్చినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఓ ముప్పై నియోజకవర్గాల్లో టికెట్ల కోసం గట్టి పోటీ ఉండడంతో మరొకసారి సర్వేలు నిర్వహించాలని స్క్రీనింగ్ కమిటీ నిర్ణయించింది. ఈ నెల 7వ తేదీన పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం జరుగుతుందని అనుకున్నా అదీ జరగలేదు. ఈ వారంలో పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమై తెలంగాణతో పాటు మిగిలిన రాష్ట్రాలకు అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం తీసుకుంటుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కేంద్ర ఎన్నికల కమిటీ తేదీ ఖరారైన వెంటనే, స్క్రీనింగ్ కమిటీ సమావేశమై మొదటి జాబితాకు దాదాపు 70 నియోజకవర్గాలకు అభ్యర్థుల పేర్లను ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

27 నియోజకవర్గాల్లో రీ సర్వేలు..

సూర్యాపేట, జనగామ, ఖైరతాబాద్, ఎల్బీనగర్, జూబ్లీహిల్స్, మిర్యాలగూడ, భువనగిరి తదితర 27 నియోజకవర్గాలల్లో రీ సర్వేలు చేసినట్టు సమాచారం. గెలుపే లక్ష్యంగా పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో కూడా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఆలస్యం కావడం పార్టీ గెలుపుపై ప్రభావం తీవ్రంగా చూపినట్టు రాష్ట్ర నాయకత్వం అంచనా వేస్తోంది. అందుకే ముందస్తుగా అభ్యర్థుల ప్రకటన చేయాలని భావిస్తున్నప్పటికీ అవకాశాలు కనిపించడం లేదని కాంగ్రెస్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. అయితే కొత్తగా పార్టీలో చేరుతున్న వారిని ఎక్కడ? ఎలా? అడ్జస్ట్ చేస్తారనేది కూడా ఆసక్తికరంగా మారింది.

ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా వ్యూహాలు..

(మొదటిపేజీ తరువాయి)

భావ సారూప్య పార్టీలతో ఆ పార్టీ చర్చలు జరుపుతోంది. ఈ వారంలో ఈ చర్చలు కూడా ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఈ వ్యవహారంలో కమ్యూనిస్టు పార్టీలు కీలకంగా మారనున్నాయి. కాబట్టి ఆ పార్టీల నేతలతో కాంగ్రెస్ పెద్దలు చర్చలు జరుపుతున్నారు. ఈ చర్చలు కూడా ఫలప్రదమైనట్లు తెలుస్తోంది. కాబట్టి ఈ వారంలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా కచ్చితంగా వెలువడే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ సమాచారం. కమ్యూనిస్టులతో పొత్తు నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎవరి పేర్లు ఉంటాయనేదే ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా మారింది. ప్రత్యర్థి బీఆర్ ఎస్ అధినేత అభ్యర్థులను ప్రకటించి ఇప్పటికే నెల రోజులకు పైగా అవుతున్న దష్ట్యా కాంగ్రెస్ పార్టీ జాబితా ఎలా ఉండబోతుందనే అంశం చర్చనీయాంశంగా మారింది. భారీగా దరఖాస్తుదారులు ఉన్న నియోజకవర్గాలు, కీలక నేతలు పోటీపడుతున్న స్థానాలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది.

ఎన్నికల షెడ్యూల్‌లోపు బదిలీలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆదివారం సీఎం కేసీఆర్‌కు ఆయన లేఖ రాశారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు మధ్యలో ఆగిపోతున్నాయనీ, హై కోర్టులో కేసులు పడుతున్నాయనీ, ప్రతి కేసుపై స్టేలు కూడా సులభంగా వస్తున్నాయని తెలిపారు. కోర్టు స్టేలను తొలగించటం రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్య డైరెక్టరేటుకు సాధ్యం కావటం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో పాఠశాల విద్యాశాఖ తగిన శ్రద్ధ చూపటం లేదనీ, ప్రభుత్వ అడ్వకేటుకు సరైన సమాచారాన్ని ఇవ్వటంలో వైఫల్యం ఉందని తెలిపారు. పాఠశాల విద్యాడైరెక్టరేట్ అలా తయారు కావటానికి కేంద్రీకృత పాలనే కారణమని ఆరోపించారు. ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతుల గురించి పలు మార్లు ప్రకటించినా "ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నచందంగా" ఉన్నదని గుర్తు చేశారు.

బీహార్‌లో 22 మంది జలసమాధి

(మొదటిపేజీ తరువాయి)

భోజ్‌పూర్ పడవ ప్రమాదంలో ఐదుగురు, జహనబాద్‌లో నలుగురు, పాట్నా, రోహతాస్‌ల్లో ముగ్గురేసి, దర్భాంగ, నవాడా ప్రమాదాల్లో ఇద్దరేసి మరణించారు. మధేపుర, కైమూర్, ఔరంగబాద్ జిల్లాల్లో పడవ ప్రమాదాల్లో ఒక్కొక్కరు చొప్పున చనిపోయారు. ఈ ప్రమాదాలపై ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులపై ఆధారపడిన కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం అందజేస్తామని ప్రకటించారు.

ఢిల్లీలో మరో ఇద్దరు మృతి

ఢిల్లీలోని న్యూ ఉస్మాన్‌పూర్‌కు చెందిన యమునా ఖదర్ ప్రాంతంలో నదిలో మునిగి ఇద్దరు అన్నదమ్ములు మరణించారు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని వీరిని జెపిసి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఇద్దరూ మరణించారని వైద్యులు తెలిపారు. మృతుల్ని ఢిల్లీలోని గర్హి గ్రామంలోని పుస్తా ప్రాంతానికి చెందిన కవల సోదరులుగా గుర్తించారు.

ఉద్యోగులు, పెన్షనర్లకు సీఎం తీపి కబురు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్లకు సీఎం కే.చంద్రశేఖర్‌రావు తీపికబురు అందించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత, మరింత నాణ్యమైన చికిత్స అందించేందుకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను ప్రత్యేకంగా ఎంప్లాయి హెల్త్ కేర్ ట్రస్ట్ (ఈహెచ్‌సీటీ) పేరుతో ఏర్పాటు చేసి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆదివారం వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రత్యేక ఆరోగ్య పథకం అమలు చేయాలని మొదటి పీఆర్సీ కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. పథకం అమలు కోసం ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేసి ఉద్యోగులు, పెన్షనర్ల నుంచి కొంత మొత్తాన్ని, అంతే మొత్తంలో ప్రతి నెలా ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌గా జమ చేయాలని పేర్కొంది.ఈ మేరకు తమ మూల వేతనంలో ఒక శాతం కాంట్రిబ్యూషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వానికి గతంలో విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఆదేశం మేరకు మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో పలుమార్లు ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. వారి ప్రతిపాదనలను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఈ ట్రస్టుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) చైర్ పర్సన్‌గా వ్యవహరిస్తారు.

మంత్రి హరీశ్ రావు హర్షం

నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ పట్ల ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ట్రస్ట్ ఏర్పాటు చేయడంపై సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామనీ, తమది ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వమని సీఎం కేసీఆర్ మరోసారి నిరూపించారని ఆయన స్పష్టం చేశారు.

లక్ష్యం 200 పరుగులు. ఛేదనలో రెండు పరుగులకే టాప్ ఆర్డర్‌లో మూడు వికెట్లు పతనం. రోహిత్, కిషన్, అయ్యర్ సున్నా పరుగులకే నిష్క్రమించారు. బంతి తిరుగుతున్న పిచ్‌పై మాక్స్‌వెల్, జంపా మాయను కాచుకుని నిలువటం సాధ్యమేనా అనే అనుమానాలు. ఇక్కడే విరాట్ కోహ్లి (85), కెఎల్ రాహుల్ (97) మ్యాచ్‌ను మలుపు తిప్పారు. అర్థ సెంచరీలతో నాల్గో వికెట్‌కు 165 పరుగులు జోడించిన కోహ్లి, రాహుల్.. చెన్నైలో కంగారూ కొట్టి ప్రపంచకప్ వేటను షురూ చేశారు.

కంగారూను కొట్టి..

- ప్రపంచకప్‌లో భారత్ బోణీ
- ఛేదనలో రాహుల్, కోహ్లి జోరు
- జడేజా, కుల్దీప్, అశ్విన్ మ్యాజిక్

ఆసీస్‌పై భారత్ ఘన విజయం

నవతెలంగాణ-చెన్నై

ఐసీసీ 2023 ప్రపంచకప్ వేటలో టీమ్ ఇండియా తొలుత ఆస్ట్రేలియా మెడలు వంచింది. ఆదివారం చెన్నైలో జరిగిన ప్రపంచకప్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై 6 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. 200 పరుగుల ఛేదనలో కెఎల్ రాహుల్ (97 నాటౌట్, 115 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు), విరాట్ కోహ్లి (85, 16 బంతుల్లో 6 ఫోర్లు) అర్థ సెంచరీలతో కదం తొక్కారు. రోహిత్ శర్మ (0), ఇషాన్ కిషన్ (0), శ్రేయస్ అయ్యర్ (0) ఖాతా తెరవకుండానే నిష్క్రమించటంతో 2/3తో నిలిచిన భారత్ తీవ్ర ఒత్తిడిలో కూరుకుంది. రాహుల్, కోహ్లి జోడీ ఆసీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని విజయాన్ని అందించింది. తొలుత రవీంద్ర జడేజా (3/28), కుల్దీప్ యాదవ్ (2/42), జస్‌ప్రీత్ బుమ్రా (2/35) రాణించటంతో ఆస్ట్రేలియా 199 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో డెవిడ్ వార్నర్ (41, 52 బంతుల్లో 6 ఫోర్లు), స్టీవ్ స్మిత్ (46, 71 బంతుల్లో 5 ఫోర్లు) రాణించారు. ఛేదనలో చెలరేగిన కెఎల్ రాహుల్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.



భయపడినా..అదరగొట్టారు

ఛేదనలో టీమ్ ఇండియాకు ఆసీస్ పేసర్లు గట్టి షాక్ ఇచ్చారు. లక్ష్యం చిన్నదే అయినా.. 2 పరుగులకే మూడు వికెట్లు చేజార్చుకోవటంతో ఆతిథ్య జట్టు విజయావకాశాలు అమాంతం పడిపోయాయి. జోశ్ హాజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్ నిప్పులు చెరగటంతో రోహిత్ శర్మ (0), ఇషాన్ కిషన్ (0), శ్రేయస్ అయ్యర్ (0) ఇన్నింగ్స్ తొలి 12 బంతులకే పెవిలియన్ బాట పట్టారు. ఈ సమయంలో విరాట్ కోహ్లి (85), కెఎల్ రాహుల్ (97 నాటౌట్) అద్భుత ఆటతీరు చూపించారు. ఛేదనలో మొనగాడు కోహ్లికి రాహుల్ చక్కటి సహకారం అందించాడు. కోహ్లి 12 పరుగుల వద్ద ఓ జీవన దానం పొందాడు. అవకాశం చక్కగా సద్వినియోగం చేసుకున్న కోహ్లి.. మూడో వికెట్‌కు రాహుల్‌తో కలిసి గెలుపు భాగస్వామ్యం నిర్మించాడు. కోహ్లి మూడు ఫోర్లతో 75 బంతుల్లో అర్థ సెంచరీ సాధించగా.. రాహుల్ ఐదు ఫోర్లతో 72 బంతుల్లో అర్థ శతకం కొట్టాడు. అర్థ సెంచరీల అనంతరం ఇద్దరూ గేర్ మార్చారు. చివర్లో కోహ్లి అవుటైనా.. హార్దిక్ పాండ్య (11 నాటౌట్) తోడుగా రాహుల్ లాంఛనం ముగించాడు. 41.2 ఓవర్లలోనే భారత్ 201 పరుగులు చేసి ప్రపంచకప్‌లో తొలి విజయం సాధించింది. ఆసీస్ బౌలర్లలో హాజిల్‌వుడ్ (3/38) మూడు వికెట్ల ప్రదర్శనతో చెలరేగాడు.

మనోళ్ల మాయ

టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా తొలుత ఎంచుకుంది. ఓపెనర్ మిచెల్ మార్ష్ (0)ను బుమ్రా పవర్‌ప్లేలోనే సాగనంపి బ్రేక్ ఇచ్చాడు. కానీ డెవిడ్ వార్నర్ (41), స్టీవ్ స్మిత్ (46) జోడీ ఆసీస్‌ను నిలబెట్టారు. రెండో వికెట్‌కు 69 పరుగులు జోడించారు. దీంతో ఆస్ట్రేలియా మంచి స్కోరు దిశగానే సాగింది. కానీ బంతి స్పిన్నర్ల చేతికి అందటంతో కథ మారింది. వార్నర్‌ను కుల్దీప్.. స్మిత్‌ను జడేజా సాగనంపగా.. ఆ తర్వాత మరో బ్యాటర్ క్రీజులో కుదురుకోలేదు. మార్నస్ లబుషేన్ (27), గ్లెన్ మాక్స్‌వెల్ (15)లను సైతం జడేజా, కుల్దీప్ జోడీ వెనక్కి పంపించింది. వికెట్ కీపర్ అలెక్స్ కేరీ (0) డకౌట్‌గా నిష్క్రమించాడు. దీంతో 110/2 నుంచి ఆసీస్ 119/5తో పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. కామెరూన్ గ్రీన్ (8), ఆడం జంపా (6)లు సైతం ఎంతోసేపు క్రీజులో నిలువలేదు. చివర్లో కెప్టెన్ పాట్ కమిన్స్ (15), మిచెల్ స్టార్క్ (28) కాసిన్ని పరుగులు జోడించారు. 49.3 ఓవర్లలో కుప్పకూలిన ఆస్ట్రేలియా 199 పరుగులు చేసింది. భారత బౌలర్లలో జడేజా మూడు వికెట్లు పడగొట్టగా.. కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా రెండేసి వికెట్లు కూల్చారు. అశ్విన్ ఒక్క వికెటే తీసినా పరుగుల నియంత్రణతో బ్యాటర్లపై ఒత్తిడి పెంచి.. మరో ఎండ్‌లో వికెట్ల వేటకు మార్గం సుగమం చేశాడు.



స్కోరు వివరాలు :

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (ఎల్బీ) హాజిల్‌వుడ్ 0, ఇషాన్ కిషన్ (సి) కామెరూన్ గ్రీన్ (బి) మిచెల్ స్టార్క్ 0, విరాట్ కోహ్లి (సి) లబుషేన్ (బి) హాజిల్‌వుడ్ 85, శ్రేయస్ అయ్యర్ (సి) వార్నర్ (బి) హాజిల్‌వుడ్ 0, కెఎల్ రాహుల్ 97 నాటౌట్, హార్దిక్ పాండ్య 11 నాటౌట్, ఎక్స్‌ట్రాలు : 8, **మొత్తం : (41.2 ఓవర్లలో 4 వికెట్లకు) 201.**

వికెట్ల పతనం : 1-2, 2-2, 3-2, 4-167.

బౌలింగ్ : మిచెల్ స్టార్క్ 8-0-31-1, జోశ్ హాజిల్‌వుడ్ 9-1-38-3, పాట్ కమిన్స్ 6.2-0-33-0, గ్లెన్ మాక్స్‌వెల్ 8-0-33-0, కామెరూన్ గ్రీన్ 2-0-11-0, ఆడం జంపా 8-0-53-0.

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ : వార్నర్ (సి,బి) కుల్దీప్ యాదవ్ 41, మిచెల్ స్టార్క్ (సి) కోహ్లి (బి) బుమ్రా 0, స్టీవ్ స్మిత్ (బి) రవీంద్ర జడేజా 46, లబుషేన్ (సి) రాహుల్ (బి) రవీంద్ర జడేజా 27, మాక్స్‌వెల్ (బి) కుల్దీప్ యాదవ్ 15, అలెక్స్ కేరీ (ఎల్బీ) రవీంద్ర జడేజా 0, కామెరూన్ గ్రీన్ (సి) హార్దిక్ పాండ్య (బి) అశ్విన్ 8, పాట్ కమిన్స్ (సి) శ్రేయస్ అయ్యర్ (బి) బుమ్రా 15, మిచెల్ స్టార్క్ (సి) శ్రేయస్ అయ్యర్ (బి) సిరాజ్ 28, ఆడం జంపా (సి) కోహ్లి (బి) హార్దిక్ పాండ్య 6, హాజిల్‌వుడ్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 12, మొత్తం : (49.3 ఓవర్లలో ఆలౌట్) 199.

వికెట్ల పతనం : 1-5, 2-74, 3-110, 4-119, 5-119, 6-140, 7-140, 8-165, 9-189, 10-199.

బౌలింగ్ : బుమ్రా 10-0-35-2, మహ్మద్ సిరాజ్ 6.3-1-26-1, హార్దిక్ పాండ్య 3-0-28-1, అశ్విన్ 10-1-34-1, కుల్దీప్ యాదవ్ 10-0-42-2, రవీంద్ర జడేజా 10-2-28-3.

ఆసక్తిగా హెచ్‌సీఏ ఎన్నికలు!

పోటీలో నిలువనున్న మూడు ప్యానల్స్?



నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్ర జట్ల ఎంపికలో అవినీతి, నిధుల దుర్వినియోగం, అంతర్గత కుమ్ములాటలు, ఆఖరుకు అంబుడ్స్‌మన్ నియామకం సైతం వివాదాస్పదమై.. హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అంటేనే క్రీడాకారుల్లో అసహ్యం వచ్చేసింది!. సుప్రీంకోర్టు నియమిత ఏకసభ్య కమిటీ జస్టిస్ లావు నాగేశ్వరరావు హెచ్‌సీఏను నిరంతర సంక్షోభం నుంచి బయటపడేసేందుకు... బహుళ క్లబ్‌లు, విరుద్ధ ప్రయోజనాలు పొందిన వారిని ఎన్నికలకు దూరం చేసిన సంగతి తెలిసిందే. కేంద్ర ఎన్నికల సంఘం మాజీ సీఈసీ వి.ఎస్ సంపత్ ఎన్నికల అధికారిగా అక్టోబర్ 20న హెచ్‌సీఏ ఆఫీస్ బేరర్లకు ఎన్నికలకు జరుగనున్నాయి. సుదీర్ఘ వివాదానికి తెరపడుతూ హెచ్‌సీఏలో మళ్లీ ఎన్నికల హడావిడి మొదలైంది. దీంతో హెచ్‌సీఏపై పట్టు సాధించేందుకు పలువురు ప్రయత్నాలు చేస్తున్నారు.

పోటీలో మూడు ప్యానల్స్ : నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుంచి ఆరంభం కానుంది. ఈ నెల 4న ఎలక్టోరల్ కాలేజ్ జాబితాలో ఉన్న సభ్యులతో ఏకసభ్య కమిటీ, ఎన్నికల అధికారి కీలక సమావేశం నిర్వహించారు. తుది ఓటర్ల జాబితా సైతం విడుదల చేశారు. గత మూడు దశాబ్దాలుగా హెచ్‌సీఏను ఏలుతున్న అడ్మినిస్ట్రేటర్లు ఈ పర్యాయం ఎన్నికలకు దూరమయ్యారు. దీంతో హెచ్‌సీఏ అధికారం దక్కించుకుని.. అభివృద్ధి ఏంటో చూపిస్తామని అధ్యక్ష రేసులో నిలిచిన ఓ వ్యక్తి నవతెలంగాణతో చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రధానంగా మూడు ప్యానల్స్ పోటీపడుతున్నాయి. అధికార పార్టీ అండదండలతో ఓ జాతీయ క్రీడా సంఘం అడ్మినిస్ట్రేటర్ బరిలో నిలుస్తుండగా.. హెచ్‌సీఏ మాజీ అధ్యక్షులు ఇద్దరు తమ ప్యానల్స్‌ను పోటీలో నిలుపుతున్నారు. బీజేపీ నాయకుడైన ఓ హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు తన ప్యానల్‌ను నిలుపుతున్నప్పటికీ.. అదే పార్టీలో కొనసాగుతున్న కొందరు హెచ్‌సీఏ సభ్యులు మాత్రం అతడికి మద్దతుగా నిలువటం లేదు. నామినేషన్లకు గడువు సమీపిస్తుండటంతో.. ఈ మూడు ప్యానల్స్ త్వరలోనే తమ అభ్యర్థులు ప్రకటించే అవకాశం కనిపిస్తుంది.

ఆట ముగిసింది..స్ఫూర్తి నిలిచింది!

- ఆకట్టుకున్న హాంగ్జౌ ఆసియా క్రీడల ముగింపు వేడుకలు
- భారత బృందం పతాకధారిగా హాకీ స్టార్ శ్రీజేష్

నవతెలంగాణ-హాంగ్జౌ



19వ ఆసియా క్రీడలు ముగిశాయి. హాంగ్జౌ ఒలింపిక్ సెంటర్‌లో క్రీడా జ్యోతి ఆరినా.. భవిత కోసం అందరం కలిసికట్టుగా నడుద్దాం అనే స్ఫూర్తి మాత్రం ఆసియా మనసు నిండా నిలిచింది. ఆదివారం హాంగ్జౌ ప్రధాన స్టేడియంలో ముగింపు వేడుకలు ఆకట్టుకున్నాయి. మరోసారి డిజిటల్, ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ పరిజ్ఞానం చాటిన చైనా.. ముగింపు వేడుకలను సైతం గుర్తుండిపోయే రీతిలో నిర్వహించింది. ఆసియా క్రీడల పతాకాన్ని హాంగ్జౌ క్రీడల ఆతిథ్య దేశం చైనా నుంచి 2026 ఆసియా క్రీడల ఆతిథ్య దేశం జపాన్ అందుకుంది. ఈ సందర్భంగా ఫ్లాగ్ అందుకునే వేడుకలో జపాన్ నృత్యకారులు కండ్లుచెదిరే ప్రదర్శన చేశారు. 19వ ఆసియా క్రీడలు ముగిసినట్టు ఆసియా ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు రణధీర్ సింగ్ అధికారికంగా ప్రకటించారు. 'ఆసియా క్రీడలకు చైనా సరైన ఆతిథ్య వేదిక. ఆసియా ఒలింపిక్ కమిటీ ఈ ఆతిథ్యం, క్రీడలను ఎప్పటికీ మరువలేదు. మన అందరిని ఏకం చేసే శక్తి క్రీడలు, ఆసియా క్రీడలకు ఉన్నాయి. హాంగ్జౌలో ఆసియా క్రీడల జ్యోతి త్వరలోనే ఆరిపోవచ్చు కానీ ఇక్కడ అందించిన స్ఫూర్తి మాత్రం ఆసియా క్రీడల చరిత్రలో ఎప్పటికీ నిలిచే ఉంటుంది. 19వ ఆసియా క్రీడలు ముగిసినట్టుగా ప్రకటిస్తున్నాను' అని రాజ రణధీర్ సింగ్ అన్నారు. ఆతిథ్య చైనా 383 మెడల్స్‌తో (201 పసిడి, 111 సిల్వర్, 71 బ్రాంజ్) అగ్రస్థానంలో నిలువగా.. జపాన్ (188), దక్షిణ కొరియా (190) టాప్-3లో నిలిచాయి. భారత్ 28 పసిడి,38 రజతాలు, 41 కాంస్యాలతో 107 మెడల్స్ సొంతం చేసుకుని ఆసియా క్రీడల చరిత్రలోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. పతకాల పట్టికలో నాల్గో స్థానంలో హాంగ్జౌ ఆసియా క్రీడలను ఘనంగా ముగించింది.

శ్రీజేష్ జయహో.. : ముగింపు వేడుకల్లో భారత బృందానికి హాకీ ఇండియా మాజీ కెప్టెన్, వెటరన్ గోల్‌కీపర్ పి.ఆర్ శ్రీజేష్ వ్యవహరించారు. హాంగ్జౌ ఆసియా క్రీడల్లో భారత మెన్స్ హాకీ జట్టు పసిడి పతకం సాధించిన సంగతి తెలిసిందే. గోల్డ్ మెడల్ సాధించటంతో పాటు 2024 పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ నేరుగా అర్హత సాధించింది. ఆసియా క్రీడల ముగింపు వేడుకల్లో జాతీయ పతాకధారిగా నిలువటం ఎంతో గర్వకారణమని శ్రీజేష్ తెలిపాడు.

నేడు డచ్‌తో కివీస్ ఢీ

- వరుస మ్యాచ్‌లకు సిద్ధమైన ఉప్పల్ స్టేడియం

నవతెలంగాణ-హైదరాబాద్ :



డిఫెండింగ్ చాంపియన్‌ను ఆరంభ మ్యాచ్‌లో చిత్తుగా ఓడించిన జట్టు ఓ వైపు.. అర్హత టోర్నీలో రాణించి ప్రపంచకప్‌కు చేరుకున్న పసికూన మరోవైపు. ఉప్పల్ స్టేడియం ఐసీసీ 2023 ప్రపంచకప్‌లో వరుస మ్యాచుల ధమాకాకు సిద్ధమైంది. 2015, 2019 ప్రపంచకప్ రన్నరప్ న్యూజిలాండ్‌తో పసికూన నెదర్లాండ్స్ నేడు తలపడనుంది. నేడు మధ్యాహ్నం 2 గంటలకు కివీస్, డచ్ పోరు ఆరంభం కానుంది.

కివీస్‌కు ఎదురుందా? : ప్రపంచకప్ ఆరంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఏకపక్ష విజయం సాధించింది. బలమైన ఇంగ్లాండ్‌ను చిత్తుగా ఓడించింది. ఆ జట్టు టాప్ ఆర్డర్ బ్యాటర్లు డెవాన్, రచిన్ రవీంద్రలు ఆకాశమే హద్దుగా చెలరేగారు. కెప్టెన్ కేన్ విలియమ్సన్ అందుబాటులో లేకపోయినా.. న్యూజిలాండ్ అదరగొట్టింది. నేడు నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌కు కేన్ విలియమ్సన్ అందుబాటులోకి వస్తే డచ్ జట్టు కష్టాలు రెట్టింపు కానున్నాయి. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో న్యూజిలాండ్ బలంగా ఉంది. హైదరాబాద్ పిచ్, పరిస్థితులపై విలియమ్సన్ సహా కివీస్ ఆటగాళ్లకు సైతం మంచి అవగాహన ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీకి సారథ్యం వహించిన కేన్ విలియమ్సన్ ఉప్పల్ స్టేడియాన్ని రెండో సొంత మైదానం చేసుకున్నాడు. నేడు హైదరాబాద్ అభిమానుల నడుమ కేన్ విలియమ్సన్ చెలరేగేందుకు సిద్ధమవుతున్నాడు. ఇక నెదర్లాండ్స్ సైతం మరీ తీసికట్టుగా ఆడటం లేదు. తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై డచ్ ఆటగాళ్లు గొప్పగా ఆడారు. ఆరంభంలో, చివర్లో పాకిస్థాన్ బ్యాటర్లను చెక్ పెట్టారు. మిడిల్ ఓవర్లలో పార్ట్ టైమ్ బౌలర్లు డచ్‌ను కాస్త వెనుకంజలో నిలుపుతున్నారు. న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లోనూ అదే స్ఫూర్తితో మెరిసేందుకు నెదర్లాండ్స్ సిద్ధమవుతోంది.

రాబోయే తరాలకూ ఉపయోగపడే పుస్తకం

- 'తెలుగు సినీ పాత్రికేయ చరిత్ర' పుస్తక ఆవిష్కరణలో చిరంజీవి



వినాయకరావు, చిరంజీవి, ప్రభు

భారతీయ తొలి సినిమా పత్రిక విశేషాలు మొదలుకుని ఆ తర్వాత పరిణామ క్రమంలో పనిచేసిన అలనాటి సినీ జర్నలిస్టుల నుంచి నేటి సినీ జర్నలిస్టుల వరకు సమాచారాన్ని శోధించి, సేకరించి సీనియర్ సినీ జర్నలిస్ట్ వినాయకరావు రచించిన 'తెలుగు సినీ పాత్రికేయ చరిత్ర' పుస్తకాన్ని చిరంజీవి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నా కెరీర్ మొదట్నుంచి సినీ రచయితలు, జర్నలిస్టులతో నాకు విడదీయలేని అనుబంధం ఉంది. జర్నలిస్టుల పెన్నుకు ఉన్న పవర్ అంతా ఇంతా కాదు. దాని ద్వారా ఎంత మంచి అయినా చెప్పొచ్చు. అయితే ఒక్కోసారి వాస్తవానికి దూరంగా కొందరు జర్నలిస్టులు రాసిన వార్తలు దుమారం సృష్టిస్తుంటాయి. నా మటుకు నేను కూడా కొన్ని వార్తల కారణంగా కలత చెందిన సందర్భాలు లేకపోలేదు. ఎప్పుడో వచ్చిన ఆ వార్తల తాలూకు ప్రభావం నేటికీ వెంటాడుతూనే ఉండటం బాధాకరం. మరోవైపు నా తప్పులను ఎత్తిచూపి, వాటిని నేను సరిదిద్దుకునేందుకు ప్రేరణ కలిగించిన గుడిపూడి శ్రీహరి వంటి జర్నలిస్టులు ఎంతోమంది ఉన్నారు. అందుకే పెన్ను పవర్ కలిగిన జర్నలిస్టులు వాస్తవాలను ప్రతిబింబిస్తూ బాధ్యతగా ముందుకు సాగినపుడు ఎందరికో స్ఫూర్తిదాయకమవుతుంది. జర్నలిస్ట్ వినాయకరావు ఏ పుస్తకం రాసినా కూలంకషంగా చర్చిస్తూ, లోతుల్లోకి వెళ్లి రాయడం ఆయనకు అలవాటు..అలాగే అరుదైన ఫోటోలు సేకరిస్తుంటాడు. ముందు తరాలను దృష్టిలో పెట్టుకుని ఆయన చేసే ప్రయత్నం అభినందనీయం.ఎన్టీఆర్, దాసరి, కృష్ణ, నా గురించి ఎన్నో అరుదైన పుస్తకాలు రాశాడు. ఇలాంటి వాళ్ళు పుస్తకాలను రాసే ప్రయత్నాన్ని మానుకోకూడదు. నేను కూడా ఈ పుస్తకాన్ని కొంటున్నాను' అని అన్నారు.

పుస్తక రచయిత, సీనియర్ జర్నలిస్ట్ వినాయకరావు మాట్లాడుతూ, "నేను రాసిన పన్నెండవ పుస్తకం ఇది. జర్నలిస్టులగా మన చరిత్రను మనం ఎందుకు చెప్పుకోకూడదు అన్న ఆలోచన నుంచి పుట్టిన పుస్తకం ఇది. టాకీ కాలం మొదలైనప్పట్నుంచి నాటి సినీ జర్నలిస్టుల మొదలుకుని నేటి సినీ జర్నలిస్టుల వరకు సమాచారాన్ని ఇందులో అందించాను' అని తెలిపారు.

ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ ప్రభు స్వాగతం పలుకగా, వినాయకరావు రాసిన వివిధ పుస్తకాలను వివరిస్తూ, ఈ పుస్తక విషయాలను మరో సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ్ సభలో ప్రస్తావించారు. చిరంజీవి ఇంటి ప్రాంగణంలో ఆహ్లాదభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



ప్రాచీ తెహ్లాన్

చాలా మంది హీరోయిన్స్‌కి పూర్తి భిన్నంగా జాతీయ స్థాయిలో నెట్ బాల్, బాస్కెట్ బాల్ టీమ్స్‌కు నేతృత్వం వహించి సినీ పరిశ్రమలోకి పెట్టానంటున్నారు ప్రాచీ తెహ్లాన్. 'అర్జున్, బైలారస్, మామంగం, త్రిశంకు' చిత్రాల్లో నటించిన ఈమె ప్రస్తుతం పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'జెంటిల్ మేన్ 2'లో హీరోయిన్‌గా నటిస్తుంది. కె.టి.కుంజుమన్ నిర్మిస్తున్న

జెంటిల్‌మేన్2లో ఛాలెంజింగ్ రోల్

ఈ సినిమా గురించి ప్రాచీ తెహ్లాన్ మాట్లాడుతూ, 'జెంటిల్ మేన్ 2'లో నటించాలని కె.టి.కుంజుమన్ నాకు ఫోన్ చేసినప్పుడు ఎగ్జైట్‌గా ఫీల య్యాను. గోకుల్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నేను యాక్షన్ సన్నివేశాల్లోనూ మెప్పించ బోతున్నాను. యాక్షన్ సీక్వెన్స్‌లో నటించటం అనేది ఛాలెంజింగ్ తో కూడుకున్నది. దాని కోసం ప్రత్యేకంగా శిక్షణ తీస ుకున్నాను. ఇప్పటి వరకు నేను చేయనటువంటి పాత్ర. త్వరలోనే షూటింగ్‌లో పాల్గొంటాను' అని చెప్పారు.

నవచిత్రం

తెలుగింటి సంస్కృతికి విశేష స్పందన



తాన్య హారతి, ప్రశాంతి హారతి

"పెళ్లాం ఊరెళితే', 'ఇంద్ర' వంటి చిత్రాల్లో నటించిన నటి ప్రశాంతి హారతి కూతురు తాన్య హారతి నటించిన వీడియో ఆల్బమ్ 'తెలుగింటి సంస్కృతి'. ఈ ఆల్బమ్ మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటూ మంచి సక్సెస్ అందుకుంది. ఈ మ్యూజిక్ వీడియోకు దర్శకుడు పీఎస్ ఆదిత్య కాన్సెప్ట్ తయారు చేసి అందించగా, ఇందులో కిరణ్ గుడిపూడి మరో లీడ్ రోల్ చేశారు. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు రిలీజ్ చేసిన ఈ మ్యూజిక్ వీడియో వన్ మిలియన్‌కు పైగా వ్యూస్‌తో మంచి సక్సెస్ అందుకుంది.

"తెలుగింటి సంస్కృతి" మ్యూజిక్ వీడియో సక్సెస్ తమ టీమ్‌లో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, ఆడియెన్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉందని మ్యూజిక్ వీడియో టీమ్ తెలిపింది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ పీఎస్ ఆదిత్య, రాఘవేంద్ర రావుకి టీమ్ మెంబర్స్ థ్యాంక్స్ చెప్పారు. ఈ మ్యూజిక్ వీడియోకు రాధాకృష్ణ హారతి నిర్మాతగా వ్యవహరించారు. మురళి రుద్ర, అన్వేష్ మావిళ్ళపల్లి, ఆనంద్ పవన్ నాయుడు ఎడిటర్స్ కాగా, ఎస్ఏ ఖుద్దూస్ సంగీతం అందించారు. శ్రీ రామ్ తపస్వి గీత రచన చేశారు. ఈ ఆల్బమ్‌ను నేపథ్య గాయని శ్రీనిధి పాడారు.


దసరా కానుకగా ట్రైలర్



కారుణ్య చౌదరి

శ్రీ పద్మాలయ ఎంటర్టైన్మెంట్, శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న హర్రర్, యాక్షన్, మదర్ సెంటిమెంట్ చిత్రం 'ఎర్రచీర'. శ్రీరామ్, అయ్యప్ప పి శర్మ, కారుణ్య చౌదరి, కమల్ కామరాజు, బేబీ సాయి తేజస్విని ప్రధాన పాత్రధారులుగా సుమన్ బాబు దర్శకత్వం వహించి, నటించిన చిత్రమిది. ఈ చిత్ర ట్రైలర్‌ను దసరా కానుకగా విడుదల చేయనున్నారని నిర్మాతలలో ఒకరైన ఎన్‌వివి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ ట్రైలర్‌కు సంబంధించిన ప్రోమోను ఆదివారం విడుదల చేశారు. 'ఈ యాక్షన్ ట్రైలర్‌తో సినిమాపై అంచనాలను భారీగా పెంచుతుంది. నందు మాస్టర్ చేసిన ఫైట్స్ సరికొత్తగా ఉంటాయి. కారుణ్య చౌదరి, సాయి తేజస్విని హర్రర్ ఎపిసోడ్స్ భయాన్ని కలిగిస్తాయి' అని దర్శక, నిర్మాత సుమన్ బాబు తెలిపారు. ఇందులో రఘుబాబు, అజయ్, ఆలితోపాటు ప్రత్యేక పాత్రలో సురేష్ కొండేటి నటించారు.

నవంబర్‌లో రిలీజ్



బి.ఆర్.సభావత్ నాయక్

తెలుగు తెరపై మరో బయోపిక్ రాబోతుంది. క్యూబా పోరాట యోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న చిత్రం 'చే'. లాంగ్ లైవ్ ట్యాగ్ లైన్. క్యూబా తరువాత ప్రపంచంలో తొలిసారి భారతీయ చిత్ర పరిశ్రమలో రూపొందుతున్న 'చేగువేరా' బియోపిక్ ఇది. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్‌పై బి.ఆర్ సభావత్ నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ, దర్శకత్వం వహిస్తున్నారు.

సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీలో లావణ్య సమీరా, పూల సిద్ధేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్, పసల ఉమా మహేశ్వర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. రవిశంకర్ సంగీతం అందిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో సెన్సార్‌కు వెళ్లనుంది.. ఇటీవలే చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరా ఈమూవీ ఫస్ట్‌లుక్ ను లాంచ్ చేసి చిత్రయూనిట్‌ను అభినందించారు. నేడు (సోమవారం) చేగువేరా వర్ధంతి సందర్భంగా చిత్రయూనిట్ టీజర్‌ను రిలీజ్ చేసింది.

ఈ సందర్భంగా హీరో, దర్శకుడు బి.ఆర్ సభావత్ నాయక్ మాట్లాడుతూ, "విప్లవ వీరుడు, యువత స్ఫూర్తిదాయకుడు చేగువేరా జీవిత చరిత్రను సినిమాగా తీయడం చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాం. ఆయన చేసిన పోరాటలు, త్యాగాలు ఈ చిత్రంలో చూపించాం. అప్పటి పరిస్థితులకు అద్దం పట్టే విధంగా చాలా జాగ్రత్తలు తీసుకుని, ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాను రూపొందించాం' అని చెప్పారు. 'చేగువేరా కూతురు డా.అలైదా గువేరా విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. చేగువేరా వర్ధంతి సందర్భంగా టీజర్ రిలీజ్ చేయటం గర్వంగా ఫీల్ అవుతున్నాం. నవంబర్‌లో మా చిత్రాన్ని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని అన్నారు.

సినీ ప్రియులకు బంపర్ ఆఫర్



దీప్తి వర్మ, సందీప్ కుమార్

సందీప్‌కుమార్, దీప్తి వర్మ జంటగా విజయ్ పెందుర్తి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ద్రోహి'. ద క్రిమినల్ అనేది ఉపశీర్షిక. గుడ్ ఫెలో మీడియా సఫైరస్ మీడియా, వెడ్‌నెస్ డే ఎంటర్‌టైనమెంట్ పతాకాలపై విజయ్ పెందుర్తి, శ్రీకాంతరెడ్డి డి నిర్మిస్తున్నారు. సినిమా రిలీజ్ నేపథ్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన హీరో త్రిగుణ్ టీజర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 'సక్సెస్‌ఫుల్ టైటిల్‌తో వస్తున్నారు. టీజర్ ఆసక్తికరంగా ఉంది. దర్శకుడి పని తీరు టీజర్‌లో కనిపించింది. ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందని నమ్ముతున్నా' అని అన్నారు. "నాగార్జున నటించిన 'అంతం' సినిమాను హిందీలో ద్రోహి టైటిల్‌తో విడుదల చేశారు. అలాగే కమల్‌హాసన్, అర్జున్ నటించిన ఓ సినిమాను ఇదే టైటిల్‌తో విడుదల చేశారు. అందుకే దీనికి వెంటనే ఓకే చెప్పా.జ అద్భుతమైన డ్రామాగా తెరకెక్కించిన చిత్రమిది. ఇందులో అన్ని అంశాలు ఉన్నాయి' అని హీరో సందీప్ చెప్పారు. దర్శకుడు విజయ్ పెందుర్తి మాట్లాడుతూ, "ఓ పెద్ద సినిమా పాటకు, ప్రమోషన్‌కు ఖర్చుపెట్టే బడ్జెట్‌తో మా సినిమా చేశాం. నేను అద్భుతం తీశానని చెప్పను కానీ ప్రేక్షకులు మెచ్చే అంశాలున్నాయని మాత్రం చెప్పగలను. మా చిన్న చిత్రానికి మనసు పెట్టి కేవలం రెండు గంటలు కేటాయించండి. సినిమా నిరాశ పరచదు' అని తెలిపారు.

ఈ చిత్రం ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ రోజు నేషనల్ సినిమా డే సందర్భంగా సినీ ప్రియులకు ఓ ప్రత్యేక ఆఫర్‌ను చిత్ర బృందం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆ ఒక్క రోజు మల్టీపెక్స్‌లో రూ.112లకే సినిమా టికెట్ లభించనుందని చిత్ర యూనిట్ తెలిపింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

సింధూ నాగరికత



పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

సింధూనది భారత ఉపఖండంలో ప్రసిద్ధమైన హిమనది. ఇది టిబెట్ దేశంలో పుట్టి కాశ్మీర్, పంజాబ్, సింధు రాష్ట్రాలలో ప్రవహించి పాకిస్తాన్‌లోని కరాచీ సమ పంలో అరేబియా సముద్రంలో కలుస్తుంది. సింధూనది ఉపనది అయిన సట్లెజ్ (పంజాబ్) నదిపై భారతదేశం బాక్రానంగల్ ఆనకట్ట కట్టింది.

సింధూనది ఉపనది అయిన జీలం (ఆజాద్ కాశ్మీర్) నదిపై పాకిస్తాన్ మంగ్లా డ్యామ్‌ను నిర్మించింది. సింధూనది పొడవు 2880 కిలో మీటర్లు. సింధూనది ప్రవాహిత ప్రాంతంలో హరప్పా, మొహంజొదారో నాగరికత వర్ధిల్లింది. సింధూ నదీ లోయలో సుమారు 5000 ఏండ్ల మహోజ్వలమైన సింధు నాగరికత వెలసి వర్ధిల్లింది.

ప్రాచీన కాలంలో భారతదేశ ప్రజలు సింధునదిగా పిలిచే వారు. సింధూ అనేది సంస్కృత పదం. సింధూ అంటే అతిపెద్ద జల ప్రవాహం, సముద్రం అని అర్థం. రుగ్వేదంలో చాలా నదులు ప్రస్తావించ బడ్డాయి. అందులో సింధూ నది కూడా ఒకటి. రుగ్వేదంలో సింధూనది ప్రస్తావన దాదాపు 176 సార్లు వచ్చింది. రుగ్వేద శ్లోకాలలో సహజంగా అన్ని నదులను స్త్రీ రూపాలుగా వర్ణిస్తే ఒక సింధూనదిని మాత్రం పురుష రూపంగా వర్ణించబడి ఉంది. రుగ్వేదం ప్రకారం సింధునది అంటే యోధుడు. ప్రపంచంలోని అన్ని నదుల కంటే గొప్పది అని అర్థం.

ప్రపంచంలో కెల్లా 21వ అతి పెద్ద నది సింధూనది. 1950 దశకంలో సింధూ నాగరికత మూలాలపై అనేక సిద్ధాంతాలు వెలు వడ్డాయి. హరప్పా వాసులు స్థానికులే అని ఒక సిద్ధాంతం, వారు ఇరాన్ (ఏలమ్) మెసొపొటామియా నుంచి వలస వచ్చారని ఒక సిద్ధాంతం. పై రెండు సిద్ధాంతాల అభిప్రాయాల నుంచి ప్రేరేపిత సమ్మేళనం అనే సిద్ధాంతం వచ్చింది. కోట్ డిజియన్, అమ్రీ, సోధి (కాలిబంగన్) సంస్కృతులు హరప్పా పూర్వ దశకు చెందిన సంస్కృతులు.

ప్రస్తుతం భారతదేశం, పాకిస్తాన్‌లోగల గగ్గర్ హాక్రా సింధు నదుల పరీవాహక ప్రాంతంలో విలసిల్లిన అతి ప్రాచీన నాగరికత సింధూ నాగరికత. అఫ్ఘనిస్తాన్, తుర్కమేనిస్తాన్, ఇరాన్ దేశాలలో కూడా ఈ నాగరికతకు సంబంధించిన శిథిలాలను వెలికి తీయడం జరిగింది. ఈ నాగరికతకు చెందిన హరప్పా నగరం మొదట వెలికి తీయడం వల్ల దీనిని సింధూలోయ హరప్పా నాగరికత అని పిలవబడడం జరిగింది.

సింధూ నాగరికతకు సమకాలీన నాగరికతలు మెసపొటోమియా, ప్రాచీన ఈజిప్టు నాగరికతలు, సింధూ నాగరికతకు సింధూ ఘగ్గర్ - హక్రా నాగరికత

సింధూ సరస్వతి నాగరికత అని కూడా అభివర్ణిస్తారు. అత్యంత అభివృద్ధి చెందిన దశను హరప్పా నాగరికత అంటారు. సింధు నాగరికత ప్రజలు పట్ట ణాలను అభివృద్ధి చేయడంలో సిద్ధహస్తులు వీరు. పొడవు, ద్రవ్యరాశి, కాలాలను కచ్చి తంగా కొలిచినట్లు ఆధారా లున్నాయి. శిల్పాలు, ముద్రలు, మానవ శరీర శాస్త్రాన్ని వివరంగా విపులీకరించే టెర్రా కోట బొమ్మలు, ఇత్తడి వస్తు వులు తవ్వకాలలో లభ్యమయ్యాయి. సింధు ప్రజలు గోధుమలు, బార్లీలు వాడినట్లు రుజువులు కలవు. సింధూ ప్రజల గుర్తులు 400 నుంచి 600 వరకు వివిధ ముద్రల లోనూ, పింగాణీ పాత్రలపై గుర్తించారు (ముద్రలు 2000కుపైగా)

1872-75 మధ్య కాలంలో అలెగ్జాండర్ కన్నింగ్ హామ్ మొదటిసారిగా హరప్పాకు సంబంధించిన ముద్రలను ప్రచురించాడు. 1921-22 సంవత్సరంలో జాన్ మార్షల్, దయారామ్ సాహ్నే మధో సరూప్‌వత్స్ హరప్పా శిథిలాలను కనుగొన్నారు. హరప్పా నరగంలో సుమారు 23,500 మంది నివశించేవారని ఆధారాలను బట్టి తెలుస్తుంది. హరప్పా - మొహంజోదారో నిర్మాణాలన్నీ ఇటుకలతో నిర్మించారు. ధోల వీరాలో మాత్రం నిర్మాణాలన్నీ రాతితో నిర్మించారు. ధోలవీరాలో 2014లో గుర్తించిన 73.4 కిలో మీటర్ల పొడవు 29.3 మీటర్ల వెడల్పు, 10 మీటర్ల లోతు కల్గిన చతుర్బుజాకారపు దిగుడు బావి మొహంజోదారోలోని స్నాన ఘట్టం కంటే 3 రెట్లు పెద్దది.


హరప్పా ప్రజలు మాట్లాడిన భాష గురించి ఎవరికి తెలియదు. వీరి లిపిని ఇంత వరకు ఎవరూ చదవలేదు. హరప్పా ప్రజలు రాత కుడి నుంచి ఎడమకు రాసేవారు. దొలవీరా పట్టణంలో సింధు లిపితో దొరికిన సైన్ బోర్డ్‌లో పెద్ద గుర్తులను పోలిన అక్షరాలు కలవు. సింధూ లిపి చిహ్నాలను 1853లో అలెంగ్జాండర్ కన్నింగ్ హామ్ అనే పురాతత్వ శాస్త్రవేత్త మొదటిసారిగా ప్రచురించాడు.



- కె. నాగార్జున
జనరల్ స్టడీస్
9490352545

మొహంజోదారోలో 11.88 X 7.01 మీ పొడవు వెడల్పు 2.43 మీటర్లు. గరిష్ట లోతులో అద్భుత స్నాన ఘట్టం కనుగొనడం జరిగింది. (11.440 చదరపు అడుగులు). కాలీ బంగా అంటే నల్లని గాజులు అని అర్థం. మొహంజోదారో అంటే మృతుల దిబ్బ అని అర్థం. సింధూ నాగరికత తామ్ర శిలాయుగంనకు చెందినది. సింధు నాగరికత క్రీ॥పూ 2800- 2200 కాలం. దీని అవశేషాలు 250కిపైగా ప్రదేశాలులో గుర్తించారు. సింధూ నాగరికతలో వెలుగు చూసిన మొత్తం పట్టణాలు ఆరు. 1.హరప్పా, 2. మొహంజోదారో, 3.చాన్హుదారో, 4.లోథల్, 5.కలిబంగన్, 6.ఒన్వారీ.

మొహంజోదారో పాకిస్తాన్‌లోని సింధు రాష్ట్రంలో లార్ఖానా జిల్లాలో వుంది. హరప్పా పాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలో మాంటిగోమరి జిల్లాలో వుంది. సన్హ-దారో సింధూ నాగరికతకు చెందిన ఒక కార్నెలియన్ పూసల తయారీ కేంద్రం. సింధూ ప్రజలకు ఇనుము గురించి తెలియదు. సింధూ ప్రజలు వర్తకం కోసం ఎక్కా అనే ఎడ్ల ఒండ్లను వినియోగిం చారు.





సింధూ ప్రజలు వర్తకం వస్తుమార్పిడి విధానంలో వుండేది సింధూ ప్రజల పంటలు - గోధుమలు, బార్లీలు, ఖర్జూరాలు, బఠానీలు, నువ్వులు ఆవాలు. సన్హదారోలో ప్రజలు లిప్‌స్టిక్స్ వాడిన ఆధారాలు కూడా వున్నాయి. హరప్పాలో నర్తకి కాంస్య విగ్రహం ద్వారా ఆనాడు నాట్యం మొదలైన కళలు వున్నట్లుగా తెలుస్తుంది. భారత దేశానికి వలస వచ్చిన ఆర్యులు దండయాత్రల వలన హరప్పా పట్టణాలు ధ్వసం అయివుం డొచ్చని చరిత్రకారులు అభిప్రాయ పడతారు. సింధూ నది పరివాహక మార్గల్లో మార్పులు, ఎడారులు వ్యాప్తి చెందడం కూడా సింధూ నాగరికత నశించడానికి ఒక కారణం కావచ్చు.

కరెంట్ అఫైర్స్

గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ 2023లో 40వ స్థానంలో భారత్



జెనివా కేంద్రంగా పని చేస్తున్న వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్ (డబ్ల్యూఐపిఓ) ప్రకటించిన గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ 2023లో వరుసగా 13వ ఏడాది స్విట్జర్లాండ్ మొదటి స్థానంలో ఉండగా తర్వాతి స్థానాల్లో స్వీడన్, యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్, సింగపూర్‌లు ఉన్నాయి. చైనా 12, జపాన్ 13, భారత్ 40వ స్థానాల్లో ఉన్నాయి. చివరి స్థానంలో అంగోలా నిలిచింది.

దేశంలోనే మొదటి కార్టోగ్రఫీ మ్యూజియం



ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఉత్తరాఖండ్‌లో ముస్సోరిలోని జార్జ్ ఎవరెస్ట్ కార్టోగ్రఫీ మ్యూజియంను ఉత్తరాఖండ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి సత్పాల్ ముషరాజ్ ప్రారంభించారు. కార్టోగ్రఫీ అంటే మ్యాపులను అన్వేషించడం.

అత్యంత వేడి వేసవిగా 2023



1880 నుంచి వాతావరణ వివరాలు నమోదు గణాంకాలు చూస్తే 2023 అత్యంత వేడి కల్గినదిగా రికార్డు సృష్టించింది. ఈ గణాంకాలు న్యూయార్క్‌లోని నాసాకు చెందిన గోడార్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ వెల్లడించింది. ఇప్పటికైనా మేలుకొని గ్లోబల్ వార్మింగ్‌కు, పర్యావరణ విధ్వంసానికి అడ్డుకట్ట వేయడం ప్రపంచ దేశాల ముదున్న తక్షణ కర్తవ్యం అని పర్యావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కమిరిటా షెర్పా కొత్త రికార్డు

నేపాల్ పర్వతారోహకుడు కమి రిటా షెర్పా (53) సరికొత్త ప్రపంచరికార్డు నెలకొల్పారు. ఎనిమిది వేల మీటర్ల ఎత్త యిన పర్వత శిఖరాలను 42 సార్లు అధిరోహించిన ఘన తను ఆయన సాధించారు. 41 సార్లు అదిరో హించిన నిమ్స్ పుర్జా పేరిట ఉన్న రికార్డును కమిరిటా బద్దలు కొట్టారు. ప్రపంచంలో ఎనిమిదవ ఎత్తైన మౌంట్ మనస్లును మంగళవారం ఉదయం కమిరిటా షెర్పా అదిరో హించారని సెవెన్ సమిట్ ట్రెక్స్ అనే పర్వతారోహక సంస్థ తెల్పింది.



ఫ్లేవర్ ఆఫ్ ఇండియా ది ఫైన్ కప్

అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన ఆదివాసీ మహిళా రైతు కిల్లో అశ్విని ఇటీవల బెంగుళూరులో జరిగిన మూడు రోజుల ప్రపంచ కాఫీ సదస్సు - 2023లో గుర్తింపు, ప్రశంసలు పొందారు. ప్యానెల్‌లోని న్యాయ మూర్తులు అశ్విని పండించిన కాఫీ గింజలపై ప్రశంసలు కురిపించారు. ఇందులో మన ప్రాంతానికి చెందిన 124 మంది గిరిజన రైతులు తమ పార్చ్‌మెంట్ కాఫీ గింజల నమూనాలను ప్రదర్శించారు. అయితే అశ్విని పండించిన కాఫీ గింజలు టాప్ ర్యాంక్ పొందాయి. ఈ విజయానికి గుర్తింపు అశ్వినిని ప్రతిష్టాత్మక 'ఫ్లేవర్ ఆఫ్ ఇండియా ది ఫైన్ కప్ అవార్డు - 2023'తో సత్కరించారు.

రేపాకకు గుర్రం జాషువా జాతీయ పురస్కారం



అభ్యుదయ రచయితల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి రేపాక రఘునందన్‌కు ఆంధ్రప్రదేశ్ బహుజన రచయితల వేదిక గుర్రం జాషువా జాతీయ సాహితీ పురస్కారంకు ఎంపిక చేసింది. రేపాక తెలుగు, హిందీ భాషలలో పలు రచనలు చేయడంతో పాటు ప్రతిజ్ఞ (భారత దేశం నా మాతృభూమి) రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు జీవిత చరిత్రను రచించారు.

వినికిడి లోపం నివారణ- ఆడియాలజిస్ట్‌ల పాత్ర

వేదిక



యం. అడివయ్య
9490098713

మనిషి శరీరంలో జ్ఞానేంద్రియాలు అతి ముఖ్యమైనవి. ఒక్కొక్క జ్ఞానేంద్రియం ఒక్కొక్క రకమైన పనిచేస్తూ సమాజంలో మనిషి మనుగడకు దోహద పడుతున్నవి. కండ్లు చూడడానికి దోహదపడతే, చెవులు వినడానికి ఉపయోగపడుతున్నవి. మనిషి జీవితంలో అత్యంత ముఖ్యమైన కండ్లకు, చెవులకు ప్రాధాన్యత నివ్వడంలో నేటి సమాజం నిర్లక్ష్యం చేస్తుంది. ఈ నిర్లక్ష్యం ఫలితంగా సమా జంలో వినికిడి శక్తి లోపం పెరుగుతుంది. ఆడియాలజీ (లాటిన్ ఆడియర్ నుండి, "వినడానికి", గ్రీక్ - లోజీయా నుండి) ఏర్పడినది. ప్రతి యేటా అక్టోబర్ 10న అంత ర్జాతీయ ఆడియాలజిస్టు దినోత్సవం జరుపుకుంటున్నాము. ఇది వినికిడి సమతుల్యత, వినికిడి సంబంధిత రుగ్మతలను అధ్య యనం చేస్తుంది. ఆడియాలజిస్టులు వినికిడి లోపం ఉన్న వారిని గుర్తించి చికిత్స చేస్తారు. వినికిడి లోపం వల్ల జరిగే నష్టాన్ని నివారించేందుకు ఆడి యాలజిస్టులు కీలకపాత్ర పోషిస్తున్నారు. వినికిడి లోపం నిర్ధారణ అయిన తరువాత ఆడియాలజిస్టులు వినికిడి శక్తి లోపం తీవ్రతను బట్టి ఏ పరికరాలను వినియోగిం చాలేనో నిర్ణయిస్తారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా వినికిడి లోపం రోజురోజుకు పెరుగు తుంది. మనదేశంలో 15 నుంచి 20 శాతం మంది వినికిడి, మాట సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం లో ఏదో ఒక రకమైన వినికిడి సమస్యతో బాధపడే వారి సంఖ్య 10 శాతం వరకు ఉంటుందని అంచనా. 2 లక్షల మంది విద్యార్థులు వినికిడి సమస్య కలిగి ఉన్నారనీ అంచనా. కరోనా పరిస్థితుల అనంతరం 50 ఏండ్ల వయసు పైబడిన వారిలో వినికిడి లోపం తీవ్రత అధికమవుతుంది. 2050 నాటికి వినికిడి సమస్య తీవ్రత పెరిగి ప్రతి నలుగురిలో ఒకరికి వినికిడి లోపం ఏర్పడుతుందని 2021లో ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన గణాంకాలు పేర్కొంటున్నాయి.



సమాజంలో ఆడియాలజిస్ట్ పాత్ర

శ్రవణ, వెస్టిబ్యులర్ సిస్టమ్స్ రుగ్మతలను గుర్తించడం, నిర్ధారణ చేయడం, చికిత్స చేయడం, పర్య వేక్షించడంలో నైపుణ్యం కలిగిన ఆరోగ్య సంరక్షణకు అవసరమైన సూచనలు జాగ్రత్తలు చెప్పే నిపుణుడే ఆడియో లజిస్ట్. వినికిడి సమతుల్య సమస్యలను గుర్తించడానికి, చికిత్స చేయడానికి ఆడియాల జిస్ట్‌లు కృషి చేస్తున్నారు. శిశువులలో వినికిడి లోపం నిర్ధారణ పరీక్షలు చేయడం ద్వారా వినికిడి శక్తి లోపం విస్తరించకుండా అరికట్ట వచ్చు. వినికిడి లోపం గుర్తించడంలో ఆలస్యం అయితే వినికిడి లోపం కలి గిన పెద్దలకు కోపింగ్, నైపుణ్యాలను నేర్పించడంలో సహాయపడతారు. సహాయ పరికరాల రూపకల్పన, వ్యక్తిగత, పారిశ్రామిక వినికిడి భద్రత కార్యక్రమాలు, నవజాత శిశువులకు వినికిడి స్క్రీనింగ్ కార్యక్రమాలు, పాఠ శాలలో విని కిడి స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లు, వినికిడి లోపం నష్టాన్ని నివారించడానికి సహాయపడే ప్రత్యేక లేదా అనుకూలంగా అమర్చిన ఇయర్ ప్లగ్‌లు ఇతర వినికిడి రక్షణ పరిక రాలను అందించాలి. లోపలి చెవి వెస్టిబ్యులర్ భాగం పాథాలజీల నుండి ఉత్పన్నమయ్యే పరిధీయ వెస్టిబ్యులర్ రుగ్మతలు అంచనా వేయడానికి శిక్షణ పొందిన ఆడియాల జిస్టులు అవసరం. బెనిగ్న్ పరో క్సిమల్ పొజిషనల్ వెర్టిగో వంటి కొన్ని వెస్టి బ్యులర్, బ్యాలెన్స్ డిజార్డర్‌లకు చికి త్సను అందిస్తారు. ఆడియాలజి స్టులు నియోనాటల్ హియరింగ్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌ను కూడా అమలు చేస్తున్నారు. ఇది యుఎస్, యుకె, భారతదేశంలోని అనేక ఆసుపత్రులలో తప్పనిసరి చేయబడింది. 2018లో కెరీర్ కాస్ట్ నివేదిక సర్వే ప్రకారం మూడవ అతి తక్కువ ఒత్తిడితో కూడిన ఉద్యోగం ఆడియాలజిస్ట్ వృత్తి. ఈ వృత్తిని ఎంచుకోవడం ద్వారా సమాజానికి మేలు చేయడానికి నేటి తరం యువత ముందుకు రావాలి.

ఆడియాలజిస్ట్ అనే పదం 1946లో వాడుకలోకి వచ్చింది. ఈ పదం సృష్టికర్త తెలియదు, కానీ బెర్గర్, మేయర్, షియర్, విల్లార్డ్, హార్గ్రేవ్, కాన్ఫీల్డ్ రాబర్ట్ గాలాంబోస్ జీవిత చరిత్రలో హాలోవెల్ డేవిస్ 1940లలో ఈ పదాన్ని ఉప యోగించిన ఘనత పొందాడు. ఆ సమయంలో సమాజంలో అత్యధికంగా ఉన్న "ఆరిక్యులర్ ట్రైనింగ్" అనే పదం ప్రజలకు చెవులు ఎలా కదిలించాలో నేర్పించే పద్ధతి. నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీలో ఆడియోలజిస్ట్‌ల కోసం మొదటి యుఎస్ యూనివర్సిటీ కోర్సు 1946లో అందించబడినది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచంలో గణనీయంగ వినికిడి లోపం ఏర్పడినది. ఆడియాలజీ ఇంటర్నేషనల్ సొసైటీ 1952లో స్థాపించబడిన తరువాతనే వినికిడి శక్తి నివారణకు తీసుకో వలసిన చర్యలపై సైంటిఫిక్ పీర్-రివ్యూడ్ ఇంటర్నే షనల్ జర్నల్ ఆఫ్ ఆడియాలజీ ప్రచురణల ద్వారా జాతీయ సంఘాలు, సంస్థల మధ్య పరస్పర సంబంధం ఏర్పడినది. వినికిడి లోపం ఉన్న వారికి అవసర మైన సహాయం అందించేందుకు, వినికిడి లోపం, చెవిటి వారి అవసరాలను తీర్చ డానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ నిరంతరం కృషి చేస్తుంది.

చేయాల్సిన కృషి

వినికిడి సమస్యలను నివారించ డానికి, సమస్యలు ఉన్నవారిని శాస్త్రీయం గా గుర్తించి తగు చికిత్సలు అందించ డానికి అవగాహన ఉన్న స్పెషల్ డాక్టర్స్ అయిన ఆడియాలజిస్టులు మాత్రమే చేయగలరు. కానీ మన దేశంలో ఆడియాలజిస్టు డాక్టర్స్ అంటే ఎవరో సాధారణ ప్రజల్లో అంతగా అవగాహన లేదు. ఎందుకంటే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఒక అధ్యయనం ప్రకారం భారతదేశంలో ప్రతి 5 లక్షల మందికి ఒక ఆడియాలజిస్ట్ మాత్రమే ఉన్నారు. అభివృధి చెందిన దేశాల్లో 33 కోట్ల మంది ప్రజలకు 2 లక్షల మంది ఆడియాలజి స్టులు ఉంటే ఇండియాలో 140 కోట్ల మంది ప్రజ లకు కేవలం 5000 మంది మాత్రమే ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలకు అను బంధంగా ఆడియాలజిస్టు కళాశాలలు ఏర్పాటు చేయాలి. అన్ని మెడికల్ కాలేజీలు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులలో శిక్షణ పొందిన ఆడియాలజిస్టులను నియమించాలి. పుట్టిన ప్రతి శిశువుకు 24గంటల లోపు వినికిడి పరీక్షలు చేయించాలి. పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులకు ఏడాదికి ఒకసారి తప్పనిసరిగా వినికిడి పరీక్షలు చేయించాలి. వినికిడి సమస్య గుర్తించిన విద్యార్థులందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా మిషన్స్ సరఫరా చేయాలి. ఆరోగ్యశ్రీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు వైద్యం చేయడానికి ఆడియాల జిస్టుల క్లినిక్‌లను యంప్యానల్ చేసుకొని, వినికిడి సమస్యతో బాధపడుతున్న ప్రభుత్వ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు వినికిడి మిషన్లు కొనుక్కోడానికి అవసరమైన పూర్తి ఆర్థిక సహాయం చేయాలి. వినికిడి సమస్యతో బాధ పడుతున్న పేదలకు కూడా ఆరోగ్యశ్రీ ద్వారా నాణ్యమైన వినికిడి మిషన్లు అందించాలి.

పుట్టుకతోనే వినికిడి సమస్య ఉంటే కాక్లియర్ ఇంప్లాంట్ చేయాల్సిన అవసరమున్న చిన్నారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేస్తున్న కాక్లియార్ ఇంప్లాంటేషన్ ఆపరేషన్ వినియోగించు కోవాలి. మాటలు రాని మూగ వారికి స్పిచ్ థేరపి కేంద్రాలను ప్రభుత్వము ఏర్పాటు చేయాలి. అంతర్జాతీయ ఆడియాలజిస్ట్ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ అవగా హన పెంచుకోవాల్సిన అవసరం ఉంది

మానసిక క్షోభ

వినికిడి సమస్య అనేది ప్రతి ఒక్కరిని తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేస్తుంది. వినికిడి లోపం ఉన్నవారు సకలాంగులతో కలిసి ఏమి చేయలేమని, అందరితో కలిసి మెలిసి ఉండలేమని చుట్టూ జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకోలేక పోతున్నామని బాధపడు తుంటారు. ప్రయాణాలు చేసే సమయంలో బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో చేస్తున్న ప్రకటనలు అర్థంకాక తోటిప్రయాణికులను అడగలేక బాధపడు తుంటారు. ప్రారంభంలోనే వినికిడి లోపాన్ని గుర్తిస్తే భవిష్యత్తులో జరిగే పెద్ద నష్టం నుండి పిల్లలని కాపాడుకోవచ్చుననే విషయం చాలామంది తల్లిదండ్రులు గుర్తించలేక పోతున్నారు. ఫలితంగా వినికిడి లోపంతోపాటు సమాజంలో ఒంటరిగా మిగిలిపోతున్నారు.

(అక్టోబర్ 10న అంతర్జాతీయ ఆడియలజిస్ట్ డే)

నిరంతర చైతన్య ప్రవాహం... బాలగోపాల్

వేదిక

బాలగోపాల్ మరణించి 14 సంవత్సరాలు గడిచినా, స్వేచ్ఛను, సమానత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే, రాజ్యాంగ విలువల న్నింటిని గౌరవించే ఈ దేశపు సగటు ఆలోచన పరులందరి అంత చైతన్యంలో నిత్యచైతన్య దీప్తిగా వెలుగొందుతూనే ఉన్నాడు. విద్యార్థి దశలో తత్వ చింత నాసక్తితో ప్రారంభమైన ఆయన ప్రయాణం తదనంతర కాలంలో ఒక వడగాలిలా సాగింది. దినదిన ప్రవర్ధమానమై అనేక రంగాలకు విస్తరించి, సాధారణ మానవులకు గోచరించని అనేక కొత్త విషయాలను ఆవిష్కరించింది. ఆ రకంగా చూసిన పుడు ఆయనది ఒక అసాధారణమైన అరుదైన వ్యక్తిత్వం. అంత అసాధారణమైన, సృజనాత్మకమైన, నిబద్ధతతో కూడిన వ్యక్తిత్వం కావడం వల్లనే అది దేశవ్యాప్తంగా అనేక మందిని నేటికీ ఉత్తేజపరుస్తూ ఉన్నది. సామాజిక రాజకీయ రంగాలలోకి ఆయన ఆసక్తి విస్తరించిన తర్వాత ఆయా రంగాల్లో, ఆయా ఉద్యమాలతో ఆయన మమేక మైన తీరు అసాధారణ మైనది. ఆనాడు తన పదునైన మేధాశక్తితో వేసిన అంచనాలన్నీ నేడు వాస్తవాలుగా తేలుతున్నాయి. ఆనాడు క్రమంగా విస్తరిస్తున్న హిందూత్వ ఫాసిస్టు భావజాలం ప్రమాదాన్ని ముందే పసిగట్టి హెచ్చరిస్తే మనం అంత తీవ్రంగా పరిగణిం చనే లేదు. నేడది ఒక కఠిన వాస్తవంగా మరి మన హక్కుల్ని కాలరాస్తుంటే, రాజ్యాంగ విలువలను కూల దోస్తుంటే నిశ్చేష్టులమై చూస్తూ ఉండిపోతున్నాం.

ఆయన మరణించే నాటికి సాంఘిక మాధ్య మాల విస్తృతి పెద్దగా లేకపోవటం కారణంగా, అవి ప్రజా భిప్రాయాన్ని ఏ మేరకు ప్రభావితం చేయగలవన్న విషయంలో బాలగోపాల్ విశ్లేషణ మనకు లభించడం లేదు. తర్వాత సమాజంపై సోషల్ మీడియా ప్రభావం క్రమంగా పెరిగి, భారతదేశ రాజకీయాల్ని, ప్రజల రాజకీయ అభిప్రాయాల్ని సైతం ప్రభావితం చేయగలిగే స్థాయికి ఎదిగిన తరువాత సంభవించిన పరిణామాల్ని విశ్లేషణ చేయడంలో, వాటిని ముందే పసిగట్టడంలో బాల గోపాల్ విశ్లేషణ, అతని అంచనా ఎలా ఉండేది? అన్న ప్రశ్న ఈనాటికి ఆసక్తి దాయకమైనదే. 2014 తరువాత భారతదేశంపై ఫాసిస్టు కొండచరియ విరిగి పడే నాటికి, రెండు మూడు సంవత్సరాల ముందు, అటు తర్వాత కూడా సోషల్ మీడియాను వాడుకొని ఉత్తర భారతదేశపు ప్రజాభిప్రాయాన్ని హిందుత్వ భావజాలానికి అనుకూలంగా మార్చటంలో సంఘ్ పరివార్ గణనీయమైన విజయం సాధించింది. అదే విధంగా దక్షిణ భారతదేశంలో సైతం తన ఉనికిని పెంచుకోవడానికి, రాజకీయంగా కాలు మోపటానికి కర్నాటక రాష్ట్రాన్ని ఒక ప్రయోగశాలగా మార్చి, అది అనుసరించిన విభజన, హత్యారాజకీయాన్ని అమలు చేసింది.

మత విద్వేషంపై, మూఢ నమ్మకాలపై, మత దుర భిమానంపై ఆధారపడి రాజకీయాల్ని నడిపే హిందూ త్వశక్తులకు వ్యతిరేకమైన, హేతువాద భావజాలానికి ప్రతినిధి అయిన నరేంద్ర దబోల్కర్‌ను, వామపక్ష భావజాలానికి ప్రతినిధి అయిన గోవిందు పన్సారెను, రాజ్యాంగ విలువలకు, విభజన రాజకీ యాలకు వ్యతి రేకంగా అలుపెరుగని పోరాటం చేసిన గౌరీలంకేశ్‌ను, సాంస్కృతిక, తాత్విక రంగంలో హిందుత్వ భావజాలాన్ని తన లోతైన విశ్లేషణల ద్వారా, పరిశోధనల ద్వారా దునుమాడిన ఎంఎం కల్బుర్గిని హత్య చేసి తమ భావజాలానికి ఎదురు లేకుండా చేసుకునే వ్యూహాన్ని హిందూ ఫాసిజం అమలు చేసింది. ఇలా క్రమక్రమంగా బలం పెంచుకుంటూ పోయి, మత దురభిమానాన్ని రెచ్చ గొట్టి, దేశ ప్రగతికి మైనారిటీలే కారణమనే తప్పుడు సమా చారాన్ని పెద్దఎత్తున సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి తనకు గణనీయమైన ఓటు బ్యాంకును హిందుత్వ శక్తులు సృష్టించుకోగలిగాయి. ఉత్తర భారతదేశంలో గోరక్షణ పేరుతో వందలమంది మైనారిటీలను హత్య చేసి, మత విశ్వాసాలను రాజకీయాలతో కలగలిపి అధికారానికి సోపానంగా మార్చుకున్నాయి హిందుత్వ శక్తులు.

అపరిమిత వేగంతో అమలు చేసిన ప్రయివేటీ కరణ ద్వారా గాని, అవినీతిని, ఉగ్రవాదాన్ని నిర్మూలి స్తామని చెప్పి చేసిన నోట్ల రద్దు ద్వారా గాని సామాజిక రంగంలో ఏ రకమైన అనుకూల ఫలితాలను రాబట్టు కోలేకపోయిన హిందూత్వ శక్తులు, తరచుగా మత పరమైన అంశాలను, భావోద్వేగాలను రెచ్చ గొట్టి, 2014 నుంచి ఆ విషయాల పైననే చర్చ జరిగే ట్లుగా ఒక పకడ్బందీ వ్యూహాన్ని అమలు చేస్తూ ఉన్నాయి. అయోధ్య నుంచి మొదలుకుంటే జ్ఞానవాపి మసీదు వివాదం దాకా, ట్రిపుల్ తలాక్ విషయం నుంచి మొదలు కుంటే హిజాబ్ వివాదం దాకా చర్చ మొత్తం మతపరమైన విషయాల చుట్టూ తిరిగేట్లుగా ప్రతిసారి సమస్యను హిందూ త్వశక్తులే ముందరికి తీసుకు రావడం, దానికి ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు ప్రతి స్పందించడమే ఈ తొమ్మిదేళ్ల కాలంలో జరుగుతూ వస్తూ ఉన్నది. అభివృద్ధి విషయంలో గానీ, ఉపాధి కల్పన ప్రాతిపదికన గాని, ప్రజారోగ్య ప్రాతిపదికన గాని సాధించిన అభివృద్ధి ఏమిటో ఈ తొమ్మిదేళ్లలో ఒక్కసారి కూడా చర్చకు రాలేదంటే ఆశ్చర్యం కలగక మానదు. పెరిగిపోతున్న నిత్యావసర సరుకుల ధరలు, ద్రవ్యోల్బణం గడిచిన తొమ్మిదేండ్లలో ఎప్పుడు ప్రధానమైన అంశంగా మారలేదంటే పరిస్థితి ఎంతగా దిగ జారిందో అర్థం చేసుకోవచ్చు.



ప్రజల సామూహిక వివేచనను ఇంతగా దృష్టి మళ్లించి వారి రాజకీయ అభిప్రాయాలను ఇంతగా పక్కదారి పట్టించగలిగే పకడ్బందీ వ్యూహాన్ని సోషల్ మీడియా ద్వారా అమలు చేయగలగటం ఎట్లా సాధ్య మైంది? ఇది ఇంకెంత కాలం కొనసాగగలదు? అన్న ప్రశ్నలకు కర్నాటకలో ఇటీవలి ఎన్నికల ఫలితాలు ఓ రకంగా సమాధానం చెబుతూనే ఉన్నాయి. అయిన ప్పటికీ బాలగోపాల్ ఉండి ఉంటే ఆయన ఈ పరిస్థి తిని ఎలా వివరించి ఉండేవారు అన్న కుతూహలం సామాజిక చైతన్యం ఉన్న ఎవరికైనా కలగక మానదు. హిందూత్వ శక్తుల తప్పుడు ప్రచారపు బుట్టలోపడ్డ ఒక గణనీయమైన ప్రజా సమూహం ప్రభావం భారత ఎన్నికల వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తూ ఉన్నది. ఇది ప్రజాస్వామ్యంలో ఒక భాగం వారిలో మాత్రమే ఉన్న అభిప్రాయంగా కాక ఉన్నత స్థానాల్లో ఉన్న, ప్రధాన ప్రజాస్వామిక వ్యవస్థలన్నిటికి నేతృత్వం వహిస్తూ ఉన్న వ్యక్తుల్లోకి సైతం ఇంకిపోవటం వల్ల క్రమంగా స్వతంత్రంగా వ్యవహరించవలసిన వ్యవస్థలన్నీ ఒక్కొక్కటి కుప్ప కూలుతున్న చప్పుడు, రాజ్యాంగాన్ని ప్రేమించే రాజ్యాంగ నైతికతకు కట్టుబడే ఎవరికైనా ఆందోళన కలిగించే విషయమే.

తన రచనల్లో సనాతన ధర్మం వర్ణాశ్రమ ధర్మం గురించి లోతుగా విశ్లేషించి మనల్ని ఎంతో చైతన్య పరిచాడు బాలగోపాల్.

నిన్నటికి నిన్న ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు మాత్రమే మొట్ట మొదటిసారి హిందుత్వ శక్తులు ప్రతిస్పందించే విధం గా చేసింది. ఇప్పటివరకు గత తొమ్మిదేళ్లుగా జరిగిన చర్చలో బంతి ఎప్పుడు ప్రజాస్వామ్యవాదులు ప్రతి పక్షాల కోర్టులోనే ఉంటూ ఉండేది. ఉదయనిధి వ్యాఖ్యల ద్వారా మొదటిసారి బంతి హిందుత్వ శక్తుల కోర్టులో పడి వారు ప్రతిస్పందించాల్సి వచ్చింది. గత నాలుగు నెలలుగా మత విద్వేషకీలల్లో రగిలిపోతున్న మణిపూర్, వారి కుటిల రాజకీయాలకు తాజా ఉదా హరణగా నిలుస్తూ ఉన్నది. ఇరువురు మహిళల నగ్న ఊరేగింపు ఆనక వారిపై జరి గిన సామూహిక అత్యాచారం మానవత్వం ఉన్న మనుషులు ఎవరైనా సిగ్గుతో తలదించుకోవలసిన సంఘటన. మత ప్రాతిపదికన ప్రజల్ని విభజించి ఒకరిపై ఒక రిని ఎగదోసి ఆ మంటల్లో వందలాది మందిని హత్య చేయగలిగే విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయం చేస్తూ ఉన్న హిందూత్వ శక్తులకు మణిపూర్ తాజా ప్రయోగ శాలగా మారింది. మానవత్వాన్ని బలిపెట్టి అధికారాన్ని నిలబెట్టుకునే ఈ వికృత క్రీడకు హిందూత్వ శక్తులు తెగబడటం భవిష్యత్తు ఎలా ఉండబోతుందో అన్నదానికి ఒక సూచిక.

అయితే ప్రజాచైతన్యం జాగృతమై, ఆవశ్యక సమస్యలపై ప్రశ్నించడం మొదలుపెడితే, ఇన్నాళ్ల చర్చను పక్కదారి పట్టించి, దృష్టి మళ్లింపు రాజకీ యాలకు పాల్పడుతున్న మతతత్వశక్తుల ఆటలు సాగ వని మనకు స్పష్టంగానే అర్థమవుతుంది. కర్నా టకలో అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు కొనసాగించిన విభ జన రాజకీయాలతో, పరిపాలన విధానంతో విసిగి పోయిన ప్రగతిశీల, ప్రజాస్వామ్య శక్తులు తమ వంతు బాధ్యతను, సామాజిక మార్పునకు తాము నిర్వహించ వలసిన కర్తవ్యాన్ని నిర్వహిస్తే జరిగేది ఏమిటో మనకు ఎన్నికల ఫలితాలు సూచించాయి. అయితే ప్రమాదం ఇంతటితో ముగిసిపోలేదు. ఎందుకంటే మతతత్వ శక్తులు గత పదిహేనేళ్లుగా కొనసాగిస్తున్న విద్వేష ప్రచారానికి బలి అయిపోయి, మత దురాభిమానాన్ని, పరమత విద్వేషాన్ని వంట పట్టించుకున్న వ్యక్తులు అకస్మాత్తుగా ఎన్నికల ఫలితాలు తారుమారు కాగానే అదృశ్యమై పోరు, అలాగే వారికి ఉన్న విద్వేష మత రాజకీయ అభిప్రాయాలు మారిపోవు. ఇప్పటికీ వారు ఉత్తర భారతదేశంలో పని చేసినట్టుగానే కర్నాటక లోనూ పనిచేస్తున్నారు. ఆ మాట కొస్తే దేశవ్యాప్తంగా కూడా పనిచేస్తూనే ఉన్నారు. వారు ప్రవహింప జేస్తున్న తప్పుడు సమాచారపు ఊబిలో పీకల్లోతు మునిగిపోయి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారిన సమూహం ఇంకా ఈ దేశంలో అలాగే ఉంది. దీనికి వ్యతిరేకంగా ఈ దేశపు ప్రజాస్వామిక వాదులు చేయవలసిన కఋషిని మనకు విశ్లేషణా పూర్వకంగా ఎవరైనా చెప్పగలిగితే బాగుండునని అనిపించనివారు ఉండరు. ఈ ఊహ కలిగిన మరుక్షణం మనకు గుర్తు కొచ్చే అతి కొద్దిమంది ప్రగతిశీల మేధావుల్లో బాలగోపాల్ ముందు వరుసలో ఉంటాడు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ మంచేదో, చెడోదే తెలుసుకుని, ఆయన ఆశయ సాధనకు పునరంకితం అవ్వాల్సిన సమయమిది.

(అక్టోబర్ 08న బాలగోపాల్ వర్ధంతి)